

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 291 - Licenced to post Without prepayment — హైదరాబాదు - శుక్రవారం - 29-3-1985 - సంపుటం 71 - సంచిక: 351 - పుటలు: 8 - వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION



కేంద్ర బడ్జెట్ పేదవర్గాలకు వ్యతిరేకంకాదు: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 28:

కేంద్ర బడ్జెట్ పేదలు వ్యతిరేకమైనదనీ, ద్రవ్యోల్బణాన్ని సృష్టించేదిగా వుందనీ, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నదనీ చేయబడిన విమర్శలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ జనార్దన్ పూజారి గట్టిగా తిప్పికొట్టారు.

ద్రవ్య వినియోగ బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ పూజారి దేశ ఆర్థిక వ్యవస్థ స్వావలంబనలో చాలా బలంగావుందనీ, అభివృద్ధిని సాధించటమే ఏకైక లక్ష్యమని అన్నారు.

ఆరవ పంచవర్ష ప్రణాళికలోని మొదటి నాలుగుసంవత్సరాలలో ప్రభుత్వరంగంపై 80000 కోట్లకు పైగా బడ్జెట్ చేయటం జరిగిందని 5 వ సంవత్సరంలో ఈ రంగానికి 30000 కోట్లు కేటాయించబడ్డాయని మంత్రి వివరించారు.

ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన లేదనే ఆరోపణను తిరస్కరిస్తూ శ్రీ పూజారి ఆరవ ప్రణాళిక వనరులలో 98 శాతం దేశంలోనే సమీకరించబడ్డాయని, కేవలం 7 శాతం మాత్రమే బయటి నుంచి వచ్చిందనీ అన్నారు.

దేశంలో తగినంత ముడిదుదుడు, ఆహారధాన్యాలు, సిమెంటు, ఉక్కు, ఉత్పత్తి అవుతున్నదనీ ఇందువల్ల దేశం తన కాళ్ళపై తాను నిలబడగలస్థితిలో వుందని మంత్రి వివరించారు.

కేంద్ర ప్రభుత్వం సాలీన దాదాపు 111 కోట్లు ఆహార సబ్సిడీగా అందజేస్తున్నదనీ సబ్సిడీ పొందుతున్న వాటిలో వస్త్రాలు, పోస్టుకార్డులు, అత్యవసర వస్తువులు మున్నగునవి వున్నాయనీ మంత్రి అన్నారు.

ఈ తర్కాలన్నిటిని పేదవర్గాలకు వ్యతిరేకమైన తర్కాలని ఎలా అనగలరని మంత్రి ప్రశ్నించారు. దేశం సోషలిస్టు పథంలో ముందుకు సాగుతున్నదని దాని నుంచి ఏ విధంగాను ప్రక్కదారి పట్టటం జరగలేదని ఆయన అన్నారు.

మంత్రి సమాధానం గడువాత రాజ్యసభ అంతకు ముందు లోక్‌సభ ఆమోదించిన విధంగా ద్రవ్య వినియోగ బిల్లును ఆమోదించింది.

అంతకు ముందు చర్చలో పాల్గొన్న సభ్యులు ప్రభుత్వం పేర, బలహీన వర్గాల నిమిత్తం తగినంత కేటాయింపులు చేయలేదని విమర్శించారు. వ్యవసాయం పేరిట సి.పి.ఎం. సభ్యుడు శ్రీ పొద్దార్ ప్రైవేట్ రంగాన్ని బలపరచవలసిందంపలపై స్వారీ చేయటం కాగలదని హెచ్చరించారు. పరిశ్రమ సమీకరణకు, నల్లధనాన్ని వెలికి తీయించటానికి చిత్తశుద్ధిగా చర్యలు తీసుకోవాలని సభ్యులు అన్నారు.

★ దీపాలు వెలగపు కరెంటు బిల్లు తప్పదు

గుంటూరు, మార్చి 28:

గుంటూరుజిల్లా చేబర్లె గ్రామంలో గత మూడునెలలుగా వీధి దీపాలు వెలగడంలేదు, ఈ శాఖకు సంబంధించిన హెల్పరు ఆ గ్రామంలో లేనందువలన ఈ పరిస్థితి తారుమారయింది.

అయితే వెలగని దీపాలకు కరెంటు బిల్లేలు మాత్రం కట్టక తప్పటంలేదు. గత ఫిబ్రవరిలో పంచాయతీ పోర్టువాడు కరెంటు బిల్లేకింద రు. 500 కట్టారు. ఈ మార్చినెలలో మళ్ళీ రు 800 లకు బిల్లు వచ్చింది. దీపాలు వెలగకపోయినా బిల్లు నెల నెలా పెరుగుతూ వుండటం పంచాయతీకి భారంగా తయారైంది. బిల్లు పెరగటానికి కారణం గ్రామంలో దొంగతనంగా కరెంటు వాడుకోవడమేనని పర్చంచు అభిప్రాయపడుతున్నారు.

వెలగని దీపాలకు కరెంటు బిల్లులు పంపుతున్నారని సర్పంచు శ్రీ సుబ్బారెడ్డి జూనియర్ ఇంజనీరు దృష్టికి తెచ్చినా పరిష్కారం కనిపించలేదు. పన్నులు వసూలుగాక లోటు బడ్జెటులో వున్న పంచాయతీకోర్టుకు అదనపు బాధ్యతలు తప్పటంలేదని సర్పంచు వాపోతున్నారు. (కం)

★ భారతదేశ నాయకత్వంలో అపూర్వ శాస్త్ర పరిశోధన

బొంబాయి, మార్చి 28

ఉపగ్రహాల ద్వారా సమాచార ప్రసారాన్ని పెంచుపర్చడానికి, రక్షణ ప్రాజెక్టులకు ఉపయోగపడే "తక్కువబరువుగల ఎలక్ట్రోజెట్" గురించి అపూర్వమయిన అంతర్జాతీయ అధ్యయన కార్యక్రమానికి ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమాగ్నెటిజం (ఐ.ఐ.జి) సమన్వయకర్తగా వ్యవహరించబోతున్నది.

ఐ.ఐ.జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.జి.రస్తోగి పి.టి.ఐ. వార్తాసంస్థ విలేకరులతో మాట్లాడుతూ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాకు చెందిన దాదాపు 15 దేశాలు ఈ అధ్యయనంలో పాల్గొంటాయని, ఇంతకుముందు ఇలాంటి కార్యక్రమం ఏదీ జరగలేదని తెలిపాడు.

భూమికి 105 కిలోమీటర్ల ఎగువున భూమధ్యరేఖపైన వెలుబాటు వుండే అయానోస్ఫియర్ (అయనస్ఫియర్)లో గోచరించే విద్యుత్ తరంగాన్ని "తక్కువ్ బరువుగల ఎలక్ట్రోజెట్" అంటారు. దీని గురించి ఇప్పటివరకూ పరిశోధన జరగలేదు.

ఉత్తర దక్షిణ ధ్రువప్రాంతాల్లో కన్పించే కాంతి పుంజాన్ని "ఆరోరా" అంటారు. దీనిపై విస్తారంగా పరిశోధన జరిగింది. దక్షిణ ధ్రువ ప్రాంతంలో మనం శాశ్వత పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత మన శాస్త్రజ్ఞులు ఈ "అరోరల్ ఎలక్ట్రోజెట్" గురించి కొన్ని పరిశోధనలు చేశారు.

అమెనాసూణంలోని విద్యుదయస్కాంత తరంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి అరోరల్ తక్కువ్ బరువుగల ఎలక్ట్రోజెట్స్ రెండిటిగురించి అధ్యయనం అవసరమని ప్రొఫెసర్ ఆర్.జి. రస్తోగి చెప్పాడు.

భూమధ్యరేఖమీద వున్న ఆఫ్రికా లాటిన్ అమెరికా: ఆసియా దేశాలలో భూఅయస్కాంత పరిశీలన కేంద్రాలు నెలకొల్పడం ద్వారా ఈ కార్యక్రమం అమలు చేస్తారట.

ఉపగ్రహాలనుపంపే ఏ సంకేతమైనా అయానావరణంకుండా ప్రయాణం చేసేటప్పుడు వక్రీకరణకు గురవుతుంది. "ఎలక్ట్రోజెట్స్"లో మార్పులవల్ల ఈ సంకేతం భూమికి తిప్పికొట్టబడుతుంది. ఉపగ్రహాల ద్వారా సమర్థంగా సమాచార ప్రసారానికి అయానావరణం గురించి మరింతగా తెలుసుకోవడం అవసరం అని ఆయన వివరించాడు.

చౌహాన్ ప్రకటన: బ్రిటన్ పైబరిపట్ల రోశయ్య ప్రభృతుల తీవ్ర నిరసన

హైదరాబాద్, మార్చి 28

స్వర్ణ దేవాలయంపై భారత ప్రభుత్వం తీసుకున్న చర్య పరిధంగా ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకూడ అనివార్యం కావచ్చునని బ్రిటిష్ హోంశాఖ మంత్రి లార్డ్ జగ్‌జివన్‌సింగ్ చౌహాన్ లండన్‌లో చేసిన ప్రకటనవల్ల శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య శాసనమండలి సభ్యులు శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ ఎం. దాలయ్య తమ విభ్రాంతిని ప్రకటించారు.

భారత దేశంలోని మైత్రీభావాన్ని ప్రకటించే బ్రిటన్ తనగడ్డపై తమ ప్రభావాన్ని గురించి యిలాంటి ప్రకటనలు చేస్తుంటే, ఎలా సహిస్తున్నదో అర్థం కావటం లేదని వారు అన్నారు. ఇలాంటి ప్రకటనలను అనుమతించటాన్ని బట్టి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మన దేశంలో అస్థిరతత్వాన్ని సృష్టించటానికి దేశ సమైక్యతకు వ్యతిరేకంగా మత శక్తులను రెచ్చగొట్టటానికి ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు ధృవపడుతున్నాయన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్య వాదులు అనుసరిస్తున్న ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలనీ, ఇలాంటి విధానం వల్ల భారత్ - ఇంగ్లండ్ ప్రజల మధ్య గల సత్సంబంధాలు దెబ్బతినగలవని వారు అన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్య వాదులు భారత వ్యవహారాలపట్ల యిలాంటి కార్యకలాపాలను కొనసాగిస్తే ఉభయ దేశాల సంబంధాలు దెబ్బతినగలవని బ్రిటిష్ వస్తు బహిష్కరణవంటి చర్యలకు భారతీయులు పూనుకొనక తప్పదని వారు హెచ్చరించారు.

ద్వితీయ ఇంటర్ ఇంగ్లీషుపరీక్షవాయిదా

హైదరాబాదు, మార్చి 28:

రేపు జరగవలసిన ఇంటర్మీడియేట్ 2వ సంవత్సరం ఇంగ్లీష్ రెండవ పేపర్ పరీక్ష ఏప్రిల్ 14 వ తేదీకి వాయిదా పడింది.

కలైడాస్కోప్

పని మనిషిని నేనేమీ అసలేదండీ! మొన్న మనం ఏ పార్టీకి ఓటు వేశామో చెప్పానంతే.. పని మానేసింది!

ప్రాగాటూల్స్ లాకౌట్ తొలగింపు

హైదరాబాదు మార్చి 28,

ప్రాగాటూల్స్ యాజమాన్యం లాకౌట్‌ను ఎత్తివేయడానికి అంగీకరించింది.

రక్షణగాజుకు సంబంధించిన ఈ కంపెనీ పని వారి సంఘంతో ఒప్పందం కుదరడ తో లాకౌట్ ఎత్తివేయడానికి యాజమాన్యం ఒప్పుకున్నది.

యాజమాన్యం, ఉద్యోగుల ప్రతినిధుల సమష్టి సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర కార్మికశాఖమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి పనివారికి శాంతిని వాపాడమని విజ్ఞప్తి చేశాడు. అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు ఆయన ఈ పనిచేశాడు.

ప్రాగాటూల్స్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ నాయని నరసింహారెడ్డి (ఎమ్. ఎల్. ఏ) శుక్రవారం నుంచి పనిలో చేరవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశాడు.

కోస్తాలో మరిన్ని ఎరువుల ఫాక్టరీల స్థాపనకు అవకాశాలు: ఇస్రో వెల్లడి

తెనాలి, మార్చి 28:

ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని ఎరువుల కర్మాగారాలు స్థాపించేందుకు అవకాశాలు వున్నాయని భారత కర్షక సహకార ఎరువుల సంస్థ (ఇఫ్కో) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వాచ్. ఇందాని ఇక్కడి జరిగిన విలేకరుల గోష్ఠిలో వివరించారు.

రాష్ట్రంలో ఎరువుల వాడకం అధికం అనీ, ఫాక్టరీస్థాపనకు కానలసిన సమస్త సదుపాయాలు యిక్కడ లభ్యం అవుతున్నాయనీ, సుసంపన్నమైన కోస్తాతీరం వుందనీ, అంతేకాక కృష్ణా గోదావరి బేసిన్‌లో పెద్దమొత్తంలో లభించనున్న ఇంధన వాయువును కూడ ఎరువుల ఫాక్టరీలు వినియోగించుకోవచ్చనీ ఆయన అన్నారు.

తమసంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కాకినాడలో చేపట్టిన గోదావరి ఎరువుల ఫాక్టరీ పనులు వడివడిగా సాగిపోతున్నాయనీ, రోజుకు 1200 టన్నుల ఉత్పాదక శక్తి కలిగిన ఈ రు. 108 కోట్ల కర్మాగారం 1987లో ఉత్పత్తి ప్రారంభించవచ్చనీ ఆయన వెల్లడించారు.

కర్షకుల ప్రయోజనాల సహకార సంఘాల ద్వారా 300 లక్షల మంది కర్షకులు చెల్లించిన 30 శాతం మూలధనంతో తమ సంస్థ 1968 లో స్థాపించబడిందనీ, 1983-85 లో తమ సంస్థ రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేసి రికార్డు స్థాయిలో రు. 42 కోట్ల లాభాన్ని సముపార్జించిందని శ్రీ అవధాని వివరించారు.

తమ సంస్థ జాతీయ సహకార అభివృద్ధి సంస్థతో కలసి 7వ ప్రణాళికా కాలంలో 15 వేల రైతుసేవా కేంద్రాలను స్థాపించటానికి సంకల్పించిందనీ, మారుమూల గ్రామాలలో స్థాపించబడే ఈ కేంద్రాలు రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులు మున్నగు వ్యవసాయ పెట్టుబడులను వారి యింటి ముంగిటనే అందచేయగలదని ఆయన అన్నారు.

ఎరువులు మున్నగు వాటిని న్యాయమైన ధరలకు అందచేయటం ద్వారా ప్రైవేటు వ్యాపారుల వారినుండి రైతులను రక్షించటం జరుగుతుందని, దేశం లోని వివిధ ప్రాంతాలలో యిలాంటి రైతు సేవా కేంద్రాలు 2500 వరకే ప్రారంభించబడ్డాయని ఆయన అన్నాడు.

ఇఫ్కోలో పెట్టిన వ్యవసాయంలో దూరాలోచనతో తాకా ఎరువులలోనూ, సిటీ పరిశ్రమ పరిశ్రమలోనూ తమ సంస్థ రైతులకు శిక్షణ యివ్వగలదని కూడ ఆయన వెల్లడించారు.

భారీ పరిశ్రమల రంగంలో ప్రైవేటు సహకార సంస్థలు విజయం సాధించగలవని తమ సంస్థ దృఢపరచేసింది, తమ సంస్థ ఉత్పత్తులు ప్రైవేటు వ్యాపారుల ద్వారా కాక సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ఇతర ప్రభుత్వరంగ ఏజెన్సీల ద్వారా మాత్రమే పంపిణీ అవుతున్నాయనీ ఆయన అన్నాడు.

తమ సంస్థ 20 జిల్లాలలోని 575 గ్రామాలను దత్తతతీసుకొని అక్కడి గ్రామీణుల ఆర్థిక సామాజిక పరిస్థితులను పెంచగల పరచటానికి దోహదం చేస్తున్నదనీ, రైతులకు అధునిక వ్యవసాయ పద్ధతులలో శిక్షణ యిస్తున్నదని ఆయన అన్నారు.

ఉప ఖండంలో ఆయుధ పోటీని అమెరికా ప్రోత్సహిస్తోంది: పి. వి.

నిజామాబాద్, మార్చి 28:

పాకిస్తాన్‌కు అత్యాధునిక ఆయుధాలను సరఫరా చేయడం ద్వారా భారత ఉపఖండంలో ఆయుధ పోటీని అమెరికా ప్రోత్సాహిస్తుందని రక్షణ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

ఎలాంటి ఆవాంతర పరిస్థితినైనా ఎదుర్కొడానికి తన సాయుధ బలాలను పటిష్టం చేయడంలో భారత్ కూడా బలాలు మాల తాలిదని విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పాడు. ఎల్లలంటి సవాళ్ళు ఎదురైనా ఎదుర్కొడానికి తగినట్లుగా ఇరుగుపొరుగు దేశాలలో ఆయుధ సమీకరణకు పోటీగా భారత్‌కూడా ఆయుధాలను సమకూర్చుకోవాల్సి వుంటుందని శ్రీ రావు అన్నాడు.

భారత నౌకాదళానికి బడ్జెట్‌కేటాయింపులను బట్టిచూస్తే హిందూమహాసముద్ర ప్రాంతంలో ఉద్రిక్తత పెరుగుతుందటాన్నిబట్టి అణుశక్తి బలాలకిగల ప్రాధాన్యాన్ని సూచిస్తోందని ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చాడు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలోనూ సత్సంబంధాలు నా ఉద్రిక్తత కొనసాగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోందని ఆయన చెప్పాడు. విదేశీ రంగంలో ఒక చోట సైనికుల సుద్దేశించి ఆయన ప్రసంగించాడు

భారత్ ఉద్రిక్తతను సడలించడానికి ఎంతగా ప్రయత్నించినా మన పొరుగు దేశం ఉద్రిక్తతను సడలించడానికి తగిన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నాడు.

భారత్ ఆయుధ సమీకరణ ఎలాంటిదని ప్రశ్నించగా ఆ శేదీలోగా తమ కోర్కెలు సమర్థవంతంగా అంగీకరించకపోతే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నాడు.

బారత్‌లో సగర్వంగా, సగౌరవంగా జీవించడమే సిక్కుల అభిమతం

కపూర్తలా, మార్చి 28

సిక్కులు భారత దేశంలో సగర్వంగా సగౌరవంగా జీవించగోరుతున్నారని ఆకాలీదళ్ అధ్యక్షుడు సంత్ హరిచంద్ సింగ్ లోంగోవాల్ అన్నాడు.

విలేకరులసమావేశంలో మాట్లాడుతూ భారతనాయకులు వారికి చేసిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన అన్నాడు.

పంజాబ్ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం ఇప్పుడు చిత్తశుద్ధితో ఆలోచించడం ప్రారంభించిందని, సిక్కులు దేశభక్తులని, వారి పేర్లుటు గురించి ఎప్పుడూ మాట్లాడలేదని ఆయనఅన్నాడు.

రాష్ట్రంలో సమస్య పరిష్కారానికి తగిన వాతావరణాన్ని కల్పించడానికి తమ కృషిని విస్తరిస్తామని ఆయన పునరుద్ఘాటించాడు. అయితే చర్చలు ప్రారంభించడానికి ముందు అకాలీదళ్ పెట్టిన 7 షరతులనూ ప్రభుత్వం ఆమోదించాలని అన్నాడు.

జగదేవ్‌సింగ్ బౌహాన్, గగాసింగ్ ధిల్లాల కార్యకలాపాలను ప్రస్తావించి, వాడు అనుసరిస్తున్న విధానాలు, కార్యక్రమాలు వారివేనని అన్నాడు.

ఏప్రిల్ 13న అకాలీదళ్ ప్రారంభించే చర్య ఎలాంటిదని ప్రశ్నించగా ఆ శేదీలోగా తమ కోర్కెలు ప్రభుత్వం అంగీకరించకపోతే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నాడు.

పాతబస్తీలో ప్రశాంత స్థితి: కర్ఫ్యూ సడలింపు

హైదరాబాద్, మార్చి 28:

పాతబస్తీలో కర్ఫ్యూను గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకూ సడలించాడు. కర్ఫ్యూ సడలించిన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనా జరగలేదని పోలీసులు తెలియచేశారు.

తిరిగి సాయంత్రం 6 నుంచి మంగళ్‌హాట్, అసిఫ్‌నగర్, తప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధులలో కర్ఫ్యూ విధించాడు, ఈ మూడు ప్రాంతాలలోనూ శుక్రవారం నాడు మళ్ళీ ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల దాకా కర్ఫ్యూను సడలిస్తాడు,

నాలుగేండ్ల బాలికను చెరచిన 15ఏండ్ల బాలుని అరెస్టు

హైదరాబాద్, మార్చి 28:

నాలుగేండ్ల బాలికను చెరచిన రాజా (16) అనే బొగ్గులకుంట ప్రాంతవాసిని సరాయణగూడా పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

ఈ నెల 28 తేదీన రాజా ఆ నాలుగేండ్ల బాలికను తన ఇంటికి తీసుకుపోయి ఆమెను చెరచాడు అనిమాదిన ఒక పొరుగువాడు కేకలు వేశాడు. కొంత సేపటికి ఆ బాలిక బయటికి వచ్చింది. ఇదుగు పొదుగు అంతాచేరి ఆ సంగతి పొక్కకుండా సర్దివేశారు. అయితే నిందితుడు బుధవారంనాడు కొందరు రౌడీలను తీసుకువచ్చి ఆ బాలిక తండ్రిని వారికి చూపించాడు. దానిని చూచి ఆగ్రహించిన ఆ పిల్ల తండ్రి గత రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పోలీసులు రాజాను అరెస్టు చేసి అతని వయసు నిర్ణయించి వైద్య పరీక్ష జరిపించడానికి అనుమతికి పంపించారు. ఆ బాలికను కూడా వైద్యపరీక్షకు పంపించారు.

రాష్ట్ర ప్రణాళికపై ఏప్రిల్ 18న చర్చ

న్యూఢిల్లీ, మార్చి 28:

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ప్రణాళికలో కాటూ, ఏడో ప్రణాళికపైన కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ఏప్రిల్ 18 న ప్రణాళికా సంఘం చర్చలు జరుపనున్నది.

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ప్రణాళికా బడ్జెట్‌లపై ప్రణాళికా సంఘం ఏప్రిల్ 9 నుండి చర్చలు ప్రారంభిస్తుంది.

మొదటిరోజు సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ నరబహదూర్ భండారీతో, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి.ఎం. షాతో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్ మోహన్ సింగ్ చర్చలు జరుపుతాడు

ఆ పక్కరోజున పాండిచ్చేరి, గోవా, దమన్, డియ్యాల ముఖ్య మంత్రులతో చర్చలు జరుగుతాయి. ఏప్రిల్ 11 న మిజోరం ముఖ్యమంత్రితో, ఢిల్లీ చీఫ్ మెట్రోపాలిటన్ కౌన్సిలర్‌తో చర్చిస్తాడు. అండమాన్, నికోబార్ దీవులకు ప్రణాళిక 12 న చేపడతాడు,

ఏప్రిల్ 15 న అరుణాచల్ ప్రదేశ్ తేదీ: 16న మహారాష్ట్ర: పశ్చిమ బెంగాల్: 17న మధ్యప్రదేశ్, మణిపూర్: 18న ఆంధ్రప్రదేశ్, బీహార్: 19న హర్యానా, అస్సాం: 20న రాజస్థాన్, గుజరాత్: 22న మేఘాలయా, ఒరిసా: 23న కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, 24న ఉత్తరప్రదేశ్, త్రిపుర: 25న నాగాలాండ్, అరుణాచల్: 26న పంజాబ్‌లో ప్రణాళికలపై చర్చలు జరుగుతాయి,

శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28:

ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలు అమలు జరుగుతున్న వైనం గురించి తెలుసుకొనేందుకు గ్రామ పరిధి శాఖల పనితీరును తాను విడివిడిగా సమీక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంత్రులకు ఈనెల 26వ తేదీన పంపిన లేఖలో తెలియజేశారు.

అయా శాఖలలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు చేపట్టదలచిన అభివృద్ధిపరమైన కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన అందులో వారిని ఆదేశించాడు.

తాను పరిశీలించే లోపున మంత్రులు ఎప్పుడైనా జిల్లాలలో పర్యటించాలని ఆయన సూచించాడు.

సమీక్ష సమావేశాలు జరపాలని తద్వారా అధికారులు జిల్లాలైన సమయం వృథా కాకుండా చూడాలని ఆయన కోరాడు. పనుల గురించి క్షుణ్ణంగా తెలుసుకునేందుకు మంత్రులు పర్యటనలు తమ స్థాయిలో అయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు జరపాలని తద్వారా అధికారులు జిల్లాలైన సమయం వృథా కాకుండా చూడాలని ఆయన కోరాడు. పనుల గురించి క్షుణ్ణంగా తెలుసుకునేందుకు మంత్రులు పర్యటనలు తమ స్థాయిలో అయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు జరపాలని తద్వారా అధికారులు జిల్లాలైన సమయం వృథా కాకుండా చూడాలని ఆయన కోరాడు.

పంజాబ్ సమస్య పరిష్కారానికి పాకేజి పథకం

న్యూఢిల్లీ, మార్చి 28:

పంజాబ్ సమస్య పరిష్కారానికి ఒక ప్యాకేజి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తయారుచేస్తోంది. ఢిల్లీలోను, ఇతర చోట్ల నవంబరులో జరిగిన అల్లర్లగురించి విచారణకు ఉత్తర్వు చేయడంతోప్యాకేజి పథకం ప్రతిపాదనలలో ముఖ్యమైనదిగా వుంటుందని తెలుస్తోంది.

త్వరలోనే ప్యాకేజి పథకం ప్రకటించబడవచ్చు.

పంజాబ్‌కు సంబంధించి కేంద్రమంత్రులు శ్రీయుతులు ఎన్.డి. తివారీ, పి.వి. నరసింహారావు, కె.సి. పంత్‌లతో కూడిన కేబినెట్ కమిటి ఏప్రిల్ 3,4 తేదీలలో పంజాబ్‌లో పర్యటిస్తుంది. మూడు నాలుగు పట్టణాలు సందర్శించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను, దృక్పథాలను తెలుసుకుంటారు.

ఈ కమిటి ఢిల్లీకి తిరిగి రాగానే ప్యాకేజి పథకాన్ని బయట పెడ్తారని తెలుస్తోంది.

నవంబరు అల్లర్ల గురించి విచారణ జరిపించడమనేది అసలు సమస్య అని కేంద్రము గుర్తించింది. ఈ విచారణ వల్ల సిక్కులకు కొంత ఉపశమనం కలుగుతుందని కూడా కేంద్రం గుర్తించింది. అయితే ఆకాలీల ఆందోళనకు సంబంధించిన ఇతర సంగతులు కూడా విచారణకు వచ్చేట్లుగా ఈ విచారణ పరిధిని విస్తృతపరచడం జరుగుతుందని భావించబడుతోంది.

దేశీయాంగమంత్రి పార్లమెంటులో చెప్పినట్లుగా పంజాబ్ పరిస్థితికి మచిలువు చేసుకునేందుకు అకాలీ నాయకులు పరిణత వ్యవహరించవలసిన ప్రభుత్వము సిద్ధంగా వుంది. ప్యాకేజి పథకం అమలులో అకాలీ నాయకుల సహకారం సాధించడమే ప్రభుత్వానికి వారలోనంగానే వుంటుంది. అయితే దురదృష్ట వశాత్తు ప్రభుత్వ దృష్టిలో విస్మరించబడిన అకాలీనాయకుల ప్రవర్తన చాలా ఆశాభంగం కలిగించేదిగా వుంది తీవ్రవాదులను వ్యతిరేకంగా గట్టి పైచేయిని అవలంబించే శక్తిలేదని అకాలీ నాయకులు మరొకసారి ప్రదర్శించుకున్నారు. తీవ్రవాదుల కార్యకలాపాలను అణచివేయలేక పోయారు.

నిజమైన రాజకీయపార్టీ గురువు మీద్రా చేయడం అకాలీదళ్ నాయకులు తమ స్థాయిలో పరిష్కారం కనుగొనలేకపోతే ప్రభుత్వము పంజాబ్ సమస్యపరిష్కారానికి అకాలీదళ్‌పై ఆధారపడదు. రాష్ట్రంలో ప్యాకేజి పథకాన్ని అమలు జరిపేందుకు ఎకపక్ష నిర్ణయాన్ని ప్రకటిస్తుంది.

ప్యాకేజి పథకంలోని ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు ప్రతిపక్షాలవారితో సంప్రదించే పద్ధతిని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రారంభించారు. మూడోభాగం సీక్కు పంపిణీ, ఆనందపూర్ సాహెబ్ తీర్మానం సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు కూడా ప్యాకేజి పథకంలో వుంటాయని భావించబడుతోంది

రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థా పద్ధతిని పటిష్టం చేసేందుకే ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఈ చొరవ తీసుకున్నారు. ఇందుకు త్వరలో ఎన్నికలు జరుపడం ఒక్కటే మార్గం.

అయితే ఎన్నికలు జరుపడానికి ముందు రాష్ట్రంలోనున్న ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలనే అప్పుడే రాజకీయ వ్యవస్థా పద్ధతిని పటిష్టం చేయడం సాధ్యపడుతుందని పంజాబ్‌లోని రాజకీయపక్షాలు వాదిస్తున్నాయి. ఈ వాదన కేంద్ర నాయకులకు నచ్చలేదు.

రాజకీయ వ్యవస్థా పద్ధతి పునరుద్ధరణకు సంబంధించి పంజాబ్‌లో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుపవలసి వుంటుంది. ప్రస్తుత అసెంబ్లీ కాలము ఈ ఏడాది జూన్‌లోను, రాష్ట్రపతి పాలన అక్టోబరులోను ముగుస్తాయి. రాష్ట్ర పరిస్థితులు అనుకూలిస్తే కేంద్ర ప్రభుత్వము అక్టోబరులోగానే ఎన్నికలు జరుపవచ్చు.

నవంబరు అల్లర్ల గురించి విచారణ జరిపించడానికి సంబంధించిన వివరాలను కేంద్రము రూపొందిస్తోంది. విచారణ సంఘం ముందు సాక్ష్యం యివ్వదలచిన వారికి రక్షణ కల్పించే సమస్యను గురించి ప్రధానంగా ఆలోచిస్తోంది. ప్రముఖ ఇందిరా గాంధి పుణ్య సంవత్సరంగా మేము స్ట్రీటు మంచు సాక్ష్యమిస్తున్న వారిని చంపుతామని అక్కడ బెదిరిస్తున్నారు.

బారతదేశంపార్టీస్థాపించితీరుతా: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28:

భారతదేశం పార్టీ స్థాపించి తీరుతానని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేటికిన్నడ పునరుద్ఘాటించాడు. ఆసంధ్యాకంగా మంత్రులు, శ్రీయోగి లాసులు దాతీలు పార్టీ ఏర్పాటు చేయవద్దని బుజ్జగిస్తున్న సలహాలు గురించి విలేకరులు పదివాలయంలో పత్రికా గోష్ఠిలో ముఖ్యమంత్రి దృష్టికి తేగా ఆయన ఒక పని చేపట్టాక వెనుకకు వెళ్ళడం నాకిష్టంలేదు" అని శ్రీ రామారావు చెప్పాడు.

దేశం గురించి ఇటువంటి పార్టీ ఏర్పాటు చేయాలనే నిర్ణయం నాకొన్నానని, కొత్త జాతీయ పార్టీ స్వరూప స్వభావాలు గురించి ఇంకా ఆలోచన పార్టీ స్థాపన విషయంలో ప్రధానమంత్రి, మాజీ ఆంతరంగిక సలహాదారు శ్రీ ఆర్. వత్యపీ అయన వెల్లడించారు.

కర్షకుల ప్రయోజనాల సహకార సంఘాల ద్వారా 300 లక్షల మంది కర్షకులు చెల్లించిన 30 శాతం మూలధనంతో తమ సంస్థ 1968 లో స్థాపించబడిందనీ, 1983-85 లో తమ సంస్థ రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేసి రికార్డు స్థాయిలో రు. 42 కోట్ల లాభాన్ని సముపార్జించిందని శ్రీ అవధాని వివరించారు.

తమ సంస్థ జాతీయ సహకార అభివృద్ధి సంస్థతో కలసి 7వ ప్రణాళికా కాలంలో 15 వేల రైతుసేవా కేంద్రా

4 నియోజకవర్గాలలో ఏప్రిల్ 24న ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 28:

కావలి, మక్తల్‌లో నిలిపివేసిన ఎన్నికలను, గుడివాడ, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉపసంహరణను జరిపించడానికి ఎన్నికల పథకం నిర్ణయించినట్లు ఎన్నికల ఉప ప్రధానాధికారి. ప్రభుత్వ ఉప కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు. 1985 మార్చి 25వ తేదీన ఇందుకు సంబంధించిన ప్రకటన జారీ అవుతుందని ఎన్నికలు ఏప్రిల్ 24వతేదీన జరుగగలవని ఆయన పేర్కొన్నారు. ఇంతకుముందులాగే ఈ నియోజకవర్గాలలో కూడా ఉదయం 8గం॥ నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి 30వ తేదీ శ్రీరామ నవమి అయిన కారణంగా ఆరోజు నామినేషన్ పత్రాల స్వీకరణ జరగదు.

పై నాలుగు నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల ఈ దిగువ పేర్కొన్న విధంగా వుంటారు :-

కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి. కావలి, (నెల్లూరు జిల్లా) మక్తల్ రెవెన్యూ డివిజనల్ అధికారి, నారాయణ పేట్, (మహబూబ్‌నగర్ జిల్లా).

గుడివాడ, రెవెన్యూ డివిజనల్ అధికారి, గుడివాడ, (కృష్ణాజిల్లా) నల్గొండ అడనపు రెవెన్యూ డివిజనల్ అధికారి (భూ సంస్కరణలు) నల్గొండ.

29 నుంచి శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

వరంగల్, మార్చి 28:

జనప్రియ గానసభ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి 31 వరకు వరుసగా మూడురోజులు వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో సద్గురువు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు జరుగుతాయి. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురు శ్రీ డి. కె. జయరమణ కర్ణాటక గాత్రకచేరీ 29 న జరుగుతుంది. పద్మశ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణన్ కర్ణాటక వీణకచేరీ 30 న జరుగుతుంది. శ్రీ అన్నవరపు రామస్వామి (వయొలిన్) శ్రీ ఎ. కమలాకరరావు (మృదంగం) ల సహకారంతో టి. టి. డి. అస్థాన విద్వాంసుడు డా॥ ప్రపంచం సీతారాం వేణు వాయిద్య కచేరీ 31 న జరుగుతుందని సంస్థ కార్యదర్శి శ్రీ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. (వి)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ వార్షిక సమావేశములో ప్రసంగిస్తున్న ప్పటి ఫోటో.

ఉగాది కవిసమ్మేళనం

హైదరాబాద్, మార్చి 28:

క్రోధన నామసంవత్సర తెలుగుఉగాది సందర్భంగా వి. హెచ్. ఇ. ఎల్. కమ్యూనిటీ సెంటర్, సాహిత్య విభాగంవారు కవి సమ్మేళనం నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కవిసమ్మేళనంలో శ్రోతలు పద్దెపల్లి కృష్ణ, గౌరీ శంకర్, ఆనీల్, శా తస్వీరూప్, వై. రామకృష్ణరావు పాల్గొన్నారు. ఇందులో స్థానిక వి. హెచ్. ఇ. ఎల్. కవులు స్వశ్రీ వి. వి. స్వామి, గుంటి లక్ష్మీనారాయణ, గుత్తా దాబూరావు, అరిపా రామారావు, యు. శ్రీనివాసరావు, మాదాల మల్లేశు, గోపాలకృష్ణ, వి. యస్. భానుప్రకాశ్ పాల్గొన్నారు. సభకు కమ్యూనిటీ సెంటరు ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. లిమయి అధ్యక్షత వహించారు. జనరల్ సెక్రటరీ శ్రీ యస్. కృష్ణయ్య కూడా వేదిక నలంకరించారు. ముందుగా సభకు ఆహ్వానం తెలుపుతూ కవులు వేదికపై నలంకరించవలసిన సాహిత్య కార్యదర్శి శ్రీ సత్యనారాయణా కోరారు. శ్రీ లిమయి సరస్వతీపూజ చేసి సభను ప్రారంభించారు.

కిన్నెర ఆర్ట్స్

సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఉగాది రోజున కిన్నెర ఆర్ట్స్ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం జరిగింది. గురించి పరిశోధన జరుపుకున్నట్లు అధి సర్వశ్రీ ఎల్లోర, రాజు, విశ్వం కార ప్రకటన తెల్పింది.

గుంటూరు శేషేంద్రశర్మ, రామ, శేషరత్నం, ఆచార్య తిరుమల కిష్టయ్యలు వారివి స్వీయకవితలను వినిపించారు.

సభకు గుంటూరు శేషేంద్రశర్మ అధ్యక్షత వహించారు. కిన్నెర ఆర్ట్స్ సెంటర్ కార్యదర్శి వందనసమర్పణ చేశారు.

మొగలాయిల కాలంనాటి వెండినాణాలులభ్యం

దామోహ్, మార్చి 28

దామోహ్ జిల్లాలో పి మాన్‌గ్రామంలో పోలీసులకు ఇటీవల 251 వెండినాణాలు కలవి నిధి దొరికింది.

ఒక దాని సమీపంలో ఈ కుండ పాతిపెట్టబడివున్నదని, కుండలోని నాణాలు మాధ్యమిక యుగానికి చెందినవని ఇక్కడ ఒక అధికార ప్రకటన వెలువడింది.

నాణాలపై అరబ్ లిపిలో వ్రాయబడి ఉన్నాయి. వాటిలో కొన్ని క్రీ. శ. 12 వ శతాబ్దానికి చెందినవి. మరికొన్ని మొగలాయిలకాలంనాటివి.

ఈ నాణాల చారిత్రక ప్రాముఖ్యతను గురించి పరిశోధన జరుపుకున్నట్లు అధి సర్వశ్రీ ఎల్లోర, రాజు, విశ్వం కార ప్రకటన తెల్పింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, (ఆర్ అండ్ బి)
వరంగల్ సర్కిల్, హనుమకొండ.

నోటిఫికేషన్

నెం. TS/SEW/AE(T)/69/84-85 తేదీ 16.3.1985

విషయం: ఈ కింద్ల వాయిదా గురించి

రిఫరెన్సు: (1) ఈ కార్యాలయపు నిటిఎస్. నం. 7/84-85 తేదీ 2-6-84
(2) దీని నోటిఫికేషన్ నెం. 59/84.85 తేదీ. 7-2-85
(3) ఈ కార్యాలయం నిటిఎస్. నం. 11/84-85 తేదీ. 17-8-84
(4) దీని నోటిఫికేషన్ నం. 59/84-85 తేదీ. 7-2-85 మరియు 60/84-85 తేదీ 15-2-85

పై నిటిఎస్ కింద నోటీసులు మరియు వాటి దరిమిలా నోటిఫికేషన్లను పాక్షికంగా సవరించుతూ, యీ క్రింది పనులు దిగువ చూపిన విధంగా వాయిదా వేయబడినవి.

క్రమ సంఖ్య	నిటిఎస్. నెం.	పని	అంచనా విలువ	టెండర్ నోటీసు తేదీ	టెండర్ తెరవడం తేదీ
1)	7/84-85	వరంగల్ పబ్లిక్ రిజిడెన్షియల్ కంటి ఆసుపత్రి (16 పడకల నిర్మాణం) ఎ) కాంట్రాక్టు స్వభావం ఎల్ఎస్ బి) దరావత్తు రు 1½% వద్ద రు.420.0 1%వద్దకు 28 000 సి) పెండ్లు షెడ్యూళ్ల ఖరీదు రు 105/- (ఎస్.టి.తో చేరి) డి) కాంట్రాక్టుకు తరగతి 1 తరగతి మాత్రం. ఇ) పెండ్లు షెడ్యూలు ఖరీదు మరియు దరావత్తు సొమ్మును ఇ. ఇ. (ఆర్ & బి) డివిజన్. వరంగల్ వారి పేర్న చెల్లించవలెను. ఎఫ్) పని పూర్తికి గడువు 18 నెలలు.	27.4.85	1.5.85	6.5.85
2)	11/84.85	అమ్మంజిల్లాలో తల్లాడ - భద్రాచలం రోడ్ యొక్క కి. మీ. 33/0 నుండి 36/0 వరకు బెడ్డలను బలపర్చుట మరియు పర్ఫేస్ డ్రెస్సింగ్ మరియు బి. టి. రెన్యువల్స్.	తిరిగి ప్రకటించే వరకు వాయిదా వేయబడింది.		

(సం) వై సీతారామరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్&బి)

DIPR No. 881/AdI/C2/85

టెండరు

గ్రామ పంచాయతి మార్కులకు 30 పిలిప్స్ గాని లేదా మైసూరు కంపెనీగాని 4 అ॥ పూర్తి సెట్టు ట్యూబులైట్లు సరఫరా చేయుటకు 6.4.85 లోపుగా టెండర్లు కోరనైనది. పూర్తి వివరములకు సర్పంచును సంప్రదించగలరు.

సర్పంచు
మాడుగుల్.

హెచ్. ఎ. ఎల్. తెలుగు కళాసమితి

హైదరాబాదు, మార్చి 28:

హెచ్. ఎ. ఎల్. తెలుగుకళా సమితి అధ్వర్యంలో స్థానిక హెచ్. ఎ. ఎల్. ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విజయవాడ ఆకాశవాణి గాయని కుమారి చదలవాడ కుసుమకుమారి శాస్త్రీయ సంగీత కచేరితో ప్రారంభమయిన కార్యక్రమం, ప్రముఖ మృదంగ విద్వాంసులు శ్రీ యల్లా వెంకటేశ్వరరావు మృదంగ వాద్యకచేరితో ముగిసింది. మృదంగం మీద శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావాద్యాన్ని, వేదాన్ని పరికించి ప్రేక్షకులను ముగ్ధులు గావించారు. మృదంగం మీద నడుస్తున్న రైలు శబ్దం ప్రాశస్త్య వాద్యాల శబ్దాలు పరికించడంతో సభ్యులలో హర్షధ్వానాలు చెలరేగాయి.

ఈ సందర్భంగా జరిగిన సభకు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీమతి స్రవంతి భారతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభకు శ్రీ వి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. జనరల్ సెక్రటరీ శ్రీ ఆర్. యస్. శర్మ బహుమతి ప్రదానం చేశారు. డిప్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ శ్రీ పి. వి. యస్. కృష్ణారావు వెల్‌ఫేర్ సంఘం మేనేజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ టి. మన్ శరామణి ఉపన్యసించారు.

తెలుగు కళాసమితి అధ్యక్షులు శ్రీ కె. లక్ష్మీ పతిరావు స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ ఎస్. పాపారావు వందన సమర్పణ చేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

ఆనర్స్ - శాంతి, అమరావతి
భార్యాభర్తల బంధం - సుదర్శన్-35 మీరా, రాజేశ్వర్, శోభన, కోణార్, సత్యం, శ్రీదేవి.
ముందడుగు - సంధ్య-70, అంజలి, మీరా డీలక్స్.
శ్రీకృష్ణ పాండవీయం - బాలాజీ
ఛేది - సుభాష్
పాపి సన్నాఫ్ - లత, తిరుమల, నటరాజ్, షాలిమార్
న్యాయం మీరేచెప్పాలి - స్వామి
చీకటిగది - సుధా 35
కొంగుముడి - మోక్ష
రామరాజ్యంలో భీమరాజు - శ్రీ లక్ష్మి
ఇంటికో రుద్రమ్మ - సంధ్య 80.
నేర్పుడు - సత్యం.
మాయామోహిని - సుభాష్, చిత్రాజి.
దొంగ - దేవి
మయూరి - జానకిరామ, ప్రభాత్.
బంది - దీపక్
శ్రీవారి శోభనం - సుదర్శన్ 70

హిందీ:

పాపి సన్నాఫ్ - లత, తిరుమల, నటరాజ్, షాలిమార్
ఏయిర్‌బోర్ - దిల్‌షాద్, మంజు, రాజా డీలక్స్, శ్యామ్, అజాత
కాలాసోనా - రాయల్
సోయత్ - విమల్
బెతాబ్ - అమృత్
అనిపత్ - విక్రాంత్
హోషియార్ - శ్రీ రమణ
డిస్కో డాన్సర్ - వెంకటేశ్
షోలే - శేషమహల్
దోస్తాన - గోకుల్
కాశ్మీర్ కిలీ - పాలస్
దాదా దాసీ - మనోహర్
పత్థర్ - ప్లాజా
సురక్ష - సప్న
కాలిరోంకి కాలిక్ - నవరంగ్
అందీ-తుఫాన్ - సంతోష్, అజంతా పమ, షా, కమల్.
తవాయిఫ్ - పరమేశ్వరి, షా.
శివాకా ఇన్‌సాఫ్ - సూర్య-70 అంబా
బహుకిఅవాజ్-ప్రభాత్-35. అత, అజా
సాహెబ్ - మహేశ్వరి.
స్వార్థక్తారహీ - రామకృష్ణ-35
చోటాచేతన్ - రామకృష్ణ-70

ఇంగ్లీషు:

నైట్ హాక్స్ - సంగీత్-70, ప్రభాత్ 70
డెత్‌వారీ - సంగీత 70
మహ్మద్ అలీ - పద్మావతి
టి.ఎస్.ఎస్. 117 - టవోలి
మూగ్నిఫిషియంట్ డాడీర్స్-ఆనంద్, వెంకటరమణ 30.8.85
హరిదే సీన్ - లిబర్టీ
దిరైడర్స్ రాన్ - శ్రీనివాస
హాగాన్‌సింజా - కోర్

మలయాళం:

వైన్ ఉమెన్ - స్ట్రైలింగ్, డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

ఇంటికో రుద్రమ్మ - అజంతా
మగాడు - సంగం
దాగుడుమూతలు - సంధ్య 70
గడసఅమ్మాయి - విమల్
పడుపువృత్తిని మిస్సమ్మ - వెంకట్
అసందర్భైరవి - గోపాల్
నిప్పుకణం - శ్రీనివాస
న్యాయం మీరేచెప్పాలి - కాళరావు
తెనాలి రామకృష్ణ - సంధ్య-35
సీతారామ కల్యాణం - దేవి-70
24 గంటలు - శ్రీరమణ
జనవరి-1 - దీపక్.
దాదాదుర్మార్గి - పద్మావతి
చీకటిగదిలో - రాధిక
బాంధవ్యరాజకళ - మీనా డీలక్స్
పంచదారి కాపురం - కోణార్క్
నెమలి - మంజు
రేపటికి - నవరంగ్
అగ్నిపర్వతం - సుదర్శన్-70
విశ్వబ్రహ్మేంద్రస్వామి చరిత్ర - రామకృష్ణ-35
మంగమ్మగారి మనవడు - మనోహర్ సుభాష్

హిందీ:

పత్థర్ అపూర్ ప్యార్ - ప్రభాత్ 70
ఆవాజ్ - సంతోష్
సాజిష్ - దిల్‌షాద్
బహుకి అవాజ్ - సంగీత్ 70
అర్థసత్య - లిబర్టీ
సత్యోకా సౌదాగర్ - సప్న
జోసాత్‌దిన్ - అమృత్
సాహెబ్ - ప్రభాత్
కసం పైదాకర్నే వాలేకి - పద్మ మేఘ్వరీ
లోరీ - రాయల్
ప్యార్ జిత్తానహ - మిలన్
పరాయి - మహేశ్వరి

ఇంగ్లీషు:

దిరైడర్స్ క్రాస్ - సంగీత్
దిగాడ్ మస్ట్ బి క్రేజీ - పద్మావతి-(1-45)

మలయాళం

లహరి - కోర్
వైన్ అండ్ ఉమన్ - ప్రభాత్-35

తమిళం:

మన్నధిలై - ప్లాజా సర్కిల్, ఇంగియుం ఒరుగంగై - ఆనంద్, స్ట్రైలింగ్

కలువబాల

తప్పక చదవండి

భారత ప్రభుత్వం.

స్టేషనరీ ఆఫీస్,

3 చర్చి లేన్, కలకత్తా-700001

ఈ క్రింది అయిటంలను సరఫరా చేయుటకై కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ వారిచే పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి. వివరమైన సమాచారం టెండరు పారాలకు ఒరిజినల్ సెట్టు ఒకటికి రు.25 లకు, ప్రతి డుప్లికేటు సెట్టు రు 20 లకు ఆదే కార్యాలయం లోని క్యాష్ కౌంటర్‌లో 26-3-85 నుండి అన్ని పని రోజుల యందును అమ్మబడును.

టెండర్లు 24-4-85 నాడు మ.3గం॥ వరకు అందుకోబడి అదేరోజు సాయంత్రం 4 గం॥ కు తెరవబడును.

S. O. F. 3

1) టాగ్స్ (Tags) వైట్ కాటన్ 12.5 సెం.మీలు పొడవు 3,00,00,000

2) టాగ్స్ వైట్‌కాటన్-17.5 సెంమీలు పొడవు 22,00,000.

S. O. H. 3

కాక్సు స్ట్రాపింగ్ Sheared edge హైటెన్సైల్స్ బూ పిసి 190 ఎం.ఎం. వెడలు 0.4 ఎం. ఎం. మందం 3 ఎం. టి.

పెలుకరి ప్రాంతాలలో గల సంస్థలు టెండరు ఫారముల ఖరీదును ముందుగా మనియార్డరు ద్వారా పంపవలెను. టెండర్లను ఒరిజినల్ కాపీలో మాత్రమే ఏ భాగాన్ని తొంగించకుండా దాటకుండ పర్వవలెను. ఎట్టి పరిస్థితులలోనూ డుప్లికేటు కాపీలు టెండర్లుగా స్వీకరించబడవు.

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా యీ కార్యాలయంకు వచ్చిన చిన్నతరహా పరిశ్రమలకు టెండరు ఫారములు ఉచితంగా సరఫరా చేయబడును.

నిర్ణీత ఫారములో, ఇటీవలి ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును టెండర్లతో తప్పనిసరిగా పంపవలెను లేని పక్షంలో టెండరుదార్లకు తెలియజేయకుండా టెండర్లు తిరస్కరించబడును.

పోస్టు ద్వారా పంపబడిన టెండరు ఫారములు అందుకొనుటలో ఏ విధమైన ఆలస్యములకు ప్రభుత్వం బాధ్యత వహించదు. గడువు తేది మరియు సమయం దాటి అందుకోబడిన టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

davp 637(90)84

టి. వి. లో నంది అవార్డుల ప్రదానోత్సవం

హైదరాబాద్, మార్చి 28:

ఈ నెల 23 న జరిగిన నంది అవార్డుల ప్రదానోత్సవాన్ని శుక్రవారం టి. వి. లో చూపెడతారు.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు నం. CED/CNE/95/84-85 తేదీ 13-3-1985

ఎన్ హెచ్ ఆర్-II స్టేషనుకుగాను 10 మీటర్లు వ్యాసంగల యాంటెన్నాకు సపోర్టింగ్ స్ట్రక్చర్‌కుగాను సివిల్ పనులు ఎర్పాటుచేసి మరియు నిర్మించుట. మరియు టెలిమెట్రీ-భవనంకు మార్పులు చేర్పులు చేసి, నిర్మించుటానికి సి.పి.డబ్ల్యు.డి.ఎం.ఇ.ఎస్. రైల్వేలు, రాష్ట్ర సివిలిజ్యుడిసరు చెందిన కాంట్రాక్టర్ల నుండి పిలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సుమారువిలువ రు. 8.82,000 మొత్తం పనిని ఐదు నెలలోగా పూర్తి చేయవలెను.

పనులు మరియు టెండరు డాక్యుమెంట్లకుగాను రు. 70 మరియు 7.5% వంతున ఎస్.టి. చెల్లించి, అగిన తరువాతికి చెందిన కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ గల్గి వున్నట్లు తెల్పు విధ్రువపత్రము దాఖలుపర్చి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగు డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, 524124 వారి నుండి 5-4-85 నుండి 15-4-85 వరకు ఎ పని రోజునైనా ఉ. 10 నుండి సా. 4గం. నుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పొందిగోరువారి పంపే అభ్యర్థనతో పాటు అకౌంట్స్ ఆఫీసర్ (II సి.ఇ.డి/శ్రీహరికోట పేర్న పొందిన మనియార్డర్లు గాని, డిమాండు డ్రాఫ్టు గాని ఇతపర్చారి, అయితే సోస్టల్ రవాణాలో యివి చేరకపోయినా/లేదా ఆలస్యంగా చేరిన ఈ డిపార్టుమెంటు కెట్టి బాధ్యత లేదు. టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే 17-4-85 నాడు మ. 3 గం॥ వరకు అందుకోబడి, సదరు టెండర్లు అదే రోజు మ. 3 గం. తర్వాత హాజరయిన టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. దరావత్తుసొమ్ము 17 640 రూలను టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా టెండరుతో పాటు పంపవలెను. లేని పక్షంలో టెండరు తిరస్కరించబడును.

davp 643(385)84

FORM II A

నోటీసు

శ్రీరాం ఫైబర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎక్స్‌ప్రెస్ బిల్డింగ్, 9-10 బహదూర్‌షా జఫర్‌మార్గ్ న్యూఢిల్లీ - 110002

ఇందు మూలముగా ప్రజలకు తెలియ చేయునదేమనగా శ్రీరాం ఫైబర్స్ లిమిటెడ్ ఒక క్రొత్త యాజమాన్య సంస్థ/యూనిట్/డివిజన్‌ను ఏర్పాటు చేయుటకుగాను అనుమతికై మొనాపలీస్ & రెస్ట్రిక్టివ్ ట్రేడ్ ప్రాక్టీసెస్ చట్టం 1969 లోని సెక్షన్ 22 లోని సబ్-సెక్షన్ (2) క్రింద కేంద్ర ప్రభుత్వములోని డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ అఫైర్స్, న్యూఢిల్లీకు దరఖాస్తు చేయదలచి వున్నది. ఉద్దేశించబడిన ఈ వ్యవహారం యొక్క సంక్షిప్త వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

1. దరఖాస్తు దాదుని పేరు: మరియు చిరునామా — శ్రీరాం ఫైబర్స్ లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ బిల్డింగ్ 9-10 బహదూర్ షాజఫర్ మార్గ్, న్యూఢిల్లీ - 110002

2. దరఖాస్తు చేయు సంస్థ యొక్క ఆర్థికస్వరూపం

	ఈక్విటీ రు.	ప్రిఫరెన్సు రు.
అథరైజుడు	25,00,00,000	2,50,00,000
ఇష్యూడ్	6,10,81,820	40,00,000
సబ్‌స్క్రైబ్డు	6,10,45,440	40,00,000

3. దరఖాస్తు చేయు సంస్థ యొక్క యాజమాన్యం వివరాలు (మేనేజింగ్ డైరెక్టర్లు/బోర్డు డైరెక్టర్లు మరియు మేనేజర్ ఎవరైన వుంటే వారితో సహా డైరెక్టర్ల పేర్లు తెలుపాలి) — శ్రీరాం ఫైబర్స్ లిమిటెడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే నిర్వహింపబడుతున్నది. వీరి పేర్లు ఈ దిగువ ఇవ్వబడినాయి. డా॥ భరత్‌రాం, చైర్మెన్ శ్రీ అరుణ్‌భరత్‌రాం, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బిక్కు రాం వైస్, డైరెక్టరు, శ్రీ జగన్నాథ్ డైరెక్టరు; శ్రీ వి. డి. పాలక్ డైరెక్టరు. శ్రీ డి. సి. కొఠారి, డైరెక్టరు, శ్రీ ఎం. వి. అరుణాచలం, డైరెక్టరు, శ్రీ పి. ఈశ్వరన్, డైరెక్టరు; శ్రీ ఆర్. కె. దారి (ICICI ప్రతిపాదితులు) డైరెక్టరు; శ్రీ కె. ఎస్. ఆళ్వరస్వామి (UTI ప్రతిపాదితులు) డైరెక్టరు.

4. ఈ ప్రతిపాదన క్రొత్తగా యాజమాన్య సంస్థ లేదా క్రొత్త(యూనిట్/డివిజన్ ఏర్పాటుకు సంబంధించి వున్నదా. — విదేశీ భాగస్వామ్య సంస్థతో (foreign collaborator) అయితే ఒప్పందాన్ని బట్టి ఈ ప్రాజెక్టు ఒక డివిజన్‌గాను లేదా ఒక క్రొత్త యాజమాన్య సంస్థగాను నిర్వహింపబడుతుంది.

5. క్రొత్త యాజమాన్య సంస్థ/యూనిట్/డివిజన్ నెలకొల్పు ప్రదేశం. — ఉద్దేశించబడిన యాజమాన్య సంస్థ ఉత్తర ప్రదేశ్‌లోగాని లేదా గుజరాత్‌లోగాని లేదా ఆంధ్రప్రదేశ్‌లోగాని నెలకొల్పబడును.

6. ప్రతిపాదించ బడిన యాజమాన్య సంస్థ యొక్క మూలధనస్వరూపం. — వర్తించదు.

7 ఒకవేళ ఈ ప్రతిపాదన ఏదేని సామగ్రి / వస్తువుల ఉత్పత్తి, స్టోరేజి, సప్లయి, ఎంక్వయిరీ మార్కెటింగ్ లేదా కంట్రోల్ గురించి వున్నదా తెలుపుము:

i) సామగ్రి/వస్తువుల పేర్లు: — ఇంటర్వల్ కంబ్యూషన్ ఇంజిన్స్‌కు అవుట్‌బోర్డ్ మోటార్లు మరియు వాటి విడిభాగాలతో సహా ఉత్పత్తిచేయుట మరియు/లేదా సంపాదించేయుట సం. దానికి ముప్పై వేల నగదు.

ii) ఉద్దేశించబడిన వైపు: స్పేస్ కెపాసిటీ. — వర్తించదు.

iii) అంచనా వేయబడిన: సుమారు ఇరవైఐదు కోట్లు రూపాయలు, వార్షిక టర్నోవర్.

8. ఈ ప్రతిపాదన ఒకవేళ: పర్మిట్ ఏర్పాటుకు సంబంధించి వున్నట్లో దాని కార్యకలాపాలు ఏమేరకు పుంటాయో వివరము, అదాయం, టర్నోవర్ వగైరాల వంటి మామూలు అంచనా విధానంలో తెలియజేయండి.

9 ప్రాజెక్టు అర్థ: — సుమారు పదిహేనుకోట్ల రూపాయలు.

10. ఆర్థిక సహాయం పొందు విధానం. ప్రతి ఆదాయం(source)నుండి పొందిదలచు మొత్తం వివరాలు తెలియజేయాలి. — ఈ ప్రాజెక్టుకు కొంత భాగం అంతర్గత వనరుల ద్వారాను మరియు/లేదా క్రొత్తగా ఈక్విటీ/డిబెంచర్లు జారీచేయుటంద్వారా ఆర్థికసహాయం కల్పించబడుతుంది. మిగతాది ఆర్థిక సంస్థలు షెడ్యూల్డ్ బ్యాంకులు వగైరాల నుండి పొందిన టర్మ్ లోన్ అప్పులద్వారా సహాయం కల్పించబడుతుంది. ఆర్థిక సహాయం కాలూకు విధానం ఆర్థిక సంస్థలతో సంప్రదించిన పిదప ఖరారు చేయబడుతుంది.

ఈ విషయంలో ఆసక్తిగల ఏ వ్యక్తియైనను తమ విజ్ఞప్తులను (representation) కాపీ డూప్లికేటులో సెక్రటరీ డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ వారికి ఈ నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 14 రోజులలోగా ఈ ప్రతిపాదన పైన అభిప్రాయాలు మరియు ఇందులో తనకుగల ఆసక్తి స్వభావాలను తెలియచేస్తూ పంపుకోవచ్చును.

పర్ శ్రీరాం ఫైబర్స్ లిమిటెడ్
(సం) ఎస్ ఆర్. తిలవల్లి
సెక్రటరీ

తేది: 1.85 మార్చి 15

ఆంధ్ర చిత్ర వారపత్రిక

22-28 మార్చి 85 సంచిక

ముఖ చిత్రం: నటి ఊర్వశి

★ కథలు:

దింపలేని బరువు
చలి
ఎదురు చూడని దేవుడు

★ సీరియల్స్:

ప్రేమించవే మనసా
మౌనవిపంచి
పడమట సంధ్యారాగం (ప్రారంభం)

★ శీర్షికలు:

ఆశాజనకంగా వుండే పరిజ్ఞానం, ప్రముఖ నేత్ర వైద్యుడు డా. శివారెడ్డి, పాలాపని డైరీ, సినిమా విశేషాలు, కార్టూన్ సలహాలు మొ.....

శ్రీ శృంగేరీ శారదాపీఠ ఉత్తరాధికారి శ్రీ భారతీతీర్థ స్వామివారి 35వ వర్ధంతి

శ్రీ ఆదిశంకరులు భారతావనిలో స్థాపించిన చతురామ్నాయ పీఠములలో - యజుర్వేద పంథాకు దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠము అతిప్రాచీనము. ఇచ్చట భగవత్పాదులు విశేషకాలము గడిపిరి. ఇంతియేకాదు. శృంగేరీ రామాయణములోని యువ్యశృంగునిది. వారి జనకులు విభాండక మహర్షి. అయన ఆశ్రమమే శృంగేరీలోని మహాబలేశ్వర దేవాలయ ప్రదేశము. ఈ తీరున శృంగేరి మహామహిమాన్వితమైన పుణ్యభూమి.

శృంగేరి శారదాపీఠమునాటి నుంచి అవిచ్ఛిన్నముగా, పరంపర పీఠాధిపతులతో ధర్మప్రచారము చేయుచున్నది. ఈ పీఠ ప్రస్తుత 35వ అధిపతులు శ్రీమదభినవ

శ్రీ భారతీ స్వామివారి

35వ వర్ధంతి (27.3.85)

నుంచే వేదశాస్త్రాధ్యయనము ఆరంభించి, మధించి పాండిత్యపడులైరి. వేదాధ్యయనము చేసి పరీక్షలలో ఉత్తీర్ణులైరి. పాఠశాలలో చదివి ఆంగ్లభాషను చదువుకొనిరి. గీర్వాణాంధ్రాంగ్ల భాషలలో దిట్టలైరి.

శ్రీ సీతారామాంజనేయులు శ్రీ పీఠాధిపతుల సన్నిధిలో శాస్త్రవిద్యలు ప్రారంభించుటలో, మహోజ్జ్వల తేజోవ్యక్తుగల ఏకసంతాగ్రాహియైన అతని మేధాశక్తిని గుర్తించిన పీఠాధిపతులు. వేరొక గురువు కావలెనా, తాము స్వయముగా శాస్త్రములను బోధించుటలో, వేదవాక్య ప్రమాణులై, వ్యాయతర్క మీమాంసాది శాస్త్రములలో పారంగతులైరి. సంస్కృతాంధ్రాంగ్లభాషలతో పాటు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో పాండిత్యమును గడించి వక్తలైరి. శ్రీ శారదాదేవి పీఠమహిమ అట్టిది. శిష్యునికి గురుభక్తి, గురువులకు శిష్యవాత్సల్యము అభివృద్ధి చెందుతున్నవి.

ఇంతలో శ్రీ పీఠాధిపతులవారికి రెండు శుభములనదగిన శ్రీ సుందర మహాపాత్రి - శ్రీ ఉపాధ్యాయుల పీఠ కార్యక్రమములో హస్తత్రుగా దివంగతులైరి. ఈ వార్త శృంగేరిలో విదారము కలిగించినది.

శ్రీ పీఠాధిపతులు శారదాలయమునకేగి విశేష కాలము ప్రార్థనలు వలిపిన మీదట-బయటకు వచ్చి - తమ ప్రియ శిష్యులైన శ్రీ సీతారామాంజనేయులును శ్రీ శారదా పీఠ ఉత్తరాధికారిగా ప్రకటించి - ఆశ్రమ స్వీకారమునకు - ఉత్తరాధికార అధిష్టతకు 1974 నవంబరు 11వ తేదీ శుభహూర్తముగా నిర్ణయించిరి. ఎవ్వరూహించని ఈ నిర్ణయ ప్రకటన ఎల్లరకు సంభ్రమాశ్చర్యములు కలిగించినది. అగ్రస్థుడు పీఠాధిపత్యము వహించనున్న అతని పూర్వాశ్రమ సుకృతము చెప్పతరమా? ఈ వార్త దేశ ప్రజలకు - ఆంధ్రులకు మరింత హర్షం కల్గించినది.

ఆశ్రమ స్వీకార - ఉత్తరాధిపత్య మహోత్సవములు సందర్శించుటకు దేశం నలుదిక్కుల నుంచి వేలాది భక్తులు శృంగేరి వచ్చిరి. శృంగేరిలోని నృసింహ వనప్రాంతమున - తుంగా తీరమున - పూర్వ సాంప్రదాయముగా 11-11-74న శ్రీ పీఠాధిపతులు - బాలునికి సన్యాసాశ్రమమిచ్చిరి- వేదవ్యాఖ్యాన సింహాసనాధిష్ట పట్టాభిషేకోత్సవము వేలాది ప్రజల సమక్షమున జరిగినది. శ్రీ పీఠాధిపతులు ఉత్తరాధికారికి శ్రీ భారతీ తీర్థ స్వామియను నామకరణముచేసి యోగపట్టాను అనుగ్రహించి ఆశీర్వదించిరి. శృంగేరి వెళ్ళి ఈ మహోత్సవములు దర్శించు భాగ్యము నాకు కలిగినది.

శ్రీ భారతీ తీర్థస్వామివారి గుడు భక్తి వర్ణింపనాతిది. వేదాన్త పరిభాషలో గుడ భక్తికి మించినదిలేదు, సర్వము గుర్వనుగ్రహమే. గురువులైన మహాసన్నిధానం వారితో శ్రీభారతీ తీర్థస్వామివారు భారత పర్యటనం పర్యటించి అనుభవము గడించినారు.

ప్రస్తుతం శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాస్వాముల వారు పీఠపరిపాలనావ్యవహారములు - సందర్శ కార్యక్రమములు శ్రీ భారతీ తీర్థస్వామివారిపై నుంచి - వైరాగ్య సంపన్నులై - శ్రీ భారతీ తీర్థ స్వామివారిని సర్వత్రవీక్షించుచూ-శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల సర్పించుచూ అనుష్ఠాన పరులై వుండున్నారు.

శ్రీ భారతీ తీర్థ స్వామివారి బాధ్యతలు ఇనుమడించినవి. పీఠ పాలనా వ్యవహారములు సరిదిద్దుతూ - దేశమున పర్యటించి ధర్మ బోధ చేయుచున్నారు.

— మల్లెల శ్రీరామమూర్తి

శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు;

శ్రీ భారతీ తీర్థస్వామివారు

విద్యాతీర్థ మహాస్వాములవారు బాల్యమున 1931లో సన్యసించి, వారి గురువులైన శ్రీ చంద్రశేఖర భారతీస్వామివారి వద్ద సర్వశాస్త్ర నిష్ణాతులై, 1954లో పీఠాధిపత్యమును స్వీకరించి వైదిక మతధర్మ బోధ చేయుచున్నారు. అదికంకరుల తర్వాత ఆసేతుహిమాచల పర్యంతం సేవాలు సహా పర్యటించి ధర్మప్రచార మొనర్చు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు శాంత మూర్తియైన దర్శన స్వరూపులు.

నంధరావుపేటకు చెందిన శ్రీ తంగిరాల సీతారామాంజనేయులు అనే వెళ్ళాది బ్రాహ్మణ యువకుడు (తండ్రి వెంకటేశ్వరావధాని, తల్లి అనంతలక్ష్మి, జననము 11-4-1951) గతమలో శ్రీ స్వామివారి ఆంధ్ర పర్యటనలో వారిని దర్శించిన కిక్కిరి బయలుదేరి ఉజ్జయినిలోనున్న మహా స్వాములవారిని దర్శించి (1966-జూన్) పిష్టాంగవధి బ్రహ్మవిద్యా విధిను ప్రసాదించమని అర్థించగా, లోగడ బాలుని శక్తిని గ్రహించిన శ్రీధరణులు అంగీకరించి శిష్యునిగా స్వీకరించి శృంగేరికి తీసుకువెళ్ళిరి. వారు సీతారామాంజనేయులతో పరిచయం బాగా ఉన్నది.

శ్రీ సీతారామాంజనేయులు విద్యార్థిదశ

శ్రీ శృంగేరీ పీఠాధిపతి శ్రీ భారతీ తీర్థ స్వామివారి 35వ వర్ధంతి

శ్రీ శృంగేరీ శారదాపీఠ ప్రస్తుత 35వ అధిపతులు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు. వారి గురువులైన శ్రీ చంద్రశేఖర భారతీస్వామివారి వద్ద సర్వశాస్త్ర నిష్ణాతులై, 1954లో పీఠాధిపత్యమును స్వీకరించి వైదిక మతధర్మ బోధ చేయుచున్నారు. అదికంకరుల తర్వాత ఆసేతుహిమాచల పర్యంతం సేవాలు సహా పర్యటించి ధర్మప్రచార మొనర్చు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు శాంత మూర్తియైన దర్శన స్వరూపులు.

పటిష్ట మౌతున్న ఇండో-జపాన్ మైత్రి

హైదరాబాద్, మార్చి 28:

భారత- జపానుదేశాలమధ్య స్నేహ సహకారాలు గాఢమవుతున్నాయని, జపాన్ ఎన్నో పారిశ్రామిక రంగాలలో భారత దేశానికి తోడ్పడుతోందని, బాట్-జపాన్ మైత్రీసంఘం కావిస్తున్న కృషిఅమోఘమైనదని జపాన్ రాయబారి శ్రీ టకుమీ హోసకి ఇక్కడ భారత్-జపాన్ మైత్రి సంఘం 1985 సంవత్సరానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నాడు. సెక్రటరీ జనరల్ డా. వి. కృష్ణరాజు స్వాగతం పలికారు. రాయబారికి కౌన్సిల్ జనరల్‌కు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చెన్నారెడ్డి మెమెంటోలు అందజేశారు. డా. ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. వైస్ ప్రసిడెంట్ శ్రీ టి. జి. వి. నాయుడు రాయబారిని గూర్చి పరిచయ వాక్యాలు పలికారు. విద్యుచ్ఛక్తి బోర్డ్ చైర్మన్ శ్రీ ఎన్. జాకారావు, డా. పి.ఎల్. సంజీవ రెడ్డి ప్రసంగించారు. అంతకుముందు శ్రీమతి బి. కస్తూరిబాయి కృష్ణంరాజు ప్రార్థన పాడారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కె. జి. కె. మూర్తి వందన సమర్పణ చేశారు.

దక్షిణాఫ్రికాలో నల్లజాతి పౌరుల అరెస్టులు

కేప్‌టౌన్, మార్చి 28

గత వారం దక్షిణాఫ్రికా పోలీసులు 19 మంది నల్లజాతి వారిని కాల్చి చంపిన సంఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్న సందర్భంగా సంగళవారంనాడు పోలీసులు 239మందిని అరెస్టు చేశారు. ఇందులో జాతి వివక్షత వ్యతిరేకోద్యమనాయకులుకూడా వున్నారు.

బంగా పట్టణంలో గత వారం పోలీసులు 19 మందిని చంపారు. అప్పటి నుంచి బంగాలోనూ, చుట్టు ప్రక్కల పట్టణాలలోనూ అల్లర్లకు పాల్పడిన ప్రజలపై పోలీసు కాల్పుల్లో మరో 12 మంది చనిపోయారు.

గ్రామాధికారుల వ్యవస రద్దు ఆర్డినెన్సు సక్రమమే: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, మార్చి 28:

ఒక బిల్లును ఆమోదించడంలో శాసన సభ ఉద్దేశాలేమిటో పరిశీలించే అధికారం కోర్టులకు లేదని, శాసనసభ తన విశిష్ట అధికారాన్ని సక్రమంగా ఉపయోగించుకుని ఉంటుందనే భావించాలని సుప్రీం కోర్టు తెల్పింది.

శాసనసభ ఒక శాసనాన్ని ఆమోదించే ముందు దానిలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిందా లేదా అనే విషయాన్నికూడా కోర్టులు పరీక్ష చేయలేవని సుప్రీంకోర్టు తెలిపింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పై. వి. చంద్రచూడ్ అధ్యక్షులుగావున్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగధర్మాసనం 1984 జనవరి 6 న ఆంధ్రప్రదేశ్ గవర్నరు జారీచేసిన పార్ట్ పైం గ్రామాధికారుల పదవుల రద్దు ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధత చెల్లుతుందనీ చెబుతూ ఈ వ్యాఖ్యానాలు చేసింది.

ఒక శాసనం రాజ్యాంగ హద్దులను మీరినప్పుడు దానిని రాజ్యాంగ విరుద్ధంగా కోర్టులు ప్రకటించవచ్చునని, కాని శాసన సభ తన అధికారాన్ని వినియోగించుకున్నప్పుడు అది ఉచితమా, కాదా అని దర్యాప్తుచేసే అధికారం కోర్టులకు లేదని ఈ ధర్మాసనం పేర్కొన్నది.

ఈ ఆర్డినెన్స్ వల్ల 80 వేల పైచిలుకు గ్రామాధికారులు తమ పదవులను కోల్పోయారు.

అయితే శాసనసభ కల్పితనకు ఆమోదించే అధికారం లేని చట్టాన్ని, రాజ్యాంగంలోని అంశాలకు విరుద్ధంగా ఉన్న చట్టాన్ని చేస్తే అది కొరగాకుండపోతుందని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

ఆరణ్యాల తొలి జన్మస్థానం ఎక్కడ?

సముద్రాల ఒడుల అగ్ని పర్వతాలున్న దీవులు అత్యంత సారవంతమైన నేలలున్న ఈ దీవులే ఈనాటి అరణ్యాల తొట్టెలని పుట్టుకస్థలం అని భూపాలపై అవశేష రూపాల శాస్త్రం సోసియటీ వివరులు భావిస్తున్నారు. వీరు అగ్ని పర్వతాలు చిమ్మిన దూళి కలిసిన అచోటికి, సముద్రాలలోని మొక్కలు గట్టి నేలమీదకు చేరి నెమ్మదిగా పేళ్లగా, బోదెగా, వృక్షజాలంగా పరిణామం చెంది వుంటాయి. ఇందుకు 25 కోట్ల నుంచి 30 కోట్ల సంవత్సరాలు పట్టి వుంటుంది. భూమి భూగర్భ చరిత్రలో 35 కోట్ల నుంచి 40 కోట్ల సంవత్సరాలకు పూర్వకాలంలో ఈ పరిణామం సంభవించి ఉంటుంది.

లెవిస్‌గ్రాంలో ఇటీవల జరిగిన భూగర్భ పొరలపై అవశేషరూపాల శాస్త్ర అధిక యూనియన్ సొసైటీ సమావేశంలో ఈ విషయమై అనేక క్షితిజములను సమర్పించారు. దక్షిణ ఉత్తరాయన్‌లోని రోనెట్ బొగ్గులోయ ప్రాంతంలో చెట్టుమొదలుకు సంబంధించిన అతి ప్రాచీన అవశేషాలు లభ్యమైనాయి. ఇది అతి ప్రాచీనకాలంలో మహాసముద్రం మధ్యలో అగ్ని పర్వతాలుండిన ద్వీప సముదాయ ప్రాంతం.

భూగోళం వాతావరణాన్ని ప్రాణవాయువుతో సుసంపన్నం చేసిన జీవ పదార్థం అతి విస్తృత పరిమాణాలలో సంభవయం పొందిన జీవ మహా పరిణామాలకి యిది విజయమైన ప్రాతిపదిక అని ప్రాచీన అరణ్యాల అధ్యయనం వల్ల తేలింది.

పింఛన్‌శాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 28:

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్‌కు సంబంధించిన అన్ని పథకాలను సక్రమంగా అమలు జరిగేట్లు చూచేందుకు పింఛన్, పింఛన్‌దారుల సంక్షేమ శాఖ ఒక దానిని కేంద్రం ఏర్పాటు చేసింది.

స్వాతంత్ర్య యోధుల పింఛన్‌లతోసహా పింఛన్‌ల నిధి ధనలను, వాటికి సంబంధించిన ఇతర విషయాలను, కుటుంబ పింఛన్‌ల అమలు గురించి పరిశీలించడమేగాక, ఈ శాఖ పింఛన్‌దారులకు కల్పించవలసిన కొత్త సౌకర్యాలు, లాభాలు, రాయితీల గురించి కూడా ఈ శాఖ ఆలోచిస్తుంది.

ఈ శాఖను ఏర్పాటు చేయడంతో దేశవ్యాప్తంగా పింఛన్‌దారుల కష్టనష్టాలను పరిష్కరించేందుకు చర్యలుతీసుకోగలదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఇచ్చిన హామీని నిలుపుకున్నట్లు అయింది.

టీవీలో ఈరాజు

12.45కి, తిరిగి 4 గంటలకి ఉన్నత విద్య, వార్తలు, 6-45 వార్తలు, పరిసాంగికి అదనపు పనిముట్లు, శ్రీ పి. విశ్రూపతి రావు బాసపదసంగీతం, పరికట్టునిపేధరం-నాటిక, సృజ్యాం, చిత్రహార్. ఎతోహై ఖుందిగి. జాతీయ కార్యక్రమం.

విద్యుత్ సక్రమ పంపిణీ అవసరం: రాజీవ్

న్యూఢిల్లీ, మార్చి 28:

విద్యుత్‌ను సక్రమంగా పంపిణీ చేయవలసిన అవసరము వుందిగాని విద్యుత్ వనర్లను కాదని ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కల్పించుకుని మాట్లాడుతూ, ఈ విషయంలో శ్రీ జైపాల్ రెడ్డితో ప్రధాని ఏకీభవించారు. దేశంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సమతూకంలో జరగాలని అణు విద్యుత్ కేంద్రాల రాజకీయ పంపిణీకాదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు. కొన్ని ప్రాంతాలలో బొగ్గులభిస్తున్నది, మరికొన్ని ప్రాంతాలలో నీటి వనర్లు వున్నాయి.

ఈ అన్ని వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని మొత్త విద్యుత్ ఉత్పత్తిని పూరించాలి. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీలు కూడా సమతూకంలో జరగాలని ప్రధాని అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిపనులో అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిమాండ్ గురించి శ్రీ జైపాల్ రెడ్డి ప్రస్తావించారు. అణు విద్యుత్‌ను పంచుకోవడానికి ప్రభుత్వం తగు సూత్రాన్ని రూపొందిస్తుందా అని ఆయన అడిగారు.

అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేసే సంఘం వస్తువుల రవాణా, విద్యుత్ ప్రసారాలపై మున్ముగు వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకొని స్థల నిర్ణయం చేస్తుందని ప్రధాని ప్రశ్నోపనిషత్ కె. కె. తివారీ ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

బీహారులో అణు విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని సభ్యుడు చేసిన అభ్యర్థనను సంఘం సానుభూతితో పరిశీలించగలదన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. బీహారులో అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు వలసిన సౌకర్యం వున్నట్లుగా ఉన్నదని, అదిగాక ఆ రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నదని అయన తెల్పారు.

రాష్ట్రంలో కార్మికులకు ఐ. ఎస్. ఓ. వైద్యసహాయ ప్రాజెక్టు అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28:

భారతదేశంలో కార్మిక సంక్షేమం కోసం మంజూరైన కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ.) వైద్య సహాయక ప్రాజెక్టు అమలుకు ఆంధ్రప్రదేశ్ ఎంపిక చేయబడినదని, త్వరలోనే ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తుందని రాష్ట్ర లేబర్ కమిషనరు శ్రీ ఆర్. పార్థసారథి వెల్లడించారు.

మంగళవారం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఎటా రు. 10 కోట్ల వరకు ఈ ప్రాజెక్టు పైన ఖర్చు పెట్టబడుతుందని కార్మికుల కుటుంబ సంక్షేమం, కుటుంబ నియంత్రణ మున్నగు కార్యక్రమాలు అమలు జరిగేందుకు ప్రత్యేకంగా వైద్య బృందం ఇంకా సాధన సంపత్తి సమకూడుతాయని అయన చెప్పారు.

కార్మికుల సమగ్ర సంక్షేమం లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో కార్మిక చట్టాలకి పెక్కు సవరణలు తీసుకుని రానున్నట్లు అయన చెప్పారు.

బస్తీ లక్షల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుకాణాలు, సంస్థల చట్టాన్ని సవరించనున్నామని, కనీస వేతనాల నియామకపు అధికారులు, పని వేళలు, వారాంతపు సెలవుల సక్రమంగా అమలు జరపని వారికి శిక్ష విధించే ఏర్పాటు కూడా కొత్త చట్టాలలో ఉంటుందని అయన తెల్పారు

బోనస్, గ్రాట్యుటీ మొదలయిన వాటిని అమలు జరిపేందుకు వీలుగా కనీసం 10 మంది కార్మికులున్న నిబంధన తొలగించబడుతుందని అయన తెలిపారు.

అట్లాగే 269 పని దినాలు అన్న నిర్వచనం కూడా తొలగించబడి కొద్దికాల పని జీవిస్తున్న వారికి కూడా అది అమలు చేయటం కోసం తగు మార్పులు తెస్తున్నట్లు అయన చెప్పారు.

ఒక సంస్థలో ఒకే యూనియన్ ప్రాతిపదికపై విద్ధ విద్ధ సంస్థలో రహస్యబాలట్ పద్ధతిలో ఎన్నికలు జరిపిస్తున్నట్లు అయన చెప్పారు. శ్రీ పార్థసారథి ఇక్కడ అనేక సంస్థలను తనిఖీచేసి అప్పటికప్పుడు అనేక కేసులు పరిష్కరించారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో ఎక్సరేపిల్మ్‌ల కొరత

(ఆంధ్ర పత్రిక విలేకరి)

హైదరాబాద్, మార్చి 28:

ఎక్సరే పిల్మ్‌ల కొరత తీవ్రరూపం దాల్చడంతో రాష్ట్రంలోని పలు "సర్కారీ దవాఖానా"లలో సగటు మానవుడికి పరిమైన వైద్య సహాయం లభించటం లేదు. అయినా ప్రభుత్వం మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోకుండా మౌనముద్రను దాల్చింది.

గత 1980 నుంచి రాష్ట్రంలోని సుమారు 350 పెద్దవిన్న ఆసుపత్రులలో ఎక్సరే పిల్మ్‌ల కొరత ఎక్కువయిపోయిందని అయా ఎక్సరే విభాగం సిబ్బంది మొరపెట్టుకుంటున్నా వైద్య ఆరోగ్యశాఖ ఎమాత్రం పట్టించుకోవటం లేదు. కాగా కొన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మాత్రం "ఎక్సరే పిల్మ్‌ల కొరత అనేదే లేదు. మాకు సరిపడినంత పిల్మ్‌లు సరఫరా అవుతున్నాయి." అని పేర్కొంటున్నారు. దీంతో ఎవరి మాటను నమ్మాలో అర్థం కాకుండా ఎగాదిగా శూన్యం వైపు చూస్తున్నారు రోగులు.

ఎమర్జెన్సీ కేసులయితేనే ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్సరేలు తీయటం జరుగుతోంది. ఇతరరోగులకుకూడా ఎక్సరే దీయాలనివచ్చిందని డాక్టర్లు రాసినా వరిలం లేకుండా పోతోంది. ప్రైవేట్ క్లినిక్‌లలో ఎక్సరే తీయించుకొస్తే వైద్యం చేస్తామని కొందరు రోగులకు డాక్టర్లు చెబుతున్నారు అక్కడ ఎక్సరే తీసేందుకు ఇచ్చు పెట్టెరూ. 60 లే చేతిలో వుంటే ఇంత దూరం రావలసిన అవ్వ మనకేం పట్టిందని బైటినుంచి వచ్చిన రోగులు ప్రశ్నిస్తున్నారు.

కొన్ని ఆసుపత్రులలో ఎమర్జెన్సీ కేసులకే కాకుండా "ఇహుమతి"గా డబ్బిచ్చిన మనుషులకు కూడా ఎక్సరేలు తీస్తున్నారు. ఇదే విషయాన్ని ఎవరయినా రోగి అడుగుతూ ఆ విభాగం సిబ్బందిని నిలదీస్తే "అది మాఇష్టం ఎవరితోనయినా చెప్పుకోండి" అని దబాయిస్తున్నారట. మరికొన్ని ఆసుపత్రులలో అయితే ఎమర్జెన్సీ కేసుల నారికి ఎక్సరేతీసి మిగిలిన వారిని వారంరోజుల తర్వాతో పదిరోజుల తర్వాతో రమ్మని చెపుతున్నట్లు అయా ఆసుపత్రుల అధికారులు పేర్కొన్నారు.

అసలు ఈ పిల్మ్‌ల కొరత ఏర్పడటానికి కారణం పిల్మ్‌లను తయారుచేసే కంపెనీ స్వార్థపరులై తరిగి అవలంబించటమే నని దీనికితోడు ప్రభుత్వం నిర్లక్ష్యం అవలంబించటమేనని ఎక్సరే విభాగంలో పనిచేసే సిబ్బంది ఆరోపిస్తున్నారు.

ప్రతినెల రాష్ట్రానికి సుమారు 800 ఎక్సరేపిల్మ్‌లు అవసరమైవుంటే ప్రస్తుతానికి కేవలం సుమారు రెండువేల పిల్మ్ ప్యాకెట్లు సరఫరా అవుతున్నట్లు తెలిసింది. వాళ్ళకో ప్యాకెట్లో యాభయిసీట్లు వుంటాయి ఈ ఎక్సరే పిల్మ్ 14 రకాల సైజులలో లభ్యమౌతుంది. కాగా రాష్ట్రానికి తగ్గినోయిన ఈ పిల్మ్‌లు కోటాలో నుంచి అధికభాగం ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్ళడంతో కొరత మరింత ఎక్కువయింది.

గతంలో స్థానిక ఉస్మానియా ఆసుపత్రిలో రోజుకు సుమారు 800 దాకా ఎక్సరేలు తీసేవారట. కొరత కారణంగా 75 కు లోపే తీస్తున్నారని తెలిసింది. అయితే ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ప్రస్తావించగా తమకు ఎలాటి ఎక్సరే పిల్మ్‌ల కొరతలేదనీ, పుష్కలంగా పిల్మ్‌లు అందుకున్నాయని చెప్పాడు. ఇదేవిధంగా గాంధీ ఆసుపత్రిలో కూడా రోజుకు 75.88 దాకా ఎక్సరేలు తీస్తున్నట్లు తెలిసింది.

ఆకర్షణీయమైన కానుకను ఉచితంగా పొందేందుకు త్వరపడండి!

సోనీ టు-ఇన్-వన్ జపాన్ మాడల్ టేప్ రికార్డర్ ట్రాన్సిస్టర్‌తో సహా 700 రూ. విలువైనది 175 రూపాయలకే మా నొలుసుకట్టు పథకం ద్వారా లభిస్తుంది.

మొదటి 101 అర్హులకు జపాన్ మాడల్ పార్సు కెమెరా ఉచితంగా లభిస్తుంది.

JAPAN AGENCY (APH)
Darya Ganj, P.B. 7001, New Delhi-110002

J/997 Tel.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

డిపార్టుమెంటల్ క్యాటరింగ్ యూనిట్ ద్వారా హైదరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద అమ్ముటకుగాను పేరు పొందిన బ్రాందుల అమ్మకమును 16-4-85 నుండి ప్రారంభించి ఒక సంవత్సర కాలం కమిషన్ పద్ధతిమీద నరపరా చేయుటకుగాను తయారుచేయబడ్డ వద్ద నుండి పిలువేసిన పెండ్లు డివిజనల్ రైల్వే మానేజర్ (కమర్షియల్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారిచే కోరబడుచున్నవి. ఒక సంవత్సరానికి కాంట్రాక్టు విలువ రు. 56000. డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లింపవలసిన ధరావత్తు సొమ్ము రు. 2000

(1) పెండరు పారాల వారికి అందు తేదీ: 9-4-1985నాడు మ. 1గం.లకు

(2) డివిజనల్ క్యాషియర్ (పే) ద. మ. రైల్వే సికింద్రాబాద్ వారికి ధరావత్తు సొమ్ము చెల్లింపవలసిన అందు తేదీ — 9-4-1985నాడు మ. 1గం.లకు

(3) పెండరు దాఖలు పర్చవలసిన 10-4-1985నాడు మ. 1 గం.కు అందు తేదీ:

(4) పెండర్లు తెరువబడు తేదీ మరియు సమయం 10-4-1985నాడు మ. 3-30గం.

పెండరు పారములను (బదరీ చేయబడవు మరియు వాటి ఖరీదు తిరిగి యివ్వబడదు) పెండరు పారము ఒకటికి ఖరీదు క్రింద రు. 10లను డివిజనల్ క్యాషియర్ (పే) ద. మ. రైల్వే సికింద్రాబాద్ వారికి చెల్లించి, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) /ద. మ. రైల్వే/ సికింద్రాబాద్-500371 వారి కార్యాలయం నుండి పొందవచ్చును. పెండరు పారములు పొందుటకుగాను డివిజనల్ క్యాషియర్ (పే). ద. మ. రైల్వే, సికింద్రాబాద్ వారిచే జారీచేయబడిన వగడు రసీదును దాఖలు పర్చవలెను.

వివరమైన సమాచారమును పెండరు పారములతోపాటు సరఫరా చేయబడు పెండరు డాక్యుమెంట్లలో చూడవచ్చును.

డివిజనల్ రైల్వే మానేజర్ (కమర్షియల్)

PUB 731/84-85 బి/జి సికింద్రాబాద్.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

తాడిపత్రి మునిసిపాలిటి

ఆర్. సి. నెం. 5973/84-ఇ1. తేదీ: 19-3-1985.

పెండరు నోటీసు

తాడిపత్రి మునిసిపాలిటిలో వివిధ పనులు చేయుటకుగాను కౌన్సిలర్లు మునిసిపల్ కమిషనరు గారిచేగాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగాని తాడిపత్రి మునిసిపాలిటి కార్యాలయ కాంట్రాక్టర్ల నుండి సీలు చేయబడిన పెండర్లు 9-4-1985 వ తేదీ మంగళవారం సాయంత్రం 4-00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన పెండరుదారులు లేక వారి అధికారము పొందిన ఏజెంట్ల సమక్షములో పెండర్లు తెరువబడును. తి. 4-4-1985 వ తేదీ గురువారం సాయంత్రం 4-00 గంటలలోపల పెద్యూలు జరీదు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి పెండరు పెద్యూలు పొందవలయును. పెండరు దిపాజిట్లు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి రశీదులు పొందుటకు అందు తేది 4-4-1985.

పెండరు పెద్యూలు రు. 10000/-లకు తక్కువ ఎస్టిమేటు పెద్యూలు జరీదు రు. 10-40 లు రు. 10000/- లంతకు పైబడి ఎస్టిమేటు పెద్యూలు జరీదు రు 20-40లు. ఒక లక్ష రూపాయలకు పైబడిన ఎస్టిమేటు పెద్యూలు జరీదు రు.25-40లు పెండరు దిపాజిట్టు 5% (ముందు 2½% అగ్రిమెంట్ తాటు 2½)

ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

1. పరివరాల అభివృద్ధి పథకము క్రింద రవి పెద్దు వెనుక తిక్కరాయప్ప మఠము ఎరియా, కాలూకా ఆఫీసు వెనుక ఎరియా, ఆర్. టి. సి. బస్టాండు ఎరియా మరియు మూలా కాంపౌండ్ వెనుక గల ఎరియాలలో రు. 8 90-600/-లకు సెంటర్‌రోడ్లు, కాలరోడ్లు, కాలువల తవ్వడ్డులు కట్టుట మొదలగు 9 పనులు చేయుటకు.

2. మునిసిపల్ ఎరియాలో రు. 3,66,050/-లకు రోడ్లు కాలువలు, తవ్వడ్డులు, కాంపౌండు గోడలు, కొళాయిలు మొదలగు 27 పనులు చేయుటకు.

3. పరివరాల అభివృద్ధి పథకము క్రింద రవిపెద్దు ఎరియా, కాలూకా ఆఫీసు వెనుక ఎరియా, ఆర్. టి. సి. బస్టాండు ఎరియా మరియు మూలా కాంపౌండు ఎరియాలకు రు. 61000/-ల విలువకు 4', 6", 40 వాట్ల ట్యూబ్‌లైట్ సిస్తుల్లు, క్లాంపులు, 4, 6, బ్రాకెట్లు, బోల్టులు, నట్టులతో సహా సరఫరా చేయుటకు.

4. పట్టణములో రు.24000/-ల విలువకు పోడియం వేదకు ల్యాంపు పీఠములు, బల్బులు, బోర్, కంటెస్టుకు మొదలగునవి సరఫరా చేయుటకు.

నోటు :- పనులు 3 మరియు 4 లకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారి అనుమతితో నడుపుతున్న చిన్నతరహా పరిశ్రమల వారి నుండి మాత్రమే టెండర్లు స్వీకరించబడును.

నిబంధనలు:-

1. టెండర్లు, బ్రాకెట్లు అంగీకరించబడవు.
2. కండిషనల్ టెండర్లు అంగీకరించబడవు.
3. దిపాజిట్టు కట్టక రసీదులను జతపరచని మీదట టెండర్లు తిరస్కరించబడును.
4. రేట్లు అంకెలలోను అక్షరములలోను తెలుపవలెను.
5. నిర్దిష్టమైన గడువులోపల అగ్రిమెంటు మీదకు మరి నెరవేర్చక పోయినయెడల మరి నిర్ణయపరచి టెండరు దిపాజిట్టు స్వాధీనము చేసుకొని పనిని కంట్రాక్టు వారికి తిరిగి టెండర్లు తెరువబడును.
6. ఎట్టి కారణములు చూపకనే ఏ టెండరును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు కంట్రాక్టు కమిటి మరియు కౌన్సిలు వారికి అధికారము కలదు.

(సం.) సి. శ్రీనివాసులు,
కమీషనరు.

తేనెటీగల రౌద్రానికి పౌర జీవనం స్తంభన

హైదరాబాద్, మార్చి 28: తేనెటీగల రౌద్రానికి ఇక్కడ మూడురోజుల క్రితం పౌరజ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. చైత్ర శు. సప్తమి : శుక్రవారం

1985 వ సం. మార్చి 29 : శుక్రవారం. శు. సప్తమి : వ. 9-20. అర్ధా : పూర్తి. వర్జ్యం : వ 2 09 మొదలు 3-50 వరకు

1985 వ సం. మార్చి 30 : శనివారం : శు. అష్టమి : వ. : 9-50. అర్ధా : వ. 6-32 వర్జ్యం : సా. 6-45 మొదలు. 8-23 వరకు.

ఒదులేయవి యొనరించిన నరవర యీ పియము తినమనంబునకిగుదా
వొదులకు నవి సేయకుసికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. చైత్ర శు సప్తమి : శుక్రవారం

గోర్బాచేవ్ ప్రయత్నాలు

రష్యాలో మూడు కమ్యూనిస్టు విప్లవం వచ్చి తరువాత చీనాలో వస్తే ఇప్పుడు చీనాలో వస్తున్న మార్పులలాంటివి రష్యాలో వస్తున్నాయనవచ్చు. కార్మికుల నియంతృత్వం ద్వారా కావలసిన అన్ని మార్పులూ సాధించవచ్చునని అన్నవారు ఇప్పుడు "వయి" న్నుంచి మాత్రమే కాకుండా "కింది" నుంచి కూడా ప్రయత్నం అవసరం అని అంటున్నారు. విపణి లేదా బజారు లేదా మార్కెట్ అనేది ఒకటి ఉంటే దానిలో గిరాకీ - సరఫరా "శక్తులు" బలంగా ఉంటాయని చీనా, రష్యాలలో కూడా అంగీకరించబడుతోంది. సోషలిజమ్ శక్తులతోబాటు వీటిని వాడుకుంటే ఉత్పత్తి, అభివృద్ధి మొదలయినవి మరింతగా సాధించవచ్చునని చీనాలోనూ, రష్యాలోనూ ఒప్పుకుంటున్నారన్న మాట. జోసెఫ్ స్టాలిన్ అస్తమయం అనంతరం రష్యాలో "సడలింపు ధోరణి" మొదలయినట్లు చెప్పబడుతూ ఉంటుంది. నికితా క్రుశ్చేవ్ ఒక ఉన్నత పార్టీ సమావేశంలో స్టాలిన్ హయాములో జరిగిన అత్యాచారాలని వివరించి బహిర్గతం చేయటం అప్పటినుంచి ప్రపంచంలోని వివిధ కమ్యూనిస్టు సంస్థలలో కొత్త ధోరణులు మొదలయ్యాయని కొందరి అభిప్రాయం. ఏది ఏమయితేనేమి జోసెఫ్ స్టాలిన్ అనంతరం రష్యాలో కమ్యూనిస్టు నాయకులు ముత్తమిమీద మరణంతో అవసరం లేకుండానే ఎన్నికకావటం ఒక విశేషమే అనాలి కి శే. మాలెంకోవ్, క్రుశ్చేవ్, బ్రెజ్నేవ్, అంద్రొపోవ్, చెర్నెంకోలు సహజంగానే తనువులు చాలించారు; ఒక్కొక్కరి వారసులూ పెద్ద సంచలనం లేకుండానే పదవిలోకి వచ్చారు. చరిత్రకారులు తరుచు గుర్తుచేసేట్లు రష్యా ఈ శతాబ్దం ప్రారంభంలోనే పారిశ్రామికంగా బాగా అభివృద్ధి అయిన దేశం. సుమారుగా ఏడు దశాబ్దాల తరువాత రష్యా ఒక పెద్ద సామ్రాజ్యాన్ని ఏర్పరచుకుని ఉంది, అమెరికా సంయుక్త రాష్ట్రాలతో కనీసం సమానమయిన బలంకల సాయుధరాజ్యంగా కొనసాగుతోంది. ఈ కాలంలో సోవియట్ యూనియన్‌లో అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించబడింది కాని అది జపాన్, పాశ్చాత్య దేశాలలో సాధించబడిన అభివృద్ధితో సమానంగా లేదని రష్యా నాయకులే అంగీకరిస్తారు. అమెరికాని అధిగమించటమే తమ లక్ష్యమని నికితా క్రుశ్చేవ్ అనేవారు. రష్యా కొత్త కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ గోర్బాచేవ్ తమ దేశంలో మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమయిన మార్పులని లేదా సంస్కరణలని తీసుకురావటానికి కృషి చెయ్యగలరని పాశ్చాత్య ప్రసార సాధనాలు తెలుపుతున్నాయి వీటికి రష్యాలో వెలువడే వార్తాంశాలే ఆధారంగా ఉంటున్నాయని అనుకోవచ్చు. మాస్కోలో జరిగిన చివరి రోజులలో చీనాలో ఆయన తీసుకురావటానికి ప్రయత్నించిన మార్పులు ఆ దేశాన్ని ఇంచుమించు తలకిందులు చేశాయని ఆయన వారిని లేస్పష్టంగా చెబుతున్నారు రష్యాలో 1917 పిదప ఇటువంటి పరిస్థితుల ఏర్పడలేదనే అనిపిస్తుంది అయితే శ్రీ గోర్బాచేవ్ కాని శ్రీ డెంగ్ కాని తమ దేశాలలో నెలకొన్న వ్యవస్థలని అమూలాగ్రంగా మార్చివేస్తాం కోవటం పొరపాటు అనిపించకుండా ఉండదు పాశ్చాత్య దేశాలలో కొన్ని శతాబ్దాలుగా ఏర్పడుతున్నవంటి పరిణామాలు భారతదేశంలో, జపాన్‌లో రాగలుగుతున్నాయి పశ్చిమాసియా దేశాలలో, ఆఫ్రికా దేశాలలో, దక్షిణ అమెరికా ఖండపు దేశాలలో రాలేకపోతున్నాయి. పెద్ద చారిత్రక సత్యాలని, గొప్ప సిద్ధాంతాలనీ కని పెట్టామనుకుని వాటి ద్వారా మాత్రమే మార్పులు తీసుకురావటానికి ప్రయత్నించేవారు విఫలులవుతారన్న వాదంలో నిజం ఉందనటానికి రష్యా చీనా దేశాల అధునిక చరిత్ర తోడ్పడుతుందనుకోవచ్చు. శ్రీ గోర్బాచేవ్ తమ దేశంలో వ్యక్తిస్వేచ్ఛని పెంపొందించగలిగితే అక్కడ జన సామాన్యానికి పనికివచ్చే ఉత్పత్తులు పెరగవచ్చు ఆయన అంతటితో ఆగకుండా నిరాయుధీకరణంగా పిలువబడే దాని కోసం మరింత కృషి చెయ్యగలరని ఆశించాలి అణ్వస్త్రాల వృద్ధి మానవజాతి ఉనికికే శ్రేయస్కరంగా ఉంటోంది.

కేంద్ర బడ్జెట్టు - ఒక పరిశీలన

శ్రీ విశ్వనాథ ప్రతాపసింగ్ ప్రవేశపెట్టిన 1985-86 కేంద్ర బడ్జెట్‌పై ఎలుగెత్తి వ్యాఖ్యానాలు వెలువడ్డాయి రూ. 8349 కోట్లలోటు చూపాడు. అయితే దీనివల్ల ద్రవ్యోల్బణంగానీ నోట్లముద్రణం గానీ పెరగదనీ, ధరలుకూడా అంతగా పెరగవనీ ఊరోసాయిచ్చాడు 1984-85వ సంవత్సరపు వార్షికబడ్జెట్టు రూ. 1773 కోట్లు లోటుతో ప్రవేశపెడితే, అది కాస్తా అవరణలో రూ 3985 కోట్లకెగబాకింది. ఈ దామాషా ఈ రెండు సంవత్సరాలలోనే లోటు దాదాపు పదివేలకోట్ల రూపాయలయ్యేట్లున్నది.

రాను, రాను విలువలు మారిపోతున్నాయి అలోచనలు కొత్తదారు తొక్కుతున్నాయి వెనకటిరోజుల్లో ఆర్థికమంత్రులు లోటుబడ్జెట్ అంటే భయపడేవారు. స్వతంత్ర భారతదేశపు మొదటి ఆర్థికశాఖామంత్రి శ్రీ ఆర్ కె షణ్ముగంశెట్టి రూ. 26.8 కోట్ల లోటుతో బడ్జెట్టుప్రవేశపెట్టాడు. దీనికి పరిణామంగా, చెట్టిపేరుతెచ్చుకుని కాదిపోకలు వచ్చిపడుతున్నా, అదాయాన్ని పెంచడం ద్వారానే వ్యయాన్ని తగ్గించుకొనడం ద్వారానే ఈ లోటును భర్తీచేయాలని తాత్రయపడ్డాడు. చివరికి లోటును కోటిరూపాయలకు లాక్కొచ్చాడు. ఆ తరాత వచ్చిన ఆర్థికమంత్రి శ్రీ చింతామణిరావు రూ 20కోట్లలోటు వారసత్వంగా వచ్చింది. అవాయన్న పన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులు పెంచడం పాధ్యంకాదని, పరోక్షపన్నుల ద్వారా రూ 45వేలకు లాక్కొచ్చాడు.

అప్పటి తరంలోని ఆర్థికమంత్రులు అణాలు, పైసలు లెక్కచేసుకొని ఆదాయవ్యయాల మధ్య అంతరాలు తగ్గించుకుంటూ సాగేవారు. ఈ పద్ధతికి శ్రీ చింతామణి దేశముఖ్ వచ్చేసరికి కొంత మారింది. ఆ రోజుల్లోనే లోటు మూడు, నాలుగొందల కోట్లరూపాయల కెగబ్రాకింది. ఆ తర్వాత మొరార్జీదేశాయి దీర్ఘకాలం ఆర్థికశాఖను నిర్వహించి ఎదిగిన వార్షికబడ్జెట్టును రూపొందించిన సుదీర్ఘ అనుభవం వున్నది. మొరార్జీలోటుదారీ ఆర్థికవిధానాన్ని కాదనకున్నా, అది ఎనాడూ రూ 320 కోట్లకు దాటలేదు.

ఇక జనతా హయాంలో ఆర్థికమంత్రిగామన్న హెచ్. యం. పటేల్ తొలిబడ్జెట్టులో రూ. 72 కోట్లు లోటుమాత్రమే చూపినా, రెండవసంవత్సరం రూ.1060 కోట్లలోటుతో బడ్జెట్టు ప్రవేశపెట్టాడు ఆ తర్వాత 1979 మార్చిలో చౌదరి చరణ్‌సింగ్ ప్రవేశపెట్టిన వార్షికబడ్జెట్టులో రూ. 1395 కోట్లలోటు తేలింది.

1980లో తిరిగి మేడమ్‌గాంధీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ లోటుదారీ ఆర్థికవిధానం వాలగు కాళ్ళపై స్వారీచెయ్యడం మొదలుపెట్టింది. కట్టాలు లేకుండా ఆర్. వెంకట్రామన్ రూ. 2700 కోట్ల లోటుచూపగా, ప్రణబ్‌ముఖర్జీగారు రూ. 1773 కోట్ల లోటు 1984-85 బడ్జెట్టులో చూపగా. అది చివరికి దాదాపు రెట్టింపుగుచేసి కోట్లరూపాయలకు కూర్చుంది.

అసలు ఈ లోటుదారీ ఆర్థికవిధానం అనేది మనకు తెలియకుండా మన జేబుకొట్టే, దొంగతనంవాడు దిజ్ఞకాజేయడంలాదొంగతనంరోజేఎన్న. పార్లమెంటు అనుమతిలేకుండా ఈ రకంగా జనంనుండి ఎరిగివాడు సొమ్ముకాజేయడం వల్ల దరలు పెరుగుతాయని వేరే చెప్పవలసిన అవసరం లేదు ఈ లోటును పూడ్చదానికున్న మార్గాలు మూడు-అదాయం పెంచడం-వ్యయం తగ్గించడం-ఈ రెండూ ఏవీ వారివల్ల అయ్యేపనిగాదు యింకమిగిలిందల్లా నాసిక్‌లో రూపాయి నోట్లు ముద్రకొట్టడం. ఎక్కువ చెయ్యడం. అందుకనే గత సంవత్సరం ఫిబ్రవరి 17 నాటికి దేశంలో రూ. 19.495 కోట్లు చెలామణీలో వుంటే. ఈ సంవత్సరం ఫిబ్రవరి 17నాటికి రూ 23 299 కోట్లున్నాయి. అంటేసుమారుగా గత సంవత్సరం చివరికిలోటు ఎంత శేరెందో అంత మేరకు. నాసిక్ ప్రెస్‌లో అదనపు పిప్పుపెట్టి అదికంగా రూపాయినోట్లు అచ్చువేయవలసి వచ్చిందనేది. విశ్వవిద్యాలయంలోని బులిటెన్ చెప్పకనే చెబుతున్నది.

గతం కన్నా, ఈ బడ్జెట్టులో ప్రణాళికా వ్యయం 23.6 శాతం పెరిగగా, ప్రణాళిక పెట్టుబడిలో పెరుగుదల కేవలం అదున్నర శాతానికి దేకింది కేంద్రదొరితనం వారి ప్రణాళికా పెట్టుబడి రూ. 18500 కోట్లు. గత సంవత్సరం కన్నా కేవలం రూ. 1149 కోట్లు. ఎక్కువ. అదే విధంగా 25 శాతం పెరుగుదల నూహించింది. పరోక్షంగా ఈ బడ్జెట్ దుబారాపెక్కువ మారిస్తున్నదనేది స్పష్టం

పెట్రోలు, డీజెల్, గ్యాస్ వంటి వాటిపై పెంచిన పన్నులు రూ. 1420 కోట్లు. రైల్వేబడ్జెట్టులో పెరిగిన పన్నులు దాదాపు రూ. 500 కోట్లు. ఈ మొత్తం, మళ్ళీ నిత్యావసరవస్తువుల, ధర వరలను కలితో పెంచిగా, ఊడుకొనవసిందంతో, కించిత్తుకూడానంటేహంలేదు రైల్వేల ప్రవాణార్థీల పెరుగుదలవల్ల అహారధాన్యాల రవాణా పెరిగినప్పుడు పైసలకన్నా పెరిగవి వెళ్ళవి తోడుకుతున్నాయి. దొంగతనంవాడు మరి పెట్రోలు డీజెల్ రేట్లు పెరుగుదల వల్ల మరో బదు పైసలు పెరగడా? ఆపైన వ్యాపారస్తులు. మధ్యదళారీ మరో బదుపైసలన్నా కలుపుకొనడా. దీన్ని అసరాగా తీసుకొని,

ప్రజానీకపు జీవితానికి అత్యంత కాఠిన్యకరమనే ప్రాధాన్యత మాత్రంపై ఆధారపడి దొరతనం వారు వ్యవహారం నెట్టుకొస్తున్నారు కార్పొరేట్ పన్నుపై సర్‌చార్జి మూడు సంవత్సరాల తర్వాత బడ్జెట్టులో రద్దుచేసే సంగతి చూస్తానని హామీయిచ్చారు అయితే ఈ సర్‌చార్జి అనేది 1971 లో పాకిస్థాన్‌తో వచ్చిన యుద్ధం సందర్భంగా ప్రవేశపెట్టారు అప్పటికి కాగానే రద్దు చేస్తానన్నారు అయితే దీనిద్వారా వస్తున్న కాలం గడిచిపోయినా, అనాటి యుద్ధం నేటిలో చిన్న సర్‌చార్జిని మూడేండ్ల తర్వాత తీసివేసే సంగతి చూస్తామనడం మన అజ్ఞానాన్ని, అవివేకాన్ని అవహేళన చేయడం. మాత్రమే

రాష్ట్రాలు చేపట్టే ప్రణాళికేతర సహాయం రూ. 513 కోట్ల నుండి రూ 1215 కోట్లకు పెరిగింది అయితే వ్యవసాయ యశ్వంతరావ్ బాబూరావ్ చవాన్ అధ్యక్షత లోనున్న ఎడమదిన అర్థిక సంఘం సిఫారసులకనుగుణంగా, ఈ పెరుగుదల తప్పనిసరి. రామన్న అర్థదిశ్చిద్రాలపాలు, పై సంఘంవారి మాత్రాలు ఎకాంగా వంపణీ జరిగవలసిందే. 1979 మార్చిలో చరణ్‌సింగ్ ప్రవేశపెట్టినబడ్జెట్టు నుండి ఎడవ అర్థికసంఘం వారి సిఫారసులు అనేవి లోకిబాయ్యాయి దాంతో రాష్ట్రాల వాటాకు కొత్తగా రూ. 1278 కోట్లు యివ్వవలసి వచ్చింది. అంతేగాక రాష్ట్రాల టర్నర్‌ద్రవ్యాలు అప్పులు తీర్చడానికి మరో రూ. 666 కోట్లు అదనంగా అందించవలసి వచ్చింది. ఆ రాదు ఎర్పడ్డుకొన్న పద్దతులకు విరుద్ధంగానే లోటుకి అలా చేయవలసి వచ్చింది. అన్నటి మంది, ఇప్పటి వరకూ ఎడవ ఆర్థిక సంఘం వారి సిఫారసుల నాధారం చేసుకొనే కేంద్రం, రాష్ట్రాలకు వాటా లందిస్తున్నది, కనుక ఈ లోటాయింపులు పెరగకుండా లెలువరిల చేయడం, పాధ్యంగాదు. దీనిలో కేంద్ర దొరతనం వారి ఉదారత కించిత్తుకూడా లేదు.

కిళ్ళీ, పోగాలు, కాగితం, సిమ్మెంటు, వాణిజ్య వాహనాలవంటి వాటిపై పడిన పన్నులు. యిచ్చిన రాయితీలు, పండేమి పత్రకాలకు పెరిగిన లోటాయింపులు వంటి వాటిని గూర్చిమనం చర్చించకొన వలసిన అవసరంలేదు. వాటిపైవివరమైన చర్చయిప్పటికే జరిగింది.

చివరిగా పరొక మాట చెప్పాలి. అవవాయితీగా వస్తున్న పక్కిలోగాక, ప్రైవేటు రంగానికి, పరిశ్రమలకి. పెట్టుబడులకు కొంత ప్రోత్సాహం కలిగించే ప్రయత్నం కొంతమేరకు ఈ బడ్జెట్టు కొంగిచూస్తున్నది. ఈ ప్రయత్నం కొంత మేరకు సత్ఫలితాలనే. దానన్న వార్షికబడ్జెట్లలో, ఆ దిశగా. ఆ వరవడిలో వ్యవహారాన్ని నడిపించడానికి ప్రోవతీస్తుంది లేదూ ఈ ప్రయత్నం విఫలమయితే మళ్ళీపాత గాడిలోనికి బండి పాగిపోతుందని చెప్పవచ్చు ఈ ప్రమాణం ఎంత నేది మళ్ళీ బడ్జెట్టు నాటికి తేలవలసిందే.

ఎకనామిక్ అండ్ పైన్సురీపెర్సిపెంటేవన్‌వాడు ఇటీవల ఒక ఎడిటోరియల్ జరిపాడు. మన ప్రణాళికలు అమలు జరపడంలో అసూహ్యమైన అలక్ష్యం జరగకుండా వున్నట్లయితే, మన జాతీయాదాయం ఒక అరవై వేల కోట్ల రూపాయలకు పెరిగేది, విదేశీ ఎగుమతులు రూ. 9600 కోట్లు కెదిగేవి. ఆహార ధాన్యాల ఉత్పత్తి 640 మిలియన్ టన్నులివ్వగలిగి దవి. 144 లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు లభ్యమయ్యేవని తలచారి అదాయం మూడు రెట్లవ్వవలసిందని ఆ ఎడిటోరియల్ పేర్కొనియ్యింది. ఇలా ఉక్కుకర్మాగారం కర్మాగారం అడుగుతున్న అసూహ్యమైన అలక్ష్యం, ఈ కోవకు చెందినదే. 1971లో వునాది రాయి వేసిన ఈ కర్మాగారం నిర్మాణం మొదలయినకు రూ. 2590 కోట్లు ఖర్చుపోతుందని అంచే. జరిగిన జాప్యం వల్ల యిప్పటికి ఎదివేల కోట్ల రూపాయలు యిక్కడ్డుంది. కర్మాగారంలో జరుగుతున్న ఒక్కోరోజు ఆ జాప్యానికి మూడు కోట్ల రూపాయల నిర్మాణవ్యయం పెరిగిపోతున్నది. అయినాగాని, ఈ వార్షికబడ్జెట్టులో కేటాయించింది కేవలం రూ. 215 కోట్లుమాత్రమే యిదివర్తమాన ఆర్థికసంవత్సరంలో కేటాయించిన దానికన్నా రూ. 190 కోట్లు తక్కువ. ఎలినవారి పద్ధతులలోపరంగా వుంటే వేసిన ప్రణాళికలు, పథకాలు ప్రయోరూపం ఎట్లాదాలు స్తాయో ఆ పైవారికే ఎరుక.

ఈ పరదులు మారాలి. మన రాష్ట్రానికి సంబంధించినదని గాదు దీన్ని వస్తాపించడం జాతి ఆర్థిక ప్రగతికి అవరోధం-రాడివ్‌గాంధీకి అలందిమైనమిత్రుడిగా ఎట్టంగట్టాడుజనం. దాన్ని అసరాగా తీసుకొని, దేశాన్ని ప్రగతి పథాననడిపించడానికి శ్రీకారం చుట్టారి అంటేగాను వెనుకటి పారిశ్రామిక విప్లవం బట్టు తప్పిన ప్రమాణికులమైన మనం. ఎలక్ట్రానిక్ విప్లవపు రెండవ బట్టునుకూడా తప్పిపోకూడదని హితవుపలికాలని విరిగేసరిపోదు. దానికి మనం చేపట్టవలసిన ఎద్దతు లేమిటి? దానికి పద్దేశించకొన వలసిన మార్గాలేమిటి? దీనికి దొరతనందాదు దిద్దరవలసిన పరదలు లేమిటి? దాని కొరకు ఎలినవారిపద్ద మన్న పథకాలేమిటి? వీటిని అమలు పరచడానికి ఎలినవాడు చేపట్టే చర్యలేమిటి? యివేమీలేకుండా, పెద్ద, పెద్ద బాగానాలతో కాలచెల్లబుచ్చితే మిగిలేది పటిమతమైన ప్రయోగం మాత్రమే. ఈ హడావుడి చూస్తుంటే వెనుకటికో కథగుర్తుకొస్తున్నది. అడవిలో ఒక సింహం నడిచి వెడుతున్నదట. ప్రక్కకొదిమీద చిన్న బిట్టెలుక పిరాంగా వున్నదట. సింహం, ఎలుక పిల్లని ఎలుకరి చి. కాస్తపిమదాయించి, పీవుమీద ఎక్కించుకొన్నదట. తాను చిన్న ప్రాణమవడంమూలాన, అంతా చులకనగా చూస్తున్నారని వాపోయిందట. చిట్టెలుక. "అలా ఎదుకుంటారీ? పీవుకూడాదర్జాగా బాలాగానే వుండమని" సహాయిచ్చిందట. మృగరాజు.

"సరే సలహా బాగానేవుందిగాని. నేను పీలాగా వుండిడం ఎట్లా?" అని సింహాన్ని ప్రశ్నించిందట. చిట్టెలుక "అదే ఆలోచిస్తున్నా. ఎట్లాగా అని" అన్నదట సింహరాజు. ఆ విధంగా నుండగూడదు ఎరినివారి ఆలోచనలు.

-డాక్టర్ యలమంచిలి శివాజీ

లేఖలు

ప్రార్థన

అయ్యా. ఆంధ్రప్రదేశ్‌కు ధాన్య కొరాగారమైన పశ్చిమ గోదావరిజిల్లా ముఖ్యము. గోదావరినది [పశ్చిమ డెల్టా] కాలువల నీరు ఎప్రియల్ 1 నుంచి జూన్ 15 వరకు కట్టివేయుటకు (సుమారు 75 రోజులు) ప్రభుత్వము నిర్ణయించినది. జిల్లా కలెక్టరువారు పేరు ప్రకటన చేసియున్నారు. ఇదే ఎర్రితి జరిగితే పశ్చిమగోదావరి జిల్లాలో పంటలోటలు. చెరుకులోటలు. తమలపాకుల లోటలు. కోబ్బరితోటలకలసిన రైతుకు కోట్లాది రూపాయలతో కూడిన నష్టమయిన నష్టమునకు కూడిన విషయం "దేశమునకు శ్రేయస్సు వెన్నెముక" అను అర్థోక్తి జరిగినదగును.

ముఖ్యంగా గ్రామంలోని పంటపీదు చెరువులు కాలువల ద్వారా నీరు నింపి ప్రజల కొరకు పశువుల కొరకు ఆ నీటిని వినియోగిస్తారు. (చెరువుల పరిమాణము 30 రోజులకు మాత్రమే) తదుపరి వేసవిలో పంటలేదు ఘోర అన్న ప్రమాదములు ఎదుర్కొనుటకు ప్రజలకు ముఖ్యంగా పేద అదుబాలలో కావలెను.

దయలో ఈ నిర్ణయమును (కాలువలు దాగుచేయుట అనే నెపముతో) గోదావరి పశ్చిమ డెల్టా మూసివేయు కాలపరిమితిని మే 1 నుండి జూన్ 15 వ తారీకు వరకు అనగా 46 రోజులు కాలువలు కట్టుటకు అజ్ఞలను జారీ చేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను.

ఈ వినయములు మానవతా దృక్పథముతో, ఇంకనిరంగు శాంతితో ఆలోచించి పరిశీలించి నిర్ణయం తమరువారలని ముఖ్యమంత్రిని నమ్రతతో కోరి ప్రార్థిస్తున్నాను.

పంటా సుబ్బారావు. పంటాపేరుపరం (ప గో).

ఉద్యోగములు - వ్రాతపరీక్షలు

అయ్యా నమస్కారములు- తెనాలి పట్టణాభివృద్ధి సంస్థలో ఖాళీ గావున్న (1) అసిస్టెంట్ ఆర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మన్ (2) సర్వేయరు (3) డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడ్-3 పదవులకు 9 3 85న వ్రాత పరీక్షను జరిపారి సదరు వ్రాత పరీక్షలో పై ఉద్యోగములన్నిటికి ఒకే ప్రశ్నాపత్రమును యిచ్చారి పై ఉద్యోగములకు కావలసిన విద్యార్హతలు ఒకటికాదు వాటి కర్హత్వర్హతలు ఒకటికాదు. వ్రాత పరీక్షలో ఒక ప్రశ్నపత్రమును ఆ పదవులకు కావలసిన అర్హతలమీదగాని, విద్యావిషయముల మీదగాని యివ్వకపోవడం ప్రశ్నలన్నియు ఇంజనీరింగ్ కాలేజ్ పరీక్షల నాణ్యతకు సంబంధించినవి (1) నీటిహరివంలోని దేవు పేరేమి? (2) ఎక్కువ ఆదాయము వచ్చు దేవుడు పేరేమి? (3) హిందూ పత్రిక సంపాదకుడి పేరేమి? (4) బెల్జియమ్ అధ్యక్షుడు ఎవ్వరు? (5) అష్టదిగ్గజములు ఎవరు? (6) రామాయణ గ్రంథకర్త ఎవరు? (7) పాండవుల మధ్యముని పేరేమి? ఇటువంటి 120 ప్రశ్నలు యివ్వబడినవి, దీనిభావ్తు దాదుకకు సమానా ప్రశ్న ఎక్కడుగాని సిలబసుగాని తెలియపర్చబడలేదు.

ఇటువంటి వ్రాత పరీక్షల వలన ప్రయోజనములేదు ప్రాథ పరీక్షల యందు విద్యార్థుల మీద ప్రశ్నలు అన్నవి పరిగా వుండవలయునని మనవి

ఎ. వి. సుబ్రహ్మణ్యం, అ పుల జగరాజు కృష్ణా ఎంటర్ ప్రైయిజెస్, విజయవాడ-3

పుట్టినతేదీ సమస్య

అయ్యా, మన ప్రభుత్వమువారు 6 వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షకు హాజరగు విద్యార్థుల పుట్టినతేదీ గురించి క్రిందటి సంవత్సరము వరకు ఎనిమిదిట్టుమీద పరీక్షకు హాజరు అగుటకు అనుమతించిరి. అట్టి పద్ధతిలోనే ఈ సంవత్సరము కూడా ప్రభుత్వమువారు అనుమతించగలందులకు ప్రార్థన.

కె. ఆర్. కె. కృష్ణ, లాల్‌బహదూర్ విద్యాలయం. మొవ్వ (కృష్ణా)

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

102 వ సర్గ

పాతోలితా బలవతా శక్తిర్హతేవ కృతస్వనా
నభః ప్రత్యాలయా మాన యుగాం తోల్కేవ సప్రభా 65

దానిని రాముడు అలవాటం. శరీర బలం సమ్మిళితం చేసి తీసి పైకెత్తాడు. ఆడించాడు ఇటూ అటూ దానిని ఆలంకరించిన గంటలు గణ గణమన్నాయి విసిరాడు మాటిగా. దానిలోంది వచ్చిన వెలుగు కోటి మెరుపులు ఒక్కమారు మెరిసినట్టయి ఆకాశానికి ప్రభ ఎత్తినట్టయింది

పాతితా రాక్షసేంద్రస్య తస్మిన్ శూలే వ పాత హ
విన్న శృంగ్యో మహాన్ శూలో విన పాత హతద్యుతిః 66

రామునిలా విసిరిన శక్తి వరావరి రావణుని శూలంమీద పడ్డది అంతే అలా పడీ పడిడముతో అంత దివ్య తేజస్సుగల శూలం టప్పున రెండు ముక్కలయింది. దాని వెలుగు చల్లబడిపోయింది.

సర్వి భేద తతో బాణైర్హయానస్య మహాబలః
రామః స్త్రీణతైః శీఘ్రో వేగైర్వ్యాక్రమ్య రావణైః 67

బాలాన్ని భేదించిన బదులాత రఘురాముడు వజ్ర సమానములూ, మహా వేగములూ, తీక్ష్ణములన్నూ అయిన బాణాలు ప్రయోగించి వాయు వేగముగల రావణుని గుర్రాలను హతమార్చాడు.

సర్వి భేదోద సీ తతో రావణం సత్రైః శరైః
రామః పరమాయత్తో బలవాన్ పత్రిణ నిర్మలైః 68

ఆ పదునైన క్రూరశరాలతో రావణుని గుండె రెండయ్యేట్టు కొట్టి మూడు బాణాలతో నాలుగు చీలేట్టు కొట్టాడు.

పతితైః శీర్ణైః సర్వాంగో గాత్ర ప్రస్రవ శోణితః
రాక్షసేంద్ర సమూహస్థ పుల్లా శోక ఇవాబభౌ 69

వ రామ బాణైర్ధ విధ గాత్రః
విశాలవక్షేంద్ర పతిత శార్దూల గాత్రః
జగామ భేదంద సమాజ మధ్యే
క్రోధంద గ్రహే సుర్యశం తదానీమ్ 70

అదే విధంగా రాముడు ప్రయోగించిన బాణాలకు రాక్షస రాజు శరీరం జల్లెడ లాగుబడిపోయింది. నెత్తురు ధారగా కారుతూంది. ఆపాదమస్తకం ఒత్తుగా కారుతున్న నెత్తురుతో పూచిన అశోకవృక్షం లాగు కనిపిస్తున్నాడు. ఒక ప్రక్క దాన ఇంకొక ప్రక్క కోపం. ఇంతవరకు ఎక్కడా ఎవరి చేతిలోనూ ఇలాటి దెబ్బతినలేదు అదిన్నీ తనవాళ్ళు చుట్టూ ఉంటూనే ఒక నరమాత్రుడు...ఎంత...అవమానం...ఆ దురవస్థలో కోపం మిటమిటాడం అలాటివాడికి సహజమే.

ఇది 102 - సర్గ

[సశేషం]

(గత సంచిక తరువాయి)

18 దామగాడు మనో వ్యాకులతతో బస చేరాడు అప్పటికే సమారాధన మొదలయ్యింది శెట్టిగారి ఆజ్ఞప్రకారం. ఆగుళ్లో అయా వర్ణాలకు చెందిన వారి ప్రత్యేకంగా భోజన సదుపాయాలు యేర్పాటు చేశారు ఊళ్ళోని బ్రాహ్మణులందరు పట్టు పంచెలు కట్టుకుని, కండువాలు కప్పుకొని. చేతి నిళ్ళచెంబులు పుచ్చుకొని. భోజనానికి బయలుదేరారు. అయా వర్ణములవారికి నిర్ణయింపబడిన పందిళ్ళలో అయా జాతులవారు వాడలారీ కూర్చున్నారు భోజన పదార్థాలు పడ్డలకు అడుగుతున్నాయి

బ్రాహ్మణులు కూర్చున్న పందిళ్లలో, బ్రాహ్మణులంతా దామగారి కోసం చూస్తున్నారు. ఎంతకూ రానందున. సోమశేఖరాన్ని దామగార్ని పిలుచుకు రమ్మని ఎంపారు

దామగాడు. అయన బసకు వెళ్ళేముందుగానే, సోమశేఖరం అయన బసకుచేరి, ఆయన కోసం కాపీడిస్తున్నాడు. చివాట్లుపెట్టి. దామగాడు బసకేరి, ఎవరికోసం వేచివున్న సోమశేఖరాన్ని దూసి. లేచి గాంభీర్యతను తెచ్చుకుని. నవ్వుతూ ఏమిటిలావచ్చావన్నాడు

"ఈ రోజు సమారాధనకు ఊళ్లోని బ్రాహ్మణులందరూ వచ్చి. పంక్తులోకి కూర్చున్నారు మీ రాక కోసం యెదురు చూస్తున్నాడు. మీరు వచ్చి. పట్టు వస్త్రాలు కట్టుకొని భోజనానికి దయచేయండి, అప్పుడే 12-45 గంటలయ్యింది. 12 గంటలకే భోజనాలు పెట్టాలని శెట్టిగారి ఆజ్ఞ ఇప్పటికే కొద్ది ఆలస్యమయ్యింది. రెండు! రెండు! ఇంకా నేనూ శెట్టిగారి వద్ద యేమి చేస్తున్నానంటే. ఏదో మిమ్మల్ని మనంగానే పక్కరించి వుంటానుకున్నాం! భోజనాలయాక పనిలాగూ మీ వెంట వచ్చేస్తాను. ఆ వివరాలు మీరు చక్కగా చెప్పండి. అనందంగా వింటాం.

దామగాడు తయారయ్యారని వీరిలో నుండి సోమశేఖరం గట్టిగా అన్నాడు అప్పటికే పట్టు వంచె కట్టుకొని. చెంబుచేత పట్టుకొని బయటకి వస్తూ "ఆ సమయిద్దామే సోమశేఖరం నడు బోదాం మన వాడు ఎదురుచూస్తూవుంటాడు!" అంటూ బస నుండి గుడికి బయలుదేరాడు దామగాడు.

వీరిద్దరూ రాగానే ఆ గుళ్లోని అన్ని పందిళ్ళలోను దైవ నామ స్మరణచేసి భోజనాలు ఒకేసారి మొదలుపెట్టాడు. అష్టాది వర్ణాలు ఒకేసారి భోజనానికి కూర్చునే యేర్పాటు చేయటం ఆ పూళ్ళోని అదాలగోపాలం శెట్టిగార్ని పేనోళ్ళ కొనియాడాడు.

పంక్తిన మొదలెట్టాక వడ్డించేవారు పంక్తుల్లో కూర్చున్న భక్తులకు చూపెడుతూ వారి వారికి కావలసినవి వడ్డిస్తూ అటు యిటు తిరగసాగారు, వారిక్కావలసిన పదార్థాలకోసం "ఎమండీ!" అని పంక్తిలోంచి. 'వెనక్కి' అని పిలిచి, వారిక్కావల్సినవి మళ్ళీ అడిగి వేసుకొని, భోజనం చేయసాగారు.

భోజనసంతర్పణం అందరూ హరిదాసు స్మరణచేసి, బయటకు వెళ్ళిపోయి చేతులు కడుక్కొని ఎవరిళ్ళకు వారు వెళ్ళిపోయారు. ఎవరి వారు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత దామగాడు, సోమశేఖరం దామగారి బసకు చేరారు. భోజన పదార్థాలు చాలా దిబ్బరంగా వుండిటంవల్ల ఎక్కువ తిని టక్కాయాసంతో మెల్లగా పడుకుని ఊపిరి తీస్తున్నారు.

"ఎమండీ దామగారూ! నన్ను పొమ్మని మిమ్మల్ని వుండమన్నారా శెట్టిగారు ఈవేళ ఉదయం నేను వచ్చేసిన దాలా సేపటికాగాని మీరు రాలేదు. అసలు ఏమయిందేమిటి? శెట్టిగారు మిమ్మల్ని ఎవన్నా ఘనంగా సన్మానించారా! రాత్రి మనం వేసుకున్నవికి వెళ్ళి లలుపు అట్టాంగాడా. వాని గురించి ఏమన్నా అన్నారా శెట్టిగారు! జరిగిన మర్యాదంగా వున్నారా!"

అంటూ బసచేరిన తర్వాత సోమశేఖరం దామగార్ని ఊపిరి సల

30న బందరులో చిత్రలేఖన అష్టావధానం

మచిలీపట్నం, మార్చి 28: అష్టావధాన గురించి అందరూ వినియే ఉందురు. ఈ అష్టావధానంలో అవధాని ఏకకాలమందు ఎనిమిది మంది పృచ్ఛకులను ఎదుర్కొని వారిచ్చిన సమస్యలను పూరించి శ్రోతలను రంజింపచేయును. ఇదే విధంగా చిత్రలేఖనంలో ఒకే సమయాన ఎనిమిది మంది పృచ్ఛకులకు వారు ఇచ్చిన సమస్యలకు సమాధానాలను సాంప్రదాయక చిత్రకళలో చిత్రములు గీసిచూపించుటయే చిత్రలేఖనంలో అష్టావధానం ఈ అష్టావధానమును ప్రప్రథమంగా వీక్షించు భాగ్యం మచిలీపట్టణ పురప్రజలకు ఈనెల 31న కలుగుతోంది. ఈ అవధానం చేయువారు ప్రముఖ చిత్రకారులు శ్రీ మామాడు రామకృష్ణరావు వీరు ఈ అష్టావధానం, గురించి తెలుపుతూ. భావకుడు మాధ్యులు కలవని, కళలకు ఎల్లలులేవని, ప్రపంచంలోని ప్రతి మానవుడు చిత్రలేఖనం ద్వారా మానసికోల్లాసం పొందగలరని, సంస్కృత వాఙ్మయము నుండి పుట్టిన తెలుగు అవధానం

ప్రభావం ఈ చిత్ర లేఖన అవధానానికి కారణభూతమైందని వివరించారు.

ఈ అవధానంలో పృచ్ఛకులు 8 మంది తమ తమ విభాగాలలో సమస్యలను పూరణ నిమిత్తం అవధానికిచూపించెదరు. పృచ్ఛకులు నిర్వహించు విభాగాలు,

1. సమస్యా పూరణం: పృచ్ఛకుడు ఇచ్చిన సమస్యను మనస్సులో పూరించి దానిని సాంప్రదాయక చిత్రకళలోచిత్రించి చూపుట.

2. దత్త చిత్రణ: పృచ్ఛకుడు తను ఇచ్చిన అసంపూర్ణ రేఖలను చెడగొట్టకుండా వాటిని ఆధారము చేసుకొని అవధాని పూర్తి చిత్రము గీయుట

3. వ్యస్త చిత్రణ: పృచ్ఛకుడు కొన్ని అట్ట ముక్కలను తన దగ్గర ఉంచుకొని ఒక భావాన్ని చిత్రరూపణ చేయవలసిందిగా కోరి తనదగ్గర ఉన్న అట్ట ముక్కలలో ఒకదానిని అవధానికి ఇచ్చును.

ఆ అట్టముక్కపై అవధాని చిత్రమును గీసిన తరువాత పృచ్ఛకుడు దానిని స్వీకరించి వేరొక అట్టముక్కను అవధానికి ఇచ్చును. ఈ విధంగా నాలుగు లేక అంతకన్నా ఎక్కువ అట్టముక్కలపై చిత్రీకరణ పూర్తి అయిన తరువాత ఆ అట్టముక్కలన్నిటిని ఒకచోట చేర్చినచో పృచ్ఛకుడు కోరిన భావము చిత్రరూపంలో ప్రత్యక్షమగును.

4. ప్రకృతి వర్ణన: పృచ్ఛకుడు కోరిన వర్ణనను అవధాని ప్రకృతి రూపములో వాటర్ కలర్స్‌లో చిత్రీకరించుట.

5. అశు చిత్రణ: పృచ్ఛకుడు అడిగిన వర్ణనను చిత్రరూపములో వెంటనే సమాధానము చెప్పుట. ఈ విభాగములో ఎన్ని ప్రశ్నలైనను వేయవచ్చును.

6. ఘంటానాదము: పృచ్ఛకుడు అవధాన సమయంలో ప్రయోగించిన గంటను అవధాని లెక్కించి అవధానము చివరలో చెప్పవలెను.

7. అంకెల ఫలితం: 4 నిలువు అడ్డు, 4 అడ్డం గళ్ళు, 16 గళ్ళుగల చదరములో అవధాని అంకెలను పూరించవలెను. ఆ చదరములో నిలువు గళ్ళను గాని, అడ్డ గళ్ళను గాని మూలలను గాని చూసినచో వచ్చు మొత్తం పృచ్ఛకుడు లోపల అవధానికి ఇచ్చిన మొత్తానకు సమానం కావలెను. ఈ విధంగా గళ్ళలోని అంకెలను ఒకేసారి పూరింపక అవధాని అంకెలను మనస్సులో గుణించుకుని పృచ్ఛకుడు కోరిన గడిలోని అంకెలను మాత్రము తెలుపుతూ అవధాన కాలమందు చదరములోని అంకెలను పూర్తి చేయవలెను. ఒకసారి ఉపయోగించిన అంకెలను తిరిగి ఉపయోగించరాదు.

8. అప్రస్తుత ప్రసంగం: ఇది కేవలం అవధాని మనస్సును మళ్ళించుటకు పృచ్ఛకుడు తనకు తోచిన ప్రశ్నలు చేసి అవధానిని తికమక పెట్టుటకు ప్రయత్నించుట.

ఈ నెల 31 ఆదివారం ఉదయం 8.30 గంటలకు బందరు కృష్ణరాయపుర మందిరం (టౌన్‌హాల్)లో మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ కాశీనాథుని పూర్ణచంద్రుడు అధ్యక్షతన ఈ అవధానం చిత్రకళా సదనపే ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ అవధానం పూర్తిచేయుటకు సుమారు 3 గంటల కాలం పట్టవచ్చును. ఈ అవధానంలో శ్రీ మానూరు రామప్రసాదరావుకు వారిగురువులయిన శ్రీ వేములకామేశ్వరరావు సహాయం చేయుదురు పృచ్ఛకులుగా ఈ క్రింది వారు వ్యవహరించెదరు.

పృచ్ఛకులు: శ్రీయుతులు పువ్వాడ తిక్కన సోమయాజి (సమస్యాపూరణ), అదేవల్లి లక్ష్మణస్వామి (దత్త చిత్రణ), వాడెళ్ళ పురుషోత్తమరావు (అశు చిత్రణ) భావరాజు నరసింహారావు (వ్యస్త చిత్రణ) డా. కొన్నలగడ్డ రామకృష్ణకవి (అంకెల ఫలకం) వేలూరు రామప్రసాద్ (అప్రస్తుత ప్రసంగం). కుమారి పంగళగిరి ప్రమీలాదేవి (ప్రకృతి వర్ణన), కుమారి వేలూరు కవిత (గంటానాదం). (వి)

ప్రేక్షకుల మైమరపించిన శోభానాయుడు నృత్యశోభ!

దేశ విదేశాలలో 2 వేలకు పైగా నాట్య ప్రదర్శనల ద్వారా కూచిపూడి నృత్యకళను విస్తృత ప్రచారంలోకి తెచ్చిన "నృత్య రూపదామణి". విశ్వవిఖ్యాత నర్తకీమణి కుమారి శోభానాయుడు మార్చి 20న గుంటూరులో సమర్పించిన నృత్యప్రదర్శన ప్రేక్షకులను మైమరపించింది. "కళాభారతి" ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన నృత్య కార్యక్రమంలో ఆమె రసజ్ఞులను సమ్మోహితులను కావించారు.

రూపలావణ్య శోభతోపాటు అభినయం అద్భుత పదవిన్యాసం తన అభరణాలుగా సంతరించుకొని, నృత్య రసతరంగిణిగా కన్నుల గుంటూరు పౌరులకు శ్రోతన ఉగాది సంరంభాన్ని రెండు రోజులముందే కావి తెచ్చారు.

తొలుత "పూర్వరంగం" అనే ప్రార్థనా గీతంలో కుమారి శోభానాయుడు నృత్య ప్రదర్శనను ప్రారంభించారు. "జయము జయము లలితకళామంత్రికి..." అంటూ నర్తకి అంగిక, వాచిక, సాత్వికాభినయాలను తనలో ఇముడ్చుకున్న నటరాజస్వామికి అంజలి అర్పించారు తరువాత కళామంత్రి అయిన సరస్వతికి కూచిపూడి నాట్యానికి మూల పురుషులైన సిద్ధేంద్రుల వారికి వివాహనమస్కరించారు. సంగీత ప్రియులకు సాహిత్య కోవిదులకు కళాప్రియులకు శుభం చేకూరాలని ప్రార్థించారు

"కృష్ణశబ్దము" నృత్యంలో 'జాన పద పక్షిక' అలంకరించుకొని, అనుక్షణం జాయకుని కొరకై ఎదురుచూసే నాయికగా ఆమె అద్భుతంగా అభినయించారు పూర్వకాలంలో దేవదాసీలు మహారాజుల సన్నిధిలో ఆయనను స్తుతిస్తూ స్వాగతం చేసేవారు. అయితే ఇక్కడ నాయకుడు వంశానికి వంద్రుడు వంటి వారైన శ్రీ కృష్ణుని సన్నిధిలో నృత్యం చేస్తూ, ఆయనను స్తుతించారు.

"సామిరారా యదువంశపు చంద్రరారా..." అంటూ శ్రీకృష్ణుడికి వందనగావిస్తూ, ఆకులు చుట్టి చిలకలందిస్తూ, పూలు కోసి మాలకట్టి వీగ్గుతో ఆయనను నిమిషించి మాటాడుతున్నట్లు కావిస్తూ కుమారి శోభానాయుడు మహోన్నతంగా అభినయ నృత్యం చేశారు. "రత్నాకరు నను గంభీరాకరతోటి మన్నదాకారి, నారీజనమానసచోరా, మేడు సమానధీర..." అంటూ పలురకాల విరుదులతో ఆయనను స్తుతిస్తూ, తన దరికి వచ్చే సమయమిదేనని మనస్సుతనకర్పించమని వేడుకొంటూ నృత్యం చేశారు

తమిళకవి శ్రీ వెంకట సుబ్బయ్య రచించిన "మదకర మణియచేల" కీర్తనలో శ్రీ కృష్ణుని అద్వితీయ సౌందర్య మహిమను కొనియాడుతూ అపేక్షప్రదర్శించి

అభినయం రసజ్ఞులను అకట్టుకుంది. శ్రీ కృష్ణుడు అద్వితీయ సౌందర్యవంతుడే కాదు. ఆర్తజన పరాయణుడు కూడా. దారిద్ర్యంతో అలమటిస్తున్న కుచేలుని ఆదరించిన తీరు ఆమె అద్భుతంగా అభినయించారు

శ్రీకృష్ణుని అద్వితీయ మహిమలను నవరసాల రూపంలో పింగళిరచించిన ముద్దుగారే యశోద..." అంటూ అన్నమయ్య సుకుమార కీర్తనలు ఆమె అభినయించారు. దర్శకుడు నారాయణ. అద్భుతం తరలెత్తినప్పుడు దుష్టశిక్షణం శిష్ట రక్షణకై భగవంతుని అవతారాలను తెలిపే "దశావతారములు" అనే భావగర్భంగా అభినయిస్తూ నృత్య చేశారు.

కుమారి శోభానాయుడు శిష్యురాలు కుమారి శ్రీలత ఈ సందర్భంగా ప్రదర్శించిన రెండు నృత్యములు సహితం ప్రేక్షకులను అకట్టుకొన్నాయి. సుప్రసిద్ధ కవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన విప్రనారాయణ ఆధారంగా దేవదాసి దేవదేవి శ్రీరంగంలో రంగనాథుని సన్నిధిలో చేసే నృత్యాన్ని కుమారి శ్రీలత ప్రదర్శించారు,

ఈ సందర్భంగా "కళాభారతి" సంస్థ కుమారి శోభనాయుడును "నృత్య రస తరంగిణి" బిరుదుతో సత్కరించారు

శ్రీ కె మోహన్ నట్టువాంగం, శ్రీమతి శీతామహాలక్ష్మి గాత్రం, శ్రీ ఏ.ఆర్.వి. కర్ణ మృదంగం, శ్రీ నాగార్జున వేణువు, శ్రీ సత్యనారాయణ వీణ, శ్రీ ఉమాశంకర్ వాయిలిన్‌లను సమకూర్చారు.

తొలుత కళాభారతి కార్యదర్శి శ్రీ హరి వారిచేత స్వాగతం పలికారు. అధ్యక్షులు శ్రీ జి.ఎస్.మూర్తి కార్యక్రమాలను సర్వహించారు. చివరలో కవీశ్వర్ దాసరి సూర్యనారాయణ వందనసమర్పణ చేసారు.

— చలసాని నరేంద్ర

చలపతి-గణపతి — కళాజ్యోతి



రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ద్రాదాపు 258 కోట్ల రూపాయల లోటుతో రూపొందించబడిన ఇట్టి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తెలియ జేస్తోంది. పన్నుల రూపేణా ఈ లోటును భర్తీ చేస్తారనేది జగమెరిగిన సత్యం. ఈ బడ్జెట్‌లో 100 కోట్ల రూపాయలు సబ్సిడీ చియ్యాం పథకానికి కేటాయించారు. ఒకవంక ప్రజలమీద పన్నుల భారం మోపుతూ వేరొకవంక యిటువంటి సబ్సిడీ పథకాన్ని మొదలు పెట్టడం "నంచిలాకిం చిల్లు కూడా దీనినట్లు' వుంటుంది దీనివల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం తక్కువ. చియ్యాంలోకు వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. చిన్న, సన్నకారు రైతులు తమ పొలంలో వందే ధాన్యాన్ని చియ్యాంగా మార్చుకుని విక్రయించుకొందుకు అనుమతి యివ్వాలి, దీనివల్ల అన్నివర్గాల ప్రజలకు చియ్యాం సరసమైన ధరలకు లభ్యమవుతూ యానడంలో ఎట్టి సందేహం లేదు. ఈ పదకానికి కేటాయించిన 100 కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి కొంతవరకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చు. లేదా అవసరమైనచోట్ల ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి తద్వారా అధికోత్పత్తి సాధించవచ్చు.

ఏ రాష్ట్రప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేటపుడు, అభివృద్ధి పథకాలకు సమాంతర లేకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకోవాలి. కల్లరికొట్టు అయినా, చిరుద్యోగ అయినా తమ ఆర్థిక పరిస్థితిని తరచు సమీక్షించుకోవడంలో తప్పులేదు. ఏ కారణంచేతనైనా లేనిమి యిటువంటి పథకాలను ఒకసారి ప్రవేశపెట్టిన తరువాత వాటిని ఉపసంహరించుకోవలన్నా. పటిష్టంగా అమలుపర్చాలన్నా చాలా శ్రమతో కూడిన పని. "ఏ పథకాలైనా ప్రజల జీవనప్రమాణం, వారి సంపాదనా శక్తి పెరుగుపడేవిగా వుండాలి."

ప్రజలమీద అధికభారం పడకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పటిష్టం చేసుకోవాలి. కేంద్రప్రభుత్వం ఒరిస్సా, అస్సాం, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు జనసరా ఉత్పత్తుల ఎగుమతి సుంకాలకు బదులు ప్రత్యేకంగా ఆర్థికసహాయం అందజేస్తోంది. మనరాష్ట్రంనుంచి కూడా విదేశాలకు సరుకు పోగాకు, ఇనుపఖనిజం, మాంగనీసు మొదలైనవి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అస్సాం, బీహార్ మొదలగు రాష్ట్రాలకు యిచ్చినట్లుగానే మన రాష్ట్రానికి కూడా ప్రత్యేక ఆర్థిక సహాయానికై కేంద్రాన్ని కోరవచ్చు. అదికార నియమనిబంధలలో వున్న కొన్ని లొపాలవల్ల కోట్లాది రూపాయలమేరకు సన్నులు ఎగవేత జరుగుతోంది. దీనికై ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం, పరిశ్రమలు విరివిగా స్థాపించడానికి వాణిజ్యవేత్తలకు ప్రోత్సాహమివ్వాలి. రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగు పడాలంటే పరిశ్రమలు తప్పనిసరిగా నెలకొల్పాలి.

ఆర్థిక విచారణా సంఘానికి మన రాష్ట్ర అవసరాలను సవివరంగా, సమర్థవంతంగా వివరించాలి. పన్నుల మొత్తంలో వసూలైన నికర ఆదాయంలో ఎక్కువ మొత్తం రాబట్టుకోవడానికి ప్రయత్నించాలి. 1969 లో పరిపాలనా సంస్కరణల అధ్యయనానికి నియమించిన కమిటీ సిఫారసులు అమలుపరచాలి. ఇవన్నీ సాధ్యమైనవి:

1] ఉత్పత్తిచేసే పథకాలకు, ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలి.

2] ప్రణాళికా నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య ఏ విధంగా పంపిణీచెయ్యాలి అనే విషయాన్ని ఆర్థిక విచారణా సంఘం నిర్ణయించాలి.

3] కేంద్ర రాష్ట్రాల మధ్య నిధులు పంచేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు యిచ్చే అదనపు కరువుభత్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

కేంద్ర ప్రభుత్వంతో స్నేహపూరితమైన వాతావరణంలో మెలగి మన రాష్ట్రానికి కావలసిన నిధులను, రాబట్టుకొనేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రభుత్వం కృషిచెయ్యడం ఎంతైనా అవసరం.

—కాకరపర్తి వెంకట నారాయణరావు

పెద్దాపురం తాలూకా ఉచిత న్యాయ సలహా సంఘం

పెద్దాపురం, మార్చి 28: అర్థికంగా వెనుకబడిన పేదవారందరికి మేలు చేయుటకే ఉచిత న్యాయ సలహా సంఘం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మున్సిఫ్ అపీలు అవరణలో జరిగిన సభలో జిల్లా ఉచిత న్యాయసలహా సంఘం అధ్యక్షులు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ రామలింగస్వామి తెలియజేశారు, అయిన సభకు అధ్యక్షత వహించారు. జిల్లా అనుబంధ సంస్థగా పెద్దాపురం తాలూకా సంఘం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దారిద్ర్యాత్మకమైన ఈ సలహాసంఘం ద్వారా పేదలకు అనేక రూపాలలో సహాయం అందజేయబడుతుందని చెప్పారు. అయితే నెలకు, 600లలోపు ఆదాయం వచ్చేవారు, పదివేల రూపాయలు ఆస్తిలోపు వున్నవారికి ఈ పథకం పాయం వర్తిస్తుందని ఆయన వివరించారు.

జిల్లా డాయింటు కలెక్టర్ శ్రీ వరం కివన్‌రావు ప్రసంగిస్తూ, పీఠాపురం చెల్లించుకోలేని పేదవారికి ఈ ఉచిత న్యాయ సలహా సంఘం ఎంతో సహకారాన్ని అందజేస్తుందని తెలిపారు.

జిల్లా పౌర సంబంధాధికారి శ్రీ ఎస్.వి. రమణమూర్తి జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ పోతుకూరి సూర్యనారాయణ ప్రసంగించారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ మువ్వల నరసింహారావు, దావలి కృష్ణారావు, ప్రధాన న్యాయవాది శ్రీ ఎ.వి. వీర్రాజు డాక్టర్ వి. సూర్యనారాయణమూర్తి, వి. శ్రీరామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. సభకు అన్ని వర్గాల ప్రజలు పలువురు హాజరయ్యారు. (క)

కవి సమ్మేళనం

పెద్దాపురం, మార్చి 28: నవతకు పర్యాయపదం "కవిత" అని ఇక్కడి జిల్లా ఉపగ్రంథాలయంలో జరిగిన కవి సమ్మేళన సభకు అధ్యక్షత వహిస్తూ, మధురకవి శ్రీ పంపన సూర్యనారాయణ అభిభాషించారు. తన మధురకంఠంతో ఆలపించిన పద్యాలు ప్రజల హృదయాలను హత్తుకున్నాయి.

ముఖ్య అతిథిగా డాక్టర్ వి. సూర్య నారాయణమూర్తి పాల్గొన్నారు.

కవులు సర్వశ్రీ మల్లాల, చెళ్ళపిళ్ళ, అల్లంరాజు, మధునాపంతుల, దొంకాడ ప్రభృతులు వారి వారి కవితలను వినిపించారు.

విజ్ఞాన సమితి ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి గోపాలరావు స్వాగతం పలికారు, లైబ్రేరియన్ శ్రీ భాస్కరిరాజు మంచి ఏర్పాట్లు కావించగా, చివరగా శ్రీ ఇసుకపల్లి విరిభద్రరావు (సంయుక్త కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. (క)

పోలియో శిబిరం

పెద్దాపురం, మార్చి 28: పోలియో రోగుల ఉపయోగార్థం ఫ్రీ పోలియో సర్జరీ శిబిరం ఇక్కడి అమెరికన్ హాస్పటల్‌లో స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యాన పోలియో స్పెషలిస్టు డాక్టర్ వ్యాఘ్రేశ్యాడు (పిఠాపురం) ప్రారంభించారు.

నాటి సభకు సుదా ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఈడుపుగంటి రాజారావు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పలు ప్రాంతాల నుండి సుమారు 600మంది రోగులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. డాక్టర్ వ్యాఘ్రేశ్యాడు ఇందులో 36మందికి మైనర్ ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమం మరియొక రోజుకూడా కొనసాగగలదని క్లబ్ అధ్యక్షులు శ్రీ అంబోలాల్ జైన్ తెలిపారు. [క]

మార్కాపురం కళాశాల వార్షికోత్సవం

మార్కాపురం, మార్చి 28: ఇక్కడి శ్రీవాసవికళాశాల 18వ వార్షికోత్సవాలు జరుపుకున్నారు. మొదటిరోజు కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ ఐ. సోమశేఖరశ్రేష్ఠి అధ్యక్షతన సభజరిగింది. రెండవరోజు స్థానిక సబార్డినేటుజడ్జి శ్రీ సి.హెచ్ పాండురావు అధ్యక్షతన జరిగినసభలో రేడియో కళాకారులు శ్రీ నండూరి సుబ్బారావు ఉపన్యసించారు.

మూడవరోజు కళాశాల కమిటి అధ్యక్షులు శ్రీ యక్కలి బాలరత్నం అధ్యక్షత వహించారు. నాగార్జున విశ్వవిద్యాలయ శాసన కళాధిపతులు ఆచార్య శ్రీ వి. పురుషోత్తం ఉపన్యసించారు.

బాలకళ వినోదకాండక పద్యరచనలలోను అంతర్జాతీయలో గెలుపొందిన వారికి, ప్రదర్శనశ్రేణిలో పరీక్షలలో నెగ్గినవారికి బహుమతి ప్రదాన అతిథి శ్రీ వి. నాగేశ్వరరావు సమాచరణం చేస్తారు. మూడు రోజుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. (క)

ఆలమూరు డ్రైను వద్ద రోడ్డుకి అడ్డకట్ట కటాలి

మాచేడు, మార్చి 28: ఆలమూరు డ్రైన్ వద్ద కొత్తగా వంతెన కట్టినదానిపై రోడ్డు వేస్తున్నారు. ఈ వంతెన కట్టుట ప్రారంభించి సుమారు 5 సంవత్సరాలు అయింది, ఆ రోడ్డుకి రెండు వైపులా అర్ అండ్ బి వారు అడ్డుగోడ కట్టిన వాహనాలకి సక్రమంగా ఉండేది. రోడ్డుకి యిరువైపులా కొత్తగా రోడ్డువేసినట్లు కనపడుతోంది. మధ్య రోడ్డుపై గుంట్లు ఉన్నాయి. ఇటీవల ఒక టాక్సీ ప్రమాదానికి గురయి డ్రైవరుకి, ప్రయాణీకులకి గాయాలు తగిలినట్లు తెలస్తోంది. (క)

దేవుడి పనిముట్లు

-నీలంరాజు లక్ష్మీప్రసాద్

అధ్యాత్మిక సాధన ప్రాముఖ్యం చేశారని సగర్వంగా చెప్పుకొనే కొందరు. మెట్టు మెట్టూ ఎగబ్రాకి ఎదో అత్యున్నతమైన శిఖరం మీద కూచోనున్నామని భ్రమిస్తుంటారు. ఇక్కడివల్ల వారికి తూకం పెరగాలని వైద్యులు సలహా ఇస్తే, అవీ తినీ తినీ పెరిగామో లేదోనని తరచూ వెయిట్ మెషీన్ మీద ఎక్కి పరీక్షించుకున్నట్లు. ఈ సాధకులు తమ అధ్యాత్మికత పెరిగిందో లేదో, తమ ముఖంలో జ్ఞానం ఉట్టిపడుతున్నదో లేదోనని ఆత్రంగా రోజూ అద్దంలో చూచుకుంటూ వుంటారు.

ఒకప్పుడు నారదుడంతటి మహామునికే తన విషయంలో తనకు సందేహముదయించింది అాను శ్రీ కృష్ణుడికి ఎంత కాలంగా శివ్యరికం చేసినప్పటికీ అధ్యాత్మికంగా పెరుగుతున్నట్లు లేదే అనిపిస్తుందేది. విడుత్సాహిగా కనిపిస్తున్న నారదుణ్ణి చూచి కృష్ణుడు "ఏమయింది నారదా?" అని అడిగాడు.

"ఏమీ కాలేదు కానీ మీతో వుంటానికి సరగసు" అన్నాడు.

"ఎందుకనో?"

"మీ వద్దకు వచ్చిన ప్రారంభంలో ఎలా వున్నానో ఇప్పటికి అలాగే వున్నాను."

"నాతో కలిసి తిరిగినందువల్ల నువ్వెంత దన్యుడివో నీకు తెలియదయ్యా నారదా!"

"నీవలా అనడం నీకు బాగానే వుంది కానీ నాగతేమిటో నాకు తెలుస్తూనే వుంది."

"నిన్ను గురించి నీకు తెలిసిన దాని కన్నా, నిన్ను గురించి నాకే ఎక్కువ తెలుసు నారదా. నువు దన్యుడివేనయ్యా. నువ్వే కాదు. నాతో కలిసి తిరిగే వారంతా దన్యులే, అదట్లా వుండనీ. నేననే మాట నిజమని నీకు నిరూపిస్తాను. రేపు ఉదయం మన అశ్రమానికి అనతి దూరంలో వున్న మామిడి తోపులోకి వెళ్ల. నీకక్కడో విదర్శనం కనిపిస్తుంది."

నారదుడి విచారం

అలాగేనని నారదుడు చెప్పాడు మామిడి తోపులోకి వెళ్ళి అటూ ఇటూ తిరిగాడు. దుఃఖపు ఏ రూపం దరిస్తుందో తెలియక ఎటు వెళకాలో తెలియక దిక్కులు చూస్తున్నాడు. ఏదైనా మహిమ కనిపిస్తుందో, ఏదైనా దేవతల ప్రత్యక్షమవుతారేమోనని కలయజూస్తున్నాడు. ఇలా చూస్తుండగా అక్కడున్న అనేక పెంకుపుల్లలలో ఒక పెద్ద కుప్పమీద అతడి దృష్టి నిలిచింది. అతడలా చూస్తూ వుండగానే ఆ కుప్పలో నుండి ఒక పుడుగు బయటకు వచ్చింది. తానూ ఆ పుడుగు పయనం చూచుకున్నట్లు నారదుడికి తోచింది. మరుక్షణం ఆ పుడుగు అక్కడే కుప్పి పడిపోయింది. ఇదంతా తన భ్రమే నేమోననుకున్నాడు నారదుడు: మరికాసేపు మామిడి తోపులో అగి చూచాడు కానీ కృష్ణుడు చెప్పిన దృష్టాంతాలేవీ కనిపించలేదు. నైరాశ్యంతో ఆశ్రమానికి తిరిగి వచ్చేశాడు.

కృష్ణుడు నారదుణ్ణి ఏమీ అడగలేదు అసలా విషయమే మరిచినట్లు తిరుగుతుండేవాడు కృష్ణుడు. ఒకనాడు హఠాత్తుగా నారదుడి వంకకు తిరిగి "మామిడితోపులో అనాడు దుజువు కనిపించిందా?" అని అడిగాడు.

"ఎచ్చే. ఏమీ కనుపించలేదు. ఏమీ వినిపించలేదు"

"ఏమీ చూడలేదా? ఏ విదర్శనమూ కనిపించలేదా?" అన్నాడు కృష్ణుడు.

నారదుడు నిస్పారకంగా "పెంకుపుల్లలు తప్పితే మరేమీ చూడలేదు కృష్ణా" అన్నాడు

కృష్ణుడు చిరునవ్వుతో "నారదా, నువు కలలో దన్యుడివే ఆ విషయమట్లా ఉంచు. ఆ మధ్య మనమొక తోటలో ఒక పెద్ద చెట్టు కింద విశ్రమించాం గుర్తుందా? ఆ చెట్టు వద్దకు వెళ్లి ఆ చెట్టు కొమ్మలలో నీకిపారి తప్పక కనిపిస్తుంది. అసలు సువ్వెవరో. నాతో సహవాసం చేయడం వల్ల నీకేమీ ప్రయోజనం కిక్కిందో తెలుస్తుంది."

మర్నాడు నారదుడు ఆ చెట్టు కొమ్మలలో చూస్తూ సంచరిస్తున్నాడు. ఏమీ కనిపించలేదు. తీవ్రంగా ఎక్కడెక్కడో తిరుగుతూ వస్తున్న అనేక పక్షుల సందడి వినిపించింది. వాటిల్లో ఒక చిన్న పిలక అతి రౌద్ర పద్ధతి కొచ్చింది నారదుడు దానివంక తేరిపారా చూచాడో లేదో ఆ పక్షి అక్కడి నక్కడే పచ్చిపోయింది. నారదుడు దుఃఖితుడయాడు. "ఇదంతా నా భ్రమ కాదు. నా సహవాసం నిరర్థకం కాబోలు. అప్పుడా పుడుగు ఇప్పుడీ చిలుక జీవరాశిపై నా దృష్టి పడిందే ఇదవుగా అని మరణిస్తున్నపిందే నేనెంత దుర్దృష్టవంతుణ్ణో నాకు తెలియజేస్తున్నాడన్న మాట."

కానీ కృష్ణుడు, మాత్రం నారదుడు తిరిగి వచ్చిన తర్వాత ఏమీ ఎరగనట్లే, మరిచినట్లే ఉన్నాడు ఆకస్మాత్తుగా ఒకనాడు "నారదా, ఎందుకట్లా దిగులుగా వుంటావు? నువునా నెచ్చెలివవడం ఏ అదృష్టమయ్యా" అన్నాడు.

నారదుడి భయం

నారదుడికి ఈ మాటలు అర్థంకాలేదు. విచారం తొలగలేదు. కొంతకాలం గడిచింది. ఒకనాడు ఆ ప్రాంతంలోని రాజు కాయన కృష్ణుణ్ని వద్దకొచ్చి తనకు పుత్రోదయమయిందని విన్నవించి కృష్ణుణ్ణి తన గృహానికి వేంచేసి పుత్రుణ్ణి దీవించవలసి కోరాడు. తనకు వేరే ఎనులున్నందుకల్లా తను రాలేకపోయినా తన సహధర్మిణి నైనా పంపిస్తానన్నాడు కృష్ణుడు. అక్కడే వున్న నారదుడు బాలా తియపడ్డాడు. తనని పంపిస్తే తన దీక్షణ పడగానే అపిశ్చిద్దాడు దగిపోతాడు. తనకు శాశ్వతంగా అపకీర్తి. రాజు తనని ఉరితీయచ్చుగూడాను.

కృష్ణుడు నారదుడనుకున్నంతా చేశాడు. నారదుడికి అక్కడికి వెళ్లక తప్పలేదు. శిశువును దీవించేప్పుడు వాడివంక చూడకూడదని నిశ్చయించుకున్నాడు నారదుడు. అలా మరొక వంకకు తిప్పి, కృష్ణుడు చెప్పిన దీవెన వాక్యాలు వప్పచెప్పి శుభి పూర్తయిందనిపించాడు.

తొట్టెలోని శిశువు రాజు రాణియోగా వారంతా అక్కడే వున్న ఆ సమయంలో ఓ వాణి వినిపించింది. "నారదా, ఎందుకంత కలవరపాటు? నా కళ్లలోకి చూడకుండా ముఖం అటూ ఇటూ ఎందుకుతిప్పుకుంటావ్? చూడు, నా వంక చూడు. నేను పుడుగై కనుపించిన రోజు గుర్తుందా? నీ దీక్షణతో చిలకనైనాను, కృష్ణుణ్ణి నీ సహవర్యం ఎంత ధన్యమయినదిభయ్యా? మళ్లీ నీ దీక్షణ వల్ల మృతి చెందాది రాజకుమారుడినైనాను. ఇప్పుడిక నీ దృష్టి నా మీద పడితే ఈ జన్మ దాటించి తగవానుడితో ఐక్యమవుతాను."

కృష్ణుణ్ణి గురించి ఎంతపడ్డ అల్పిష్టాయుకి నారదుడు చాలా చింతించాడు. ఎట్టకేలకు, రాజు వద్ద సెలవు గైకొని తన ఆశ్రమానికి తిరిగి వెళ్ళాడు కృష్ణుడు ఏమీ ఎరగనట్లు నారదుణ్ణి ప్రయాణ వివరాలు చెప్పమని అడిగాడు. నారదుడు జరిగినట్లు అంతా చెప్పాడు. కృష్ణుడు వ్యాఖ్యార్థంగా "నే చెప్పలేదా నారదా? నీ వెంటవున్న ఓ సమగుర్తు చేస్తూనే వుండేవాణ్ణోకానీ నీవు మాత్రం మానసికంగా క్రుంగిపోతూ వుండేవాడివి. అయినా నీవు దన్యుడివని నీకెలా తెలుస్తుంది? ఆ విషయాన్ని నీకు తెలిస్తే నా పనికి నీవు ఎలా ఉపయోగపడతావ్? మీరంతా నా పనిముట్లు. మీరంతా నా సంపద వుండబట్టి అంత అదృష్టమో మీకెలా తెలియజేయను?"

దినఫలం

29-3-1985 శుక్రవారం శక సం. 1906 - చైత్రం - 8

* మేషం: చేసిన వ్యాపారపు ప్రయత్నాలు లాభించలేదని గ్రహించనప్పటికీ మాటకు విలువ పెరుగుతుంది, ఉత్తముల స్నేహము లభ్యం కాగలదు
* వృషభం: ఆదాయం, అనుకూలత, అతిందిన వ్యవహారాలందు విజయం. మిత్రాంశాలు గ్రహింపుట యిత్యాదులందు అనుకూల మార్పు జరుగవచ్చు
* మిథునం: అప్రయత్న ధనలబ్ధికి అవకాశం. బంధు మిత్ర సమాగమం. ఒకానొక గృహ వివయంలో మీమాటకు విలువ పెరగటం గమనిస్తారు. కొందరికి రాజకీయ మిత్రులను కలిసికొంటారు.
* కర్కాటకం: మలబిలంగా నెరవే

మీర్ ఆలం ట్యాంకువద్ద రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గురువారంనాడు శంకుస్థాపన చేసిన దృశ్యం. కులికుతుబ్‌షా అభివృద్ధి అథారిటీ ఉపాధ్యక్షుడు శ్రీ జె. పి. మూర్తిని, హోంశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావును, పురపాలకశాఖా మంత్రి శ్రీ కె. కళా వెంకట్రావును కూడా చూడవచ్చు.

పాత బస్తీ అభివృద్ధికి ప్రభుత్వం దీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28:

అడువిక సౌకర్యాలన్ని ఏర్పాటుచేసి పాతబస్తీని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీ ఎన్. టి. రామారావు నేడు ప్రకటించారు.

పాతనగరంలో వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన మూడు సభల్లో ప్రసంగిస్తూ పాతబస్తీని పునర్నిర్మించడానికి ప్రభుత్వం చేసే కృషికి ప్రజలందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాతనగరంలో మూసీకి దక్షిణంగా నివసిస్తున్న ప్రజలలో లక్షమందికి నీటి సరఫరా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు మీర్ ఆలం చెరువువద్ద నలపెట్టిన రిజర్వాయర్ నిర్మాణానికి చార్మినార్ ప్రాంతం అభివృద్ధి పథకానికి సిటీకళాశాల ఎదుటగా మైదానంలో తలపెట్టిన మినిస్టేడియం నిర్మాణాని4 ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

పాతనగరం అభివృద్ధికి 30 కోట్ల రూపాయలను చార్మినార్ ప్రాంతం అభివృద్ధికి 11 లక్షల రూపాయలను కేటాయిస్తున్నామని ఆయన తెలియజేశారు. చార్మినార్ ప్రాంతం అభివృద్ధి పథకం గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వపైళ్లలో నిద్రపోతుంటే తమ ప్రభుత్వం మేల్కొలిపి పని ప్రారంభించిందని ఆయన చెప్పారు.

చార్మినార్ నుంచి ఫలక్‌నామా వరకు రోడ్డును వెడల్పు చేయాలనుకుంటున్నామని, పాతనగరంలో విద్యుచ్ఛక్తి, మంచినీటి సరఫరా సౌకర్యాలను మెరుగుపరచేందుకు మీర్ ఆలం చెరువువద్ద నలపెట్టిన రిజర్వాయర్ నిర్మాణానికి చార్మినార్ ప్రాంతం అభివృద్ధి పథకానికి సిటీకళాశాల ఎదుటగా చేశారని స్థానిక ప్రజల ఇబ్బందులు తన దృష్టిలోకి వచ్చాయని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వం ఏమాత్రం మతవ్యవహారాలలో కూడా జోక్యంచేసుకోదని ఆయన ప్రకటించారు

హైదరాబాద్ నగరం అనాదిగా కూడా మత సామరస్యానికి పేరుగాంచినందువల్ల హిందువులు, ముస్లింలు ఐక్యంగా ఉంటూ ఆ పేరును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిటీ కళాశాలవద్ద జరిగిన సభలో ఉర్దూ లిఖిత ఉపన్యాసాన్ని చదివినప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేశారు. హోం మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు మునిసిపల్ మంత్రి శ్రీ కళా వెంకటరావు, మజ్లిస్ సభ్యులు ఇబ్రహీం ఖాన్ కమస్కూల్, ముకరం ఉద్దీన్, డాక్టర్ లికాత్ రసూల్ ఖాన్, బి. జె. పి. సభ్యుడు శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డికూడా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

యూకలిప్టస్ తోటల మేలిపండు వైభవం!

న్యూఢిల్లీ, మార్చి 28:

మెట్టప్రాంతాలలో యూకలిప్టస్ తోటల పెంపకాన్ని తక్షణం అపకపోయినట్లయితే నీళ్ళు బరిగే ఎడారులు పుట్టుకొచ్చి ఉపఖండంలో మందినీటి చుక్కకు దిక్కులేకుండా చేస్తాయని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు

"ఎటా సగటున 700 నుండి 1250 మి. వర్షపాతం ఉండే మెట్టప్రాంతాలలో యూకలిప్టస్ అడవులుసృష్టించే అడవాకం ఇంతా అంతాకాదు. ఉపరితలం మీద దొరికే పనలను, భూగర్భ జలాలను ఈ చెట్లు కబళిస్తాయి. నేలను విషపూరితంచేస్తాయి. సారవంతమైన మట్టిని పీల్చి పిప్పి చేస్తాయి" అనివాపు ఆందోళనవ్యక్తం చేస్తున్నాడు.

"యూకలిప్టస్ పెంపకానికి సంబంధించి పరిపాలనా ఎదుర్కొనే లాభనష్టాలు" అనే అంశంపై నిర్వహించిన అధ్యయనం ఈ విషయాలను వెల్లడి చేసింది.

ఈ నెట్లు పెరిగేచోట ఆహార ధాన్యాలను పండించలేం. ఎందుకంటే ఇవి నిస్సారం చేసిన భూముల్లో ధాన్యాల విత్తనాలు మొలకెత్తవు, అదీ కాక పెనుక్కు తిరిగి చూడకుండా అడవులను నరుక్కుంటూపోతే పచ్చటి పంటను పండించే పొలాలు నిప్పులుకక్కే ఎడారులుగా మారుతాయని గొంతుతడి ఆరి దేశం అలముకుస్తుందని ప్రఖ్యాత పరిశోధనాత్మ కవులు శ్రీ వందన శివ శ్రీ శ్రీ బందోపాధ్యాయహెచ్చరించారు.

ఆంధ్ర రైతులూ, తస్మాత్ జాగ్రత్త!

కాగితంగుజ్జు, కాగితం పరిశ్రమల కోసం యూకలిప్టస్ చెట్లను పేలం పెట్టి పెంచుతున్నారు. ఇవి సృష్టించే అడవాకం సంగతి పూర్తిగా తెలియండే కూడా అటవీ శాఖల్లోని నిపుణులు, ప్రణాళికా ప్రముఖులు ఈ చెట్లను ముమ్మరంగా పెంచే పథకాలకు ఎక్కడలేలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలలోని మెట్టప్రాంతాల్లో ఈ పథకాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతున్నాయి.

ఈ చెట్లు పచ్చదనాన్ని చంపేస్తాయి. గడ్డిమైదానాల్లో భూగర్భ జలాలను హరించేస్తాయి. ఈ చెట్లు పెరిగిన గడ్డ మీద 20 ఏళ్ళ తర్వాత ధాన్యం విత్తనం మొలకెత్తడానికి సాహసించదు.

కళ్ళముందు కనిపిస్తున్న ఇదియో పిడూ ప్రకృతి అనుభవాలుదాలు మనం భవిష్యత్తును తెలుసుకోవడానికి, బరోపా ఫ్యాక్టరీలకు కాగితం గుజ్జు కావల్సివస్తే ఇక్కడి వలస రాష్ట్రాలు లోగడ యూకలిప్టస్ అడవులనే పెంచాయి. అదీకాక, అక్కడి పశులకు ఇది వంట చెడుకుగా ఉపయోగపడే సరికి అప్పట్లో సంబరపడిపోయాడు. మరి ఇప్పుడో?

అక్కడి కడవున్న మాటల్లో చెప్పలేం. వాళ్ళ ఆర్థిక పరిస్థితి తిరిగి బాగుపడాలంటే ఇంకా కొన్ని దశాబ్దాలు గడవాలట! దీని కంతటికి కారణం పచ్చటి అడవుల స్థానంలో వెలసిన యూకలిప్టస్ కిరాణ్యాలే.

వీటికి బదులు మెట్ట ప్రాంతాల్లో పండే వంటలనే పండించాలని శాస్త్రజ్ఞులు సలహా చెబుతున్నారు. అక్కడ దొరికే నీళ్ళకు రసాయనాలను, భూమిసారానికి ఆ పంటలు బాగా అనువుగాఉంటాయి. వాణిజ్యపరంగా చూసినా మెట్ట పంటలు కలప, గుజ్జు, పశువుల మేత, పండ్లు, విత్తనాలు, చమురు వంటి పదార్థాలను మన కందిస్తూ కూడా అవి మన నేలలో పచ్చదనంగానే ఉంటాయి.

బస్సురిజర్వాయర్‌లో పడి 42మంది మృతి

బోహన్సు బర్గ్, మార్చి 28:

డబుల్‌డెక్కర్ స్కూలుబస్సు, టయర్ బ్రేకిపోయిన కారణంగా యిక్కడి రిజర్వాయర్‌లో పడిపోయింది. పరిణామంగా 42మంది పిల్లలు చనిపోయారు.

ప్రమాదంనుంచి తప్పించుకున్న 28 మందిలో అయిదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. డబుల్‌డెక్కర్‌లో పై భాగంలో కూర్చున్న పిల్లలు అద్దాలు పగులగొట్టుకొని బయటకు తీడుకుంటూ బాగిరిగారు.

శ్రీమతి ఇందిర పదిన రోడాగాంధీ మృతి

అల్వాబాద్, మార్చి 28:

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తనిసగారు శ్రీమతి రోడాగాంధీ గుడువారం ఇక్కడ మరణించారు. ఆమె వయస్సు 80 సంవత్సరాలు.

గుజరాత్‌లో రిజర్వేషన్ కోటా రద్దు ప్రశ్నలేదు

న్యూఢిల్లీ, మార్చి 28:

గుజరాత్‌లోని విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోటాను రద్దుచేసే ప్రశ్నేలేదని రిజర్వేషన్ కోటా పద్ధతి రాజ్యాంగ పరమైన విధి అని ఆరోగ్యశాఖ సహాయ మంత్రి శ్రీ మోగేంద్ర మక్వానా లోక్‌సభలో చెప్పాడు.

ఉద్యోగాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ రాణే కమీషన్ నివేదిక ప్రతియింకా కేంద్రానికి అందలేదని వైద్యకళాశాలల్లో షెడ్యూల్డ్ కులాలు తరగతులకు కేటాయించిన సీట్లు భర్తీ కాలేదంటే అర్హులైన అభ్యర్థులు లభించనందువలననేనని శ్రీ మక్వానా చెప్పాడు.

గౌహతిలో రాష్ట్రపతి

గౌహతి, మార్చి 28

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ నేడిక్కడకు వచ్చారు. ఆయన మేఘాలయ, అస్సాంలలో రెండురోజులు పుంటారు.

విమానాశ్రయంలో కొద్దిసేపు వున్న తదువాత రాష్ట్రపతి హెలికాప్టర్‌లో షిల్లాంగ్ వెళ్ళారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మార్చి 28:

హైదరాబాదు మార్కెట్‌లో దరలు ఈ విధంగా వున్నాయి:

బియ్యం:		
సహరి పాతవి	రు.	400.00
కొత్తవి	రు.	320.00
హంస పాతవి	రు.	255.00
కొత్తవి	రు.	245.00
జొన్నలు తెల్లవి	రు.	238.00
పచ్చవి	రు.	145.00
మొక్కజొన్నలు లోకల్	రు.	142.00
రాగులు	రు.	135.00
సజ్జలు	రు.	135.00
గోధుమలు:		
బన్సీ	రు.	310.00
బర్వతి	రు.	220.00
మామిడిగింజలు:		
అముదాలు	రు.	365.00
నువ్వులు	రు.	840.00
మిరప (మేలిరకం)	రు.	350.00
దనియాలు	రు.	6[illegible]0.00
పసుపు కొమ్ములు		
బొట్టివి	రు.	850.000
ఉల్లిపాయలు	రు.	72.00
చింతపండు	రు.	860.00
అనకాపల్లి బెల్లం	రు.	350.00
నిజామాబాదు	రు.	270.00

కూరగాయలు 10 కేజీల ధర

హిస్సాంగంజ్:		
బంగాళాదుంపలు	రు.	10.50
ఉమాలోలు	రు.	9.00
బెండకాయలు:	రు.	32.00
వంకాయలు	రు.	7.00
పచ్చిమిర్చి	రు.	25.00
మాదన్నపేట		
ఉమాలోలు	రు.	9.00
బెండకాయలు	రు.	30.00
వంకాయలు	రు.	4.00
పచ్చిమిర్చి	రు.	27.50
వండ్లమార్కెట్ ధరలు:		
అరటి (పచ్చవి) గెల:	రు.	28.00
మోసంబి వంద	రు.	100.00
సంత్రా:	రు.	100.00
ద్రాక్ష కె. జి.		
అనాబ్‌షాహి	రు.	3.00
సీడ్‌లెస్	రు.	8.00
యాపిల్ (100)		
మహారాజా	రు.	125.00
రాయల్ డెలిషియస్	రు.	180.00

కోడిగుడ్లు ధరలు

విక్రయం ధర నూటికి		
హైదరాబాదు ధర	రు.	37.00
విజయవాడ ధర	రు.	38.00
విశాఖపట్నం ధర	రు.	42.00
నెల్లూరు ధర	రు.	39.50

వెండి, బంగారు ధరలు

బొంబాయి, మార్చి 28:

వెండి ఆరంధర	రు.	3990.00
ముగింపు ధర	రు.	3995.00
స్టాండర్డు బంగారం	రు.	2140.00
ముగింపు ధర	రు.	2140.0
22 కారట్ల బంగారం	రు.	1962.00
ముగింపు ధర	రు.	1962.00

సభలు-సమావేశాలు

సా. 6.30 గం. లకు ఆంధ్రసారస్వత పరిషత్, తిలక్‌రోడ్ వారి ఆధ్వర్యమున ఆచార్య ఆమరేశం రాజేశ్వరశర్మగారిచే వేదం వెంకటరాయశాస్త్రిగారి వ్యాఖ్యానాలు అన్న అంశంపై సాహిత్యోపన్యాసం అధ్యక్షులు ఆచార్య ఉందేల మాలకొండారెడ్డి.

* * *

నల్లకుంట శంకరమఠంలో సా. 6.30 గం.లకు డా॥ వి.ఆర్. శాస్త్రిచే అధ్యాత్మ రామాయణం ఉపన్యాసాలు.

* * *

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో సా. 6 గం.లకు కుంబసంక్షేమ కార్యాలయ ప్రదర్శన ప్రారంభం, విహంగమల పంచిక,

* * *

గాంధీ మెడికల్ కాలేజ్ లెక్చర్ హాల్‌లో ఉ 10గం.లకు డా॥ సుందరరావుచే జనాభా విద్య సమాచార విభాగానికి ప్రారంభోత్సవం.

ఆలయకమిటీలలో నాస్తికులు ఉండరాదు

వరంగల్, మార్చి 28:

దురలవాట్లు ఉన్నవారిని, యువకులను నాస్తికులను దేవాలయ కమిటీలలో చేర్చుకో గూడదని వదువుడు భక్తులు విజ్ఞప్తి చేశారని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన దేవాదాయ కమిషన్ చైర్మన్ రిటైర్డు జడ్జి శ్రీ నల్లాకోండయ్య యిర్కుడ పత్రికల వారితో చెప్పాడు. యాదగిరి గుట్టమీద సరియైన పారిశుద్ధ్య సౌకర్యాలు మంచినీటి వసతి కూడా కల్పించాలని భక్తులు కోరినట్టు ఆయన చెప్పాడు. గుట్ట కిందినుంచి పైనున్న దేవాలయానికి వెళ్ళడానికి విద్యుత్ సాధనం వంటిది అమర్చాలని భక్తులు సూచించినట్టు తెలిపాడు.

యాదగిరి గుట్ట దేవాలయాన్ని దర్శించుకునే వారి సంఖ్య నానాటికి పెరుగతోంది. యాత్రికుల పెరుగుదల దేవాలయం ఆదాయం పెరుగుదలకు తోడ్పడుతోంది. గత ఏడాది ఈ దేవాలయం ఆదాయం రు. 80 లక్షలకు చేరుకుందని శ్రీ కొండయ్య చెప్పాడు. వరంగల్ జిల్లా రామప్ప ఆలయంలోని ప్రవేశ ద్వారం, ముఖ మంటపం, ఆలయం దుర్బుత్తున్న 12 నాగినులు శిథిలమైపోతున్నాయి. వాటిని పునరుద్ధరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశాడు.

దాదాపు 150 ఏళ్ళ కిందట భూమి కంపించినట్టు రామప్ప ఆలయంలోని శివలింగం కుంగిపోయింది. గర్భగుడికూడా భూమిలోకి కాస్తోకూస్తో దిగిపోవడం వల్ల లోపల కుట్రం చేయడానికి వీలు పడటం లేదు. పది వేల బిందెల నీళ్ళతో గర్భగుడిలో అభిషేకం చేయిస్తే ఒక్కచుక్క నీరుకూడా బయటికి రాకుండా శివలింగం కిందనే నీరంతా యింకిపోయింది అనుభవాత్మ పద్ధతి ప్రకారం ఆలయంలో శివలింగాన్ని పునః ప్రతిష్ఠించాలని కమిషన్ చైర్మన్ సూచించాడు, దీనికయ్యే మొత్తం భక్తుల ప్రభుత్వమే భరించాలని ఆయన అభిప్రాయపడ్డాడు.

రాష్ట్రంలో తెలుగు సంస్కృతిని దాటి చెప్పే అనేక దేవాలయాలు జీర్ణావస్థలో వున్నాయి. అవన్నీ కేంద్ర పురావస్తుశాఖ అధీన లో వున్నాయి. ఆ శాఖవారు శిథిల దేవాలయాలను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యితర స్వచ్ఛంద సంస్థలు వాటి పునరుద్ధరణకు సమకట్టినా ఆ శాఖవారు అనుమతించడం లేదని శ్రీ కొండయ్య తెలిపాడు.

శాము రాష్ట్రంలోని అయా ప్రాంతాలను సందర్శించినప్పుడు భక్తులు పలు సూచనలు చేశారని శ్రీ కొండయ్య వివరించాడు. హిందూమతం, సంస్కృతి, కళలకు చిహ్నంగా మిగిలిన ఆలయాలను సంస్థలను భద్రంగా కాపాడు కోవాలని, వాటికి రక్షకులను నియమించాలనే సూచనలు వచ్చాయి. కొద్దిపాటి హక్కు కలిగిన దేవాలయ భూములన్ని స్వాధీనం చేసుకుని యితరమార్గాలద్వారా ఆదాయం పెంచుకుని శిథిల దేవాలయాలను పునరుద్ధరించాలని కొందరు సూచించారు. భూములు అమ్మి ఆ డబ్బును జాతీయ బ్యాంకుల్లోవేసి వడ్డీతో ఆలయాలను నిర్వహించాలని మరి కొందరు అభిప్రాయపడ్డారు.

అర్చకత్వాన్ని వంశ పారంపర్యంగా కొనసాగించాలని కొందరు భావించగా కుల మతాల ప్రసక్తి లేకుండా యోగ్యులయిన వారిని, విద్యావంతులను అర్చకులుగా నియమించాలని మరి కొందరు అభిప్రాయపడ్డారు తక్కువ ఆదాయంవున్న ఆలయాలకు అధికారులను నియమించాలని కొందరు సూచించారు. హిందూ మత విస్తరణకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగేలా చర్యలు తీసుకోవాలని కొందరు సలహాలు యిచ్చారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ప్రకటించినట్లుగా ఏప్రిల్ నెలాఖరులోగా కమిషన్ నివేదిక సమర్పించడం సాధ్యపడదని శ్రీ కొండయ్య స్పష్టం చేశారు. (వి)

పార్టీ ఏర్పాటు తప్పదు

[1వ పేజీ తరువాయి]

శాసనసభ తీర్మానం చేయాలని అడుగగా ఈ విషయంలో న్యాయశాస్త్ర నిపుణుల సలహా తీసుకుంటామని శాసన మండలి రద్దు విషయంలో తమ పార్టీ విధానం మారలేదని, ఇదివరకే తీర్మానం శాసనసభ ఆమోదించడం జరిగిందని తిరిగి అవసరమయితే తీర్మానం చేయగలమని శ్రీ రామారావు చెప్పాడు.

వచ్చే ఏడాదికి శాసన మండలిలో మీ పార్టీకి మెజారిటీ వస్తుందా? అని ఒక విలేకరి అడగగా, "మెజారిటీ వస్తుందా రాదని కాదు. శాసన మండలి రద్దు మా పార్టీ విధానం" అని ముఖ్యమంత్రి బదులు చెప్పాడు.

దేవు ఢిల్లీలో ప్రధాని ఇతర కేంద్ర మంత్రులతో చర్చించినప్పుడు అపరిష్కృతంగా వున్న రాష్ట్ర సమస్యల పరిష్కారాన్ని త్వరితగతిగా జరప వలసిందని కోరగలమని శ్రీ రామారావు తెల్పాడు.

పోలవరం బేరేజ్ నిర్మాణానికి సర్వేరం అమోదం యివ్వాలని, దానిని సత్వరం పూర్తిచేయటానికి కేంద్రం ఉదారంగా నిధులు సమకూర్చాలని కోరతామని ముఖ్యమంత్రి చెప్పాడు. పోలవరం బేరేజ్ పూర్తిఅయితేనే కోస్తాజిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు నీటివసతి లభిస్తుందని. గోదావరి జలాలను కృష్ణకు మళ్లించటానికి వీలవుతుందని ఆయన అన్నాడు. తెలుగు గంగ ప్రాజెక్టు శీఘ్రంగా నిర్మించటానికి పథకాన్ని త్వరగా ఆమోదించవలసిందిగా కూడా కోరగలమని ఆయన తెల్పాడు.

విశాఖజిల్లాలో రస్యా సహకారంతో అల్యూమినా ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరంగా చేపట్టటానికి చర్యలు గైకొనవలసిందిగా ప్రధానమంత్రి, ప్రభుత్వాలను కోరగలమని ముఖ్యమంత్రి చెప్పాడు.

రైల్వే కోచ్ ఫాక్టరీని భాజీపేటలో నెలకొల్పాలనే ప్రతిపాదన గురించి కూడా తాము కేంద్రంతో చర్చలు జరిపి, ఆ ఫాక్టరీని జరోచోట గాక, భాజీపేటలోనే ఏర్పాటు చేయాలని కోరగలమని ముఖ్యమంత్రి చెప్పాడు.

రాష్ట్రంలో ఒకే స్థాయిలో సహకార వ్యవస్థను పటిష్టం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ పథకానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందగలమని ముఖ్యమంత్రి తెల్పాడు. ఇందువల్ల రైతులు తమకు కావలసిన పరపతి, ఇతర పదుపాయాలు ఒక్క చోటులో పొందే వీలు ఏర్పడుతుందని శ్రీ రామారావు వివరించాడు.

హైదరాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతిపత్తి యివ్వాలని, కాకినాడ రేవును విస్తరింప చేయాలని, విగ్రహపట్నంలో స్వేచ్ఛా వాణిజ్య మండలం ఏర్పాటు చేయాలని, శాసన మండలిని రద్దు చేయాలని, మన్య ప్రాంతాల అభివృద్ధికి చర్యలు గైకొనాలని కేంద్రాన్ని కోరగలమని శ్రీ రామారావు చెప్పాడు.

నాగార్జునసాగర్ వద్ద అణు విద్యుత్ కేంద్రం నిర్మించే విషయంలో సత్వర నిర్ణయం గైకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరగలమని ఆయన తెల్పాడు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు రేపు ఉదయం ఇక్కడ నుండి బయలుదేరి విమానంలో న్యూఢిల్లీ వెడతాడు. రేపు ఉదయం 11.30 గంటలకు ఆయన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కల్పుకొని చర్చలు జరపుతాడు. కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ జుటాసింగ్ విద్యామంత్రి శ్రీ కె.సి. పంత్ దేశీయాంగ శాఖమంత్రి శ్రీ ఎస్.బి.చవాన్ ప్రణాళికామంత్రి శ్రీ కె. నారాయణ్ ప్రభృతులను కల్పుకుంటాడు.

రేపు సాయంత్రం ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులను రాష్ట్రానికి చెందిన ఎం.పి.లను ఇతర ప్రముఖులను కల్పుకుంటాడు.

న్యూఢిల్లీలో వుండగా, ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వి. పి. సింగ్ ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ పనంపరిపాలు పౌరవిమాన సంక్షేమశాఖమంత్రి శ్రీమతి మరక తంచంద్రశేఖర్‌లను కూడా కల్పుకుంటాడు.

30వ తేదీన ఆయన రాష్ట్రానికి చెందిన ఎం.ఎల్.ఎ. ఎం.పి.ఎస్. అధికారులను కల్పుకుంటాడు. 31వ తేదీన ఢిల్లీ ఆంధ్ర సంఘం జరిపే సన్మానానికి ముఖ్యమంత్రి హాజరవుతాడు ఏప్రిల్ 1వ తేదీన ఆయన హైదరాబాద్ తిరిగి వస్తాడు.

బలప్రయోగానికి దిగం: శ్రీలంకకు భండారి హామీ

కొలంబో, మార్చి 28

శ్రీలంక సమైక్యంగా, సుస్థిరంగా వుండాలనే భారతదేశం ఆకాంక్షిస్తున్నదని హింస, బల ప్రయోగాలపై భారతదేశానికి విశ్వాసంలేదని భారత విదేశాంగ శాఖవర్తనేతో రెండు రోజులపాటు చర్చలు జరిపిన కార్యదర్శి శ్రీ రమేష్ భండారి శ్రీలంకకు హామీ ఇచ్చాడు.

శ్రీ భండారి ప్రధాని ప్రత్యేక దూతగా శ్రీలంకలో మూడు రోజులపాటు చర్చలు జరిపి తిరిగి వచ్చే ముందు వెలువడిన ప్రకటనలో, శ్రీలంక నాయకులతో తాము జరిపిన చర్చలు నిర్మొహమాటంగా, ప్రయోజనదాయకంగా సాగాయని పేర్కొన్నాడు.

శ్రీలంకలో తమిళుల సమస్యకు సంబంధించి, రాజకీయ పరమైన చర్యలకు అనుగుణంగా ముందు అన్ని రకాల దౌర్జన్య బల ప్రయోగాలు ఆగాలని సూచించాడు.

శ్రీలంక ప్రాదేశిక సమగ్రతకు, ఐక్యతకు భంగం కాని పద్ధతిలో అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గం కనుగొనడమే చర్చల లక్ష్యం కావాలని ఈ ప్రకటనలో తెలిపాడు అధికార పూర్వకంగా ముగ్ధతిగలో కంబో కట్టడంపై వచ్చిన అభిప్రాయ భేదాలను తొలగించడానికి శ్రీ భండారి కృషి చేస్తారని చవాన్ నేడు రాజ్యసభకు తెలియచేశాడు.

దేశంలోని నిషిద్ధ ప్రాంతాలలో జట్టు జట్టుగా వచ్చే విదేశీయాత్రికులు విమానాల ద్వారా దిగడానికి అనుమతిచ్చే విషయం ఏదీ లేదని కూడా శ్రీ చవాన్ చెప్పాడు. అయితే విమానాల ద్వారా వచ్చి వెళ్ళే విదేశీ యాత్రికులను అనుమతించే అధికారం బాగ్‌డోగ్రా విమానాశ్రయంలోని చెక్‌పోస్ట్ అధికారులకు పోర్ట్ బ్లెయిర్ అధికారులకు ఇచ్చామని ఆయన వివరించాడు.

హిందూమహాసముద్రంలో...

హిందూమహాసముద్రంలో అగరాద్వీప ఉపకి పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉందనీ, వారి రాకపోకలపై గట్టి నిఘా ఉంచామనీ విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ ఖుర్షీద్‌ఆలంఖాన్ నేడు రాజ్యసభకు తెలియచేశాడు.

ఈ ప్రాంతంలో చైనా సబ్‌మెరీన్లు తిరుగుతున్నట్టుగా తన వద్ద సమాచారమేదీ లేదని ఆయన చెప్పాడు.

వచ్చే నెల ఢాకాలో భండారి పర్యటన

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రమేష్ భండారి వచ్చే నెలలో ఢాకా పర్యటించనున్నాడు. భారత్ బంగ్లాల సరిహద్దు సమస్యలు, శరణార్థుల సమస్యలు తదితర అంశాలపై ఆయన చర్చిస్తాడని అధికార వర్గాలు తెలిపాయి.

అకాలీదళ్ వర్గాలను ఏకంచేసే యత్నాలు విఫలం

అమృతసర్, మార్చి 28

శ్రీ లోంగోవాల్, శ్రీ తల్వాండి నాయకత్వంలోని అకాలీదళ్ వర్గాలను ఏకం చేసేందుకు సిక్కు ప్రధానాచార్యులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి

శ్రీ లోంగోవాల్ నాయకత్వాన్ని అంగీకరించేందుకు శ్రీ తల్వాండి నిరాకరించాడు. అకాలీదళ్ అధ్యక్షులుగా శ్రీ లోంగోవాల్ స్థానే మూడో వ్యక్తిని నియమించాలని శ్రీ తల్వాండి కోరినట్లు ప్రధానాచార్యుల సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

శ్రీ తల్వాండి మంగళవారం ప్రధానాచార్యులను కలిశారు. అప్పుడు శ్రీ లోంగోవాల్ నాయకత్వంలో అకాలీదళ్‌వర్గంలో తన వర్గాన్ని విలీనం చేయడానికి అయన నిరాకరించాడు. కొన్ని సూత్రాల ఆధారంగానైతే తాను అకాలీదళ్ సమైక్యతకు విముఖుడనేమీ కాదన్నాడు.

అయితే శ్రీ తల్వాండీ పార్టీ అధ్యక్షుడిగా నియమించేందుకు సిక్కు ప్రధానాచార్యులు తిరస్కరించారు. బదేంద్ర క్రితం శ్రీ తల్వాండి పార్టీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలు ఆయనకు ఎదురు తిరిగారని ప్రధానాచార్యులు అన్నారు.

శ్రీ లోంగోవాల్‌ను పార్టీ అధ్యక్ష పదవినుండి తొలగించడం న్యాయంగా వుండదని వారు అన్నారు

ఫెర్రీబోల్తా: 80మంది మృతి

హాంగ్‌కాంగ్, మార్చి 28

దక్షిణ చైనాలోని పెస్టుగదిలో ప్రయాణీకుల ఫెర్రీ బోల్తాపడి 80 మంది దవ పోయారని యిక్కడికి అందిన వార్తల వలన తెలుస్తోంది.

విజయవాడలో చెవిటివారికి జాతీయ అథ్లెటిక్ పోటీలు

విజయవాడ, మార్చి 28:

ఇక్కడ చెవిటివారికి మూడవ జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. వి. ఆర్వాల్ నేడు ఉదయం ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కార్యక్రమానికి మేయరు శ్రీ లంక గోవిందరాజులు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

14 రాష్ట్రాలకు చెందిన 200 మంది అథ్లెట్లు మూడు రోజులు జరిగే ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

ఈ పోటీలలో గెలుచుకొనినవారి నుండి 1986జూలైలో అమెరికా(లాస్‌ఏంజిల్స్)లో జరిగే అంతర్జాతీయ పోటీలకు భారత జట్టును ఎంపిక చేస్తారని అథ్లెటిక్ కమిటీ కార్యదర్శి చెప్పాడు.

ఇక్కడ నిర్వహిస్తున్న పోటీ కార్యక్రమాలకుగాను విజయవాడ ఎగ్జిబిషన్ సొసైటి రు. 5 లేదు, విజయవాడ రోటరీ క్లబ్ పెయ్యి యాపాయలు ఖర్చుగా యిచ్చాయి.

పాలఉత్పత్తి ప్రోత్సహించే కార్యక్రమాలు

హైదరాబాదు, మార్చి 28:

రాష్ట్రంలో పాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అన్నాడు.

ఈ కార్యక్రమాలకు ఉదారంగా నిధులు ఇవ్వటానికి ముందుకు రమ్మని జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి మండలికి ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో రెండవ పాల కర్మాగారం, గోదావరి జిల్లాలో ఏలుగూపం కరువే కర్మాగారం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు కరవే పాల ఉత్పత్తి కర్మాగారం, విజయవాడలో కిడ్నీ డైలాసిస్ కర్మాగారం ఏర్పాటుచేయడం అనేవి మరి జాతీయపాడిపరిశ్రమాభివృద్ధిమండలిఅధ్యక్షుడు డా॥ వి. కురియన్ ఉదాత్తీయ పాడిపరిశ్రమసంస్థ అధికారులతోకలిసినీనియర్ అధికారులు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన కోరాడు.

రాష్ట్రంలో పాల ఉత్పత్తి దాదులపై అధికంగా సహాయపడేందుకు భారతీయ పాడిపరిశ్రమ సంస్థ ముందుకు రావాలని, ఉచితంగా ఏలుగూపం సప్లయి చేయిందాలని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో పాల సహకార సంఘాలను మరింతగా ప్రజాస్వామ్య పద్ధతిలో తీర్చిదిద్దాలని డా॥ కురియన్ అన్నాడు. త్వలో జరగనున్న సహకార సంఘం ఎన్నికలు నిజాయితీగా వర్తించగలిగేలా ఆదేశాలు జారీ చేశాడు.

ఆటోమేటిక్ పాలపిండి యంత్రాలకు అవసరమైన క

స్టాఫ్ సెలక్షన్ కమీషన్

సవరణ

దేవరస్వ ప్రకటన నెం. 4/85. తేదీ: 2-3-1985 న ప్రచురింపబడింది. ప్రకటన నెం. 4/35 లో క్యాటగిరీ (ఎస్ ఆర్.6 క్రింద ప్రచురింపబడిన ఆర్కైవ్ రిజిస్ట్రేరియన్ (జూనియర్) అల్ ఇండియా రేడియో వుద్యోగం రద్దు చేయబడినదని భావించవలెను. davp 562(122)84

ది ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

వాడి సిమెంట్ వర్క్స్

తంతి: WADI CEMT-WADI పి. ఓ. వాడి-585225
టెలిఫోన్: 35 & 39 జిల్లా: గుల్బర్గా (కర్నాటక)

టెండరు నోటీసు

విషయం: ఎర్ర ఇటుకలు Calcined Clay Pozzolona,

ఐ ఎస్ ఐ స్పెసిఫికేషన్ నంబరు 1344-1981 నకు దృవీకరింపబడిన కార్బనైజ్ చేయబడ్డ పొజోలోనా (ఎర్ర ఇటుకలు) సుమారు 18,000 మె. టన్నుల నుండి 20,000 మె. టన్నులు సరఫరా చేయుటకై జనరల్ మేనేజర్, ది ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్, వాడి సిమెంట్ వర్క్స్, వాడి వారిచే నీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

ఆసక్తిగల వ్యక్తులు మెట్రిక్ టన్ను ఇటుకల ఖరీదు, మెట్రిక్ టన్నుకు ఎగుమతి, ఎగుమతి డ్యూటీలు / రవాణా చార్జీలు, అమ్మకపు పన్ను వగైరాల పూర్తి వివరాలు, నిబంధనల వివరాలతో తమ కొటేషన్లను డాలు సమర్పించవలెను.

నీలువేసిన కవరుమీద 'Quotation for the Supply of C.O.P.' అని స్పష్టంగా వ్రాసి, 1985 ఏప్రిల్ 14 వ తేదీ లేదా అంతకుముందుగా యీ క్రింది వంతకందాడునికి చేరునట్లు పంపవలెను.

జనరల్ మేనేజర్.
వాడి సిమెంట్ వర్క్స్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Editor: S. Radha Krishna. Phones: 36992, 53887.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ & ఇంజనీరింగ్ ట్రయినింగ్

కొచ్చిన్ - 682016.

అడ్మిషన్ నోటిఫికేషన్ 1985-86

మద్రాసులో గల సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రయినింగ్ యూనిట్ వద్ద 1-5-1895 నాడు ప్రారంభమగుటకు నిర్ణయించబడిన ఈ క్రింద గల ట్రయినింగ్ కోర్సులలో ప్రవేశమునకై అభ్యర్థులను ప్రదేశపరిచుటకు గవర్నమెంట్ మరియు పబ్లిక్ మరియు ప్రయివేటు రంగములో గల ఫిషరీస్ ఎస్టాబ్లిష్మెంట్ల నుండి (తమకు అవసరమైన అర్హులైన ఉద్యోగులపై ఆధారంగా) దరఖాస్తులు (నిర్ణీత ఫారములో) కోరబడుచున్నవి.
(1) షోర్ మెకానిక్స్ కోర్సు - కాల పరిమితి - 12 నెలలు. సీటులు - 20.
(2) రేడియో టెలిఫోన్ ఆపరేటర్ల కోర్సు. కాల పరిమితి-9 నెలలు. సీటులు-15.

ప్రవేశానికి అర్హతలు

1&2 షోర్ మెకానిక్స్ కోర్సు/రేడియో టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సు

(i) విద్యార్హత:- 10 వ స్టాండర్డు (ఎస్.ఎస్.ఎల్.సి.) లేదా తత్సమాన మైనదానిలో ఉత్తీర్ణత. (ii) వయస్సు:- షోర్ మెకానిక్స్ కోర్సులకు 1-5-85 నాటికి 17 నుండి 30 యేండ్లు (ఉద్యోగులైన అభ్యర్థులకు సడలింపబడును) మరియు రేడియో టెలిఫోన్ ఆపరేటర్ల కోర్సునకు 1-5-1985 నాటికి 17 నుండి 25 యేండ్లు (ఉద్యోగులైన అభ్యర్థులకు సడలింపబడును.) (iii) శరీర సౌష్ఠవం:- మెడికల్ సర్టిఫికెట్లు మరియు నిర్వహణ మరియు టేపులు పట్టు నాకలయందు విధులు నిర్వర్తించడానికి శరీర సౌష్ఠవం అవసరం.

పెడ్యూల్డు కులం / పెడ్యూల్డు తెగ అభ్యర్థులకు రాయితీ

శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు పెడ్యూల్డు కులం / పెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు క్రమంగా 16 2/3% మరియు 7½% నకు తక్కువ కాకుండా తగినంత రిజర్వేషన్ అమల్పబడును. వీరు గరిష్ఠ వయోపరిమితిలో 5 యేండ్ల వరకు వయసు సడలింపుకు అర్హులు.

పైన గల అవసరమైనవి తగినన్ని అభ్యర్థులు. అభ్యర్థుల శిక్షణ ఖర్చులను భరించే పబ్లిక్ లేదా ప్రయివేటురంగంలో గల ఫిషరీస్ ఆర్గనైజేషన్‌లకే ప్రవేశపెట్టబడవలెను. ఈ సంస్థలు అడ్మిషన్ సమయంలో స్టయిపండ్ నెలకు రు. 250/-ల వంతున మొత్తం కాలానికి సంస్థ వద్ద డిపాజిట్ చేయవలెను. కాషన్ డిపాజిట్ రు. 500/-, స్టడీ టూర్ డిపాజిట్ రు. 500/-, రిక్రియేషన్ క్లబ్ అడ్మిషన్ రుసుము రు. 1/-, సబ్‌స్క్రిప్షన్ నెలకు రు. 1/- (ఎస్.ఎం.సి. లకు రు. 13/- మరియు ఆర్.టి.ఓ. సి. లకు రు. 10/-) చెల్లింపవలెను. శిక్షణ కోర్సు పూర్తియైన తర్వాత మినహాయింపులు పోనినవే పైనవుంటే అవి తీసికొన్న తర్వాత కాషన్ డిపాజిట్ రు. 500/-లు (తిరిగి యివ్వబడును.) నెలకు రు. 15/- చొప్పున ట్యూషన్ ఫీజు కూడా చెల్లింపవలెను. అభ్యర్థులు నివాసనమునుగాను తమ స్వంత ఏర్పాట్లు చేసికొనవలెను. కోర్సు మధ్యలో అభ్యర్థులు రమంతటతాముగా లేదా క్రమశిక్షణ చర్య క్రింద గాని శిక్షణను కొనసాగించలేక పోయినచో, వారు గాని, లేదా వారి ప్రతిపాదకులు గాని, ఇటువంటి సందర్భం మేర్పడినపుడు సంస్థయొక్క డైరెక్టరుచే నిర్ణయించబడిన విధంగా తమ శిక్షణ ఖర్చుకు సమానమైన సొమ్ము ప్రభుత్వానికి చెల్లింపవలసి వుంటుంది. ఇందుకుగాను ప్రవేశపు సమయంలో నిర్ణీత ఫారంలో ఒక బాండును యివ్వవలెను. శిక్షణలో చేరే అభ్యర్థులు నిర్ణయించిన యూనిఫారంలు ధరించవలెను. దరఖాస్తు యొక్క నిర్ణీత ఫారము ప్రాస్పెక్టస్‌తో సహా రు. 5/- లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ CIFNET వారికి కొచ్చిన్ - 16, పోస్టాఫీసు వద్ద చెల్లింపబడునట్లు గాని, లేదా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, CIFNET, యూనిట్ పేర్న విశాఖపట్నం-1. పోస్టాఫీసు వద్ద చెల్లింపబడునట్లు క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా పంపి, స్వయంగా (అభ్యర్థులు తమంతట తాముగాని, లేదా ప్రతిపాదించే అధికారుల ద్వారాగాని) దేవన్స్ రోడ్, ఎర్నాకులం, కొచ్చిన్ - 16 (లేదా రాయపురం, మద్రాసు-13/ విషింగ్ హార్బర్, విశాఖపట్నం - 1 వద్ద గల దీని యూనిట్ వద్ద నుండి) నుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును. పోస్టు ద్వారా దరఖాస్తు పారం పొందగోరే అభ్యర్థనతో పోస్టల్ ఆర్డరుతోపాటు 90 పైసలు స్టాంపులు అతికించిన 25 × 9 సెం.మీ. సైజు గల స్వంత చిరునామా గల కవరును పంపవలెను. దరఖాస్తు పారములకు అభ్యర్థనలు 20-4-85 వరకు పరిశీలింపబడును. ప్రతి కోర్సునకు మరియు ప్రతి అభ్యర్థికి విడి విడిగా భర్తీ చేయబడిన దరఖాస్తు పారములతో పాటు సెర్టిఫికేట్ల యొక్క అటెస్టెడ్ కాపీలు, మరియు ప్రతిపాదనకు సంబంధించిన అండర్ టేకింగులతో సహా ప్రతిపాదించే అధికారుల ద్వారా మాత్రమే డైరెక్టర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రయినింగ్, పి. బి. నం. 1724. దేవన్స్ రోడ్, కొచ్చిన్ - 682016 వారికి తదనం 25.4.85 నాటికి చేరునట్లు పంపవలెను. ఆలస్యమైన / అసంపూర్తి దరఖాస్తులు పరిగణింపబడవు. davp 539(407)84

మంచినీటి ఎద్దడి నివారణకు నిధుల మంజూరీకోసం వినతి

దేవరకొండ, మార్చి 28:

దేవరకొండ సమితిలో మంచినీటి ఎద్దడి, పశువుల మేత కొరతను తీర్చడానికి కోటి రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరే తీర్మానాన్ని సమితి సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ ఏం. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

మూసనతిలేని గ్రామీణ నిరుద్యోగుల ఉపాధి పథకం కింద చేపట్టిన పాఠశాల భవనాల నిర్మాణాన్ని వేగిర పరచాలని నిధిడి శ్రీ కె. కొండారెడ్డి సర్పంచులను కోరారు. సమితి సమావేశాలకు పలువురు అధికారులు రానందుకు సర్పంచులు విరసన వ్యక్తంచేశారు: రోగాలతో పలువురు చనిపోతూవుంటే వారు సంబంధిత శాఖాధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి సర్వసభ్య సమావేశం ముగిశాక రాజీనామా లేఖను తనకు అందజేశారని విడిడి చెప్పారు.

కృతజ్ఞతలు

ఉపాధ్యాయులకు ఉగాదిపండుగ అడ్వాన్సులు ఇచ్చే పండుకు రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘం దేవరకొండ శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎస్. ఆర్. హుస్సేన్, శ్రీ బి. సత్యయ్య హర్షం ప్రకటించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ నిద్యానాయక్. విడిడి శ్రీ కొండారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

కలప అక్రమ రవాణా

నాలుగువేల రూపాయల విలువచేసే కలపను అక్రమంగా రవాణాచేస్తున్న సమావటు జోగయ్యను అరెస్టు చేశారు. కలపను స్వాధీనం చేసుకున్నారు. జోగయ్యను ఫారెస్టుకస్టడీకి పంపామని తుంగతుర్తి ఎస్.ఐ. శ్రీ పేకరంజాన్ చెప్పారు.

గిరిజన శిక్షణ శిబిరం

గిరిజన సర్పంచులకు, ఉపసర్పంచులకు, పంచాయతీ సభ్యులకు, ఆ తెగ నాయకులకు సమితి కార్యాలయం ఆవరణలో శిక్షణ తరగతులు నిర్వహించారు. రాష్ట్ర అటవీ సాంస్కృతిక పరిశోధన, శిక్షణసంస్థ ఈ తరగతులు నిర్వహించింది. ప్రభుత్వ రుణాలను సద్వినియోగ పరచుకోవాలని శిక్షణ తరగతులను ప్రారంభించిన సమితి అధ్యక్షుడు శ్రీ బి. ద్యా నాయక్ గిరిజనులను కోరారు.

ఉద్యోగుల్ని సంప్రదించాలి

రాష్ట్రంలో రెవిన్యూ మండలాలు ఏర్పాటు చేసేముందు రెవిన్యూ సర్వీసుల సంఘ ప్రతినిధులతో సంప్రతింపులు జరపాలని ఆ సంఘం నల్లగొండజిల్లా శాఖ సహాయ కార్యదర్శి శ్రీ డి. నాగయ్య ప్రభుత్వానికి సూచించారు. సర్వీసు నిబంధనలను, ఉద్యోగుల ప్రతిపత్తిని దృష్టిలో పెట్టుకొని వారికి అన్యాయం జరగకుండా మండలాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలాధికారి జోధా బహుశీల్దారులతో సమానంగా పుండాలన్నారు. (కం)

అకాలీలను లెక్కచేయవద్దు: రాజీవ్‌కు విజ్ఞప్తి

చండీఘర్, మార్చి 28

పంజాబ్ సమస్య పరిష్కారానికి చర్చలకు అకాలీలు ముందుకు రాకపోతే వారిని లెక్కచేయకుండా ఈ సమస్య పరిష్కారానికి పూనుకోవాలని పలువురు కాంగ్రెస్ (ఐ) నాయకులు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కోరారు.

ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలోని లల్రూలో ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అకాలీదళ్ నాయకుల సహకారానికి రాజీవ్ పైపరిపక్వ రాష్ట్రానికి, దేశానికి ఇప్పటికే ఎంతో హాని జరిగిందని కాంగ్రెస్ (ఐ) నాయకులు అన్నారు.

పంజాబ్ రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ మేయర్ ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు.

ప్రభుత్వ జూనియరు కళాశాల - పెబ్బేరు గ్రామము

పెబ్బేరు ప్రభుత్వ జూనియరు కళాశాలలో బి.సి. కి చెందిన ఒక రిజర్వు అసిస్టెంటు పోస్టు ఖాళీ ఉన్నది. మహబూబునగరం జిల్లా అభ్యర్థులై యుండి X (S.S.C.) తరగతి ఉత్తీర్ణులై జిల్లా ఉపాధికల్పనా కేంద్రంలో పేరు నమోదు చేయించుకొని యున్నవారు తమ వివరములు తెల్ల కాగితముపై దరఖాస్తు వ్రాసి తేదీ: 31-3-85 లోగా కళాశాల ఆఫీసులో అందజేయవలెను. వయస్సు 28 సంవత్సరములకు లోపు వుండవలెను. జీతం 350 నుండి 550 వరకు యుండును.

ప్రిన్సిపాల్,
గవర్నమెంట్ జూనియర్ కాలేజి, పెబ్బేరు, జిల్లా: మహబూబ్‌నగర్.

DIPR No. 890/AdI/02/85

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

కార్యాలయం,
(పెటరినరీ విభాగం)

టెండరు నోటిఫికేషన్

నెం. 12/C.U.C./VS/MCH/85/89. తేది 14-3-85

విషయం: మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ - పెటరినరీ సెక్షన్ - పెండర్లు - సర్కాస్ యుటిలైజేషన్ సెంటర్, ఏనిమల్-టై-ప్రొడక్ట్స్ ప్లాంట్- ఉప ఉత్పత్తుల అమ్మకం. 1985-86 సం. నకు పెండర్లు పిలుచుట గురించి

1-5-1985 నుండి మొదలుకొని 31-3-1986 వరకు కార్కాస్ యుటిలైజేషన్ మరియు యనిమల్ టై ప్రొడక్ట్స్ ప్లాంటు (Carcass Utilisation and Animal By Products Plant) మన్సూరాబాద్‌నకు చెందిన యీ క్రింది ఉప-ఉత్పత్తుల అమ్మకంనకు గాను మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారిచే నీలువేసిన పెండర్లు కోరబడుచున్నవి. అమ్మకానికి సంబంధించిన విధుల నిబంధనలు మరియు యితర వివరాలను మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, కాంప్లెక్స్ బిల్డింగ్, టాంక్‌బండ్, హైదరాబాద్ (ఎ. పి.) వద్ద గల చీఫ్ వెటరినరీ ఆఫీసర్ నుండి 15-4-85 వరకు ఏ పని రోజునైనా ఆఫీసు వేళలలో పొందవచ్చును. పెండరు దాఖ్యుమెంటును పెట్టు ఒకటికి రు. 5-25 పై, చెల్లించి ట్యాంక్‌బండ్ వద్ద గల ఎం.సి.హెచ్. యొక్క లైబ్రరీ సెక్షన్ నుండి 1-4-1985 నుండి 15-4-1985 వరకు పొందవచ్చును, పెండర్లు 15-4-1985 నాడు లేదా అంతకు ముందుగా మ. 3 గం.ల వరకు అందుకోబడును, పెండరు అదే రోజు మ. 3 గం.ల తర్వాత ఎం.సి.హెచ్. కాంప్లెక్స్ బిల్డింగ్, ట్యాంక్ బండ్, హైదరాబాద్ వద్ద గల చీఫ్ వెటరినరీ ఆఫీసర్ అఫ్ హెల్త్ వారి చాంబరు నందు తెరువబడును.

ప్రతి అయిటం నకు ఎదురుగా చూపిన తరావత్తు సొమ్మునకు బదులు ప్రతి పెండరుతోపాటు సంపవలెను.

క్రమ సంఖ్య	ప్రొడక్ట్స్	సుమారు పరిమాణం	సుమారు విలువ	తరావత్తు సొమ్ము
			రు.	రు.
1)	బోన్‌మీల్ (శుద్ధి చేసినవి)	20 టన్నులు	70000	2500
2)	బోన్ మీల్ (శుద్ధి చేసినది)	15 ..	22500	750
3)	మీట్ మీల్ (శుద్ధి చేసినవి)	10 ..	40 00	2 00
4)	ఊల్లో (శుద్ధి చేసినవి)	3500 కేజీలు	28000	10 0
5)	చనిపోయిన పశువుల చర్మం	1500 సం.లు	90000	3000
6)	చనిపోయిన గొర్రెలు మరియు మేకల చర్మాలు	1200 సం.లు	12000	500
7)	చనిపోయిన అశ్వాల చర్మాలు	50 సం.లు	500	75
8)	దున్నపోతుల కొమ్ములు	750 జతలు	2500	150

ఏ కారణం తెలియజేయకనే ఏదయినా లేదా అన్ని పెండరను తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారికి కలదు. పెండర్లతో పాటు సరియైన అధికారి నుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చవలెను.

[సం] స్పెషల్ ఆఫీసర్
ఎం. సి. హెచ్.

గుంటూరు విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు

కుమారి కె. ఎస్. గౌరి
బంగారు పతకం

కుమారి ఎం. ప్రభావతి
బంగారు పతకం

కుమారి కె. వి. ఎస్. పి. రాధాపతి
బంగారు పతకం

కుమారి కె. మాధవి
రజత పతకం

కుమారి డి. శ్రీదేవి
రజత పతకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28: జపానులోని యోకోహామాలో నిర్వహించబడిన ప్రపంచ పిల్లల చిత్రలేఖనం పోటీల్లో గుంటూరు కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు నాలుగు బంగారు, మూడు వెండి పతకాలను గెల్చుకొన్నారు.

జపాన్‌లో సహా 92 దేశాల నుండి 39202 చిత్రాలు పోటీకి పంపబడ్డాయి.

బహుమతులు పొందిన గుంటూరు విద్యార్థులు- కె. ఎస్. గౌరి 7వ తరగతి బంగారు పతకం, ఎం. ప్రభావతి 8వ తరగతి బంగారు పతకం, కె.ఎస్.వి.పి. రాధాపతి 8 వ తరగతి, బంగారు పతకం, ఎం. వి. ఎస్. రావు 8వ తరగతి బంగారు పతకం, కె. మాధవి 8 వ తరగతి వెండి పతకం, డి. శ్రీదేవి 7వ తరగతి వెండి పతకం, కె. సి. రావు 8వ తరగతి, వెండి పతకం.

85 జూరైలో మెరిట్ సర్టిఫికేట్లు, బహుమతులు అందుకొనాయని భావిస్తున్నారు. బహుమతిపొందిన చిత్రాలను ప్రస్తుతం తన గదాలలోని అట్టగ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు.

80లో ప్రారంభించిన కేంద్రీయ విద్యాలయం పరువగా రెండేళ్లు జిల్లా అధికారుల నుండి ఉత్తమ సంస్థయికా అవార్డు పొందినది. స్కౌట్లు, గైడ్లు కార్యక్రమాల్లో ప్రథమ సర్టిఫికేట్ పొందింది.

ఈ విద్యాలయంలో శ్రీ ఎస్. ఎస్. రీడర్ ప్రిన్సిపాల్‌గా, శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు డ్రాయింగ్ టీచర్‌గా పున్నారు.

మాస్టర్ కె. వి. రావు
రజత పతకం

కడప జిల్లా ఎయిడెడ్ స్కూళ్ల టీచర్ల సమ్మె నిర్ణయం

కడప, మార్చి 28

కడప జిల్లా ఎయిడెడ్ పాఠశాలల్లో పార్ట్ టైమ్ పోస్టులలో పనిచేసే ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారంకోసం ఏప్రిల్ 11 నుండి కలెక్టరు కార్యాలయం ముందు వంతులవారీ నిరాహార దీక్షలు ప్రారంభిస్తారు, ఈ ఉపాధ్యాయులకు గత నాలుగు నెలలుగా జీతాలు లేవు. డి. ఎ. అరియర్సు, అడ్‌హాక్ పే, పరేంద్రడు లీవు జీతాలు చెల్లించలేదు. కడప జిల్లా విద్యాశాఖాధికారిని అనేక పర్యాయాలు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో ఏప్రిల్ 8 లోగా సమస్యలు పరిష్కరించాలని వారు గడువు పెట్టారు. ఆ గడువులోగా సంబంధిత అధికారులు తమకు అనుకూలంగా ప్రతి స్పందించకపోతే 11 నుండి నిరాహార దీక్షలు చేస్తామని కడప జిల్లా ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల సంఘ కన్వీనర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రకటించారు.

లోక్‌సభలో ఇం.కాం. ఉప నాయకుడు ఎన్.జి. రంగా

న్యూఢిల్లీ, మార్చి 28:

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు, పార్లమెంటులో పార్టీ నాయకుని హోదాలో శ్రీ రాజీవ్ గాంధీ లోక్ సభలో పార్టీ ఉపనాయకునిగా ప్రొఫెసర్ ఎన్. జి. రంగాను నియమించారు.

రాజ్యసభలో పార్టీ ఉపనాయకునిగా శ్రీఎస్.కె.పి. సాల్వే నియమించబడినట్టు కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ జె.కె. జైన్ తెల్పారు.

గవర్నరు తిరుపతి ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28:

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం స్నాతకోత్సవంలో పాల్గొనడానికై రాష్ట్ర గవర్నర్ డా॥ శంకర్ దయాళ్ శర్మ ఈనెల 31 న తిరుపతికి బయలుదేరి వెడతారు.

అదేరోజు అక్కడి శ్రీనివాస ఆడిటోరియంలో ప్రముఖ నర్తకులు పద్మశ్రీ రాధా-రాజారెడ్డిల నృత్య ప్రదర్శన కార్యక్రమంలో కూడా శ్రీ శర్మ పాల్గొంటారు. తిరిగి ఏప్రిల్ 1 న హైదరాబాద్ చేరుకుంటారు.

తమిళనాడులో పాఠశాల పిల్లలకు ఉచిత దుస్తులు, పాఠ్య పుస్తకాలు

చెన్నై, మార్చి 28: పాఠశాలల్లోని 6వ తరగతి వరకు చదివే పిల్లలకు తమంతట తాముగా కుట్టించుకుని కట్టుకునే దుస్తులు, పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలని తమిళనాడు ప్రభుత్వం తలపెట్టింది.

దుస్తుల సరఫరాకు సంవత్సరానికి రు 13.5 కోట్లు, పుస్తకాలకు రు.11.5 కోట్లు ఖర్చు కాగలదని ఆర్థికమంత్రి శ్రీ వి. కె. నెడుంచెజియన్ నేడు శాసన సభలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ప్రకటించారు.

వారి దుస్తులు కుట్టటానికి గ్రామాలలోని స్త్రీలకు శిక్షణ యిస్తారనీ అలాంటి స్త్రీలకు కుట్టు మిషన్లు సరఫరా చేస్తామనీ ఆయన అన్నారు.

పిల్లలకు పూర్తి ఆరోగ్యం చేకూర్చుటకు గాను ఆరోగ్యశ్రద్ధ సౌకర్యాలను ఇంకా యినుమడింపజేస్తామని ఆయన అన్నాడు.

హైద్రాబాద్ అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ

1-8-323, హైగా హ్యాలెస్, పోలీస్ లైన్లకు ఎదురుగా, సికింద్రాబాదు-3

-- క్రింది అర్హతలు/అనుభవం మరియు ఇతర షరతులతో గల ఈ క్రింది వుద్యోగులు (సర్వనర్) హైద్రాబాద్ అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీనకు కావలెను.

క్రమ సంఖ్య	ఉద్యోగం వివరణ	ఖాళీ సంఖ్య	అర్హతలు/అనుభవం	వయస్సు	జీతం స్కేలు
1	2	3	4	5	6
1)	డిమాలిషన్ ఇన్‌స్పెక్టర్	హో.సి-1	1) అనోసియేట్ మెంబర్‌గా ఎన్నికగుటకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్చర్ గాని లేదా ఏదేని కాలేజీ గుర్తింపబడిన ఆర్కిటెక్చర్ నందు డిగ్రీ లేక డిప్లమా. 2) సివిల్ ఇంజనీరింగ్ నందు డిప్లొమా కల్గి, ఇంజనీరింగ్ నందు 3 యేండ్ల అనుభవం కల్గి వుండవలెను.	30 సం. లోపు	750-30-1020-35-1300
2)	సీనియర్ అసిస్టెంట్	హో.సి-1	1) రెండవ శ్రేణితో పట్టభద్రుడై వుండవలెను. 2) ప్రభుత్వ/సెమీ ప్రభుత్వం లేదా పేరు పొందిన సంస్థలో అనుభవమును ప్రత్యేక అర్హతగా పరిగణింపబడును.	30 సం. లోపు	530-15-590-20-850.
3)	బిల్డింగ్ సూపర్‌వైజర్	హో.సి-4 బి.సి.ఎ-1 ఎస్.సి-1	1) ఎల్ సిఇతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన సివిల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా. 2) ప్రభుత్వ లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ సెక్టర్ నందు 5 సం.ల అనుభవం.	30 సం. లోపు	500-15-620-20-800
4)	జూనియర్ టైనోగ్రాఫర్	ఎస్.టి-1	1) సాధారణ విద్యార్హతలు కల్గివుండవలెను. 2) టైప్ రైటింగ్ హాయ్యర్ మరియు షార్ట్ హాండ్ లోయర్ పాస్ అయి వుండాలి.	30 సం. లోపు	425-10-485-15-650
5)	క్లర్క్-కం-టైపిస్టు	ఎస్.టి-1 ఎస్.సి-2 హో.సి-3 బి.సి.బి-1	1) గ్రాడ్యుయేట్ అయి వుండాలి. 2) టైప్‌రైటింగ్ లోయర్ పాస్ అయి వుండవలెను.	30 సం. లోపు	425-10-485-15-650
6)	డ్రైవర్లు	బి.సి (ఎ)-1	1) 7 వ తరగతి వుత్తీర్ణులై వుండవలెను. 2) అనుభవంవున్న డ్రైవింగ్ లైసెన్సు కల్గివుండి, ఏదేని పేరు పొందిన సంస్థ లేదా రవాణా కంపెనీలో 5 సం.ల తక్కువకాకుండా అనుభవంకల్గి వుండ వుండవలెను.	30 సం. లోపు	410-10-490-15-625
7)	అసిస్టెంట్ తర్జనర్	హో.సి-6 బి.సి. ఎ-1 బి.సి. బి-1 ఎస్.సి-1 ఎస్.టి-1	1) 7 వ తరగతి వుత్తీర్ణులై వుండాలి. మరియు మంచి శరీర దారుఢ్యము కల్గివుండ వలెను. సైకిలు త్రొక్కుటలో సామర్థ్యం మరియు మోటారు సైకిలును నడపుటను అదనపు అర్హతగా పరిగణింపబడును.	30 సం. లోపు	290-5-5-[illegible] 425
8)	అటెండర్లు	హో.సి-6 బి.సి. (ఎ)-1 బి.సి.(బి)-1 ఎస్.సి-1 ఎస్.టి-1	1) 7 వ తరగతి వుత్తీర్ణులై వుండాలి. మంచి శరీర దారుఢ్యము కల్గివుండ వలెను. సైకిలు త్రొక్కుటలో సామర్థ్యం మరియు మోటారు సైకిలును నడపుటను అదనపు అర్హతగా పరిగణింపబడును.	30 సం. లోపు	290-5-5-[illegible] 10-425

స్థానిక అభ్యర్థులు మాత్రమే పూర్తి కాగితంపై అర్హతలు, వయస్సు, అనుభవం, [illegible] గల జీతం, వుద్యోగంలో చేరుటకు కావాల్సిన సమయం, ప్రస్తుతపు విద్యార్హతా పత్రాలు [illegible] కవరు మీద దరఖాస్తు చేసిన వుద్యోగం పేరు స్పష్టంగా వ్రాసి కాపీలు సర్టవలెను. పుర్తర్హత పొందిన సర్టిఫికేట్లు, జాతీయ సర్టిఫికేట్లు, అనుభవపు సర్టిఫికేట్ల యొక్క ఫోటోస్టాట్ కాపీలు మరియు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోలను [illegible] పాటు జతచేసి పంపవలెను. ప్రభుత్వ శాఖలు/కార్పొరేషన్ ప్రభుత్వ శాఖలు/యాజమాన్య సంస్థలందు పనిచేయు అభ్యర్థులు సరియైన మార్గంలో దరఖాస్తు చేయవలెను. అభ్యర్థులు తాము పొందిన మార్కులు మరియు అనుభవం ఆధారంగా ఇంటర్వ్యూకు పిలువబడెదరు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చుపై హాజరు కావలెను. దరఖాస్తులు [illegible] నామాలు తేది 10-4-1985 నాడు గాని లేదా అంతకు ముందుగా పంపవలెను.

వైస్ చైర్మన్,
హైద్రాబాద్ అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ,
1-8-323, హైగా హ్యాలెస్, పోలీస్ లైన్లకు ఎదురుగా,
సికింద్రాబాద్-500003.

DIPR No. 298/C4/AdI/85

89 నాటికి తేలికపాటి యుద్ధ విమానం

న్యూఢిల్లీ, మార్చి 28

హిందూస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ తయారుచేస్తున్న తేలికపాటి యుద్ధ విమానం నమూనా 1989నాటికి ప్రయోగాత్మక పరీక్షలకు సిద్ధమవుతుందని రక్షణమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మన దేశంలో తొలిసారిగా రూపొందుతున్న తేలికపాటి యుద్ధ విమానమిది.

1990 దశకంలో దేశరక్షణ అవసరాలకు తగినట్టుగానే ఈ విమానం వుంటుందని ప్రపంచంలో ఏ దేశం తయారుచేసే విమానానికి ఇది తీసిపోదని మంత్రి అన్నారు.

అత్యంత ఆధునికమూ, పటిష్ఠమూ గల ఈ విమానాన్ని పూర్తిగా భారతీయ నిపుణులే రూపొందిస్తున్నారు. కొద్దిపాటి విదేశీ సహకారం వుంటుంది. మొత్తం ప్రాజెక్టు ఖర్చు రూ. 600 కోట్లు దాట వచ్చు. రూ. 15 వేల కోట్లు అవుతాయని తేలికపాటి హెలికాప్టర్లు. తేలికపాటి రవాణా విమానం తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తైకొన్నదని రక్షణ మంత్రి తెలిపారు.

రైలు ప్రమాదాలు

1984-85 సం॥లో దేశ వ్యాప్తంగా రైలు ప్రమాదాల్లో చనిపోయిన వారి సంఖ్య 323 అని రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ మాధవరావ్ సింధియా రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇలా చనిపోయిన వారి తరపున నష్ట పరిహారానికి సంబంధించిన కేసులు 102 కోర్టుల్లో పెండింగులు వున్నాయట. 81-82 సం॥ లో 658 మంది చనిపోగా 222మంది క్లెయిమ్‌లు యింకా తేలలేదు.

ఈ విషయంలో జాప్యం తగ్గించడానికి చర్యలు తైకొంటున్నామని మంత్రి చెప్పారు.

విశాఖపట్నంలో "వికలాంగుల" క్రీడోత్సవాలలో విజయం సాధించిన వారికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి బహుమతులు అందజేశారు. చిత్రంలో కలెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్ వికలాంగులశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. గోపాలకృష్ణుని కూడా చూడవచ్చు.

అర్హులు కానివారు ఏడో తరగతి పరీక్షా పత్రాలు దిద్దుతున్నారు

జనగామ, మార్చి 28:

వరంగల్ జిల్లాలో ఏడో తరగతి కామన్ పరీక్ష పేపర్లు దిద్దే సిబ్బంది ఎంపికలో అనేక అవకతవకలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ పేపర్లు దిద్దే కార్యక్రమం ఈ నెల 22 న ప్రారంభమైంది. ఇది 30 వరకు కొనసాగుతుంది. ఇందుకోసం దాదాపు 540 మంది ఎగ్జామినర్లు, యితర సిబ్బందిని నియమించారు. ఏడో తరగతి విద్యార్థులకు ఎన్నడూ పాఠం చెప్పని వారు, వ్యాయామ విద్యా బోధకులు, యితర సబ్జెక్టుల బోధకులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వంటి వారిని ఈ పేపర్లు దిద్దడానికి నియమించడం వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లా విద్యాశాఖవారు ఈ పేపర్లను దిద్దడానికి కొందరు ఉపాధ్యాయులను పాఠశాలల నుండి ఎంపిక చేసినప్పటికీ వారు రిలీవ్ కాక పోవడంవల్ల, కొందరు దీనికి సుముఖంగా లేకపోవడం వల్ల పేరు వారిని నియమించక తప్పనిస్థితిలోపడ్డారు. ఇది.

యస్.యస్.సి. పరీక్షలకు నియుక్తులైన వారు కూడా ఈ ఎడో తరగతి పేపర్లు దిద్దుతున్నట్టు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

ఇదేకాక కొందరు ఉపాధ్యాయులు తమకు సర్వీసు తక్కువ ఉన్నా ఎక్కువ ఉన్నట్టు సర్టిఫికెట్లు సంపాదించి పేపర్లను దిద్దడానికి వచ్చినట్టు కూడా తెలిసింది.

ఉదా॥ రణకు తెలుగు పేపర్లు దిద్దడానికి వచ్చిన వేణుగోపాలాచారి చందుగొండ జిల్లా ఎరిషన్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. ఈయన 1970 లో ఉద్యోగంలో చేరినా 1965 నుండి పనిచేస్తున్నట్టు సర్వీసు సర్టిఫికెట్లు తీసుకువచ్చారు. ఇలాగే పలక్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు శ్రీమతి సుభద్రమ్మ 1983 లో ఉద్యోగంలో చేరినా 1973 నుండి పనిచేస్తున్నట్టు సర్వీస్ సర్టిఫికెట్ తెచ్చారు.

సెకండరీ గ్రేడు ప్రధానోపాధ్యాయులు సైతం ఈ పరీక్ష పత్రాలను దిద్దడానికి వచ్చారు. ఉపాధ్యాయులు దాటాలు చేసిన సర్వీసు సర్టిఫికేట్ల విషయంలో విచారణ జరిస్తే ఈ అవకతవకలు బైట పడతాయి.

ఈ పరీక్ష పత్రాలు దిద్దే వారి రోజుకు 32 రూపాయలు మాత్రమే యిస్తారు. అయితే యిన్ని అవకతవకలకు పాల్పడి లాభమిచ్చేలా రాసేవారికి కారణం ఎవరు తెలిసి కొందరు విద్యార్థులకు ఎక్కువ మార్కులు వేసి ఉత్తీర్ణులు చేయడానికేనని భావిస్తున్నారు.

ఈ 7వ తరగతి పరీక్ష పత్రాలను దిద్దడానికి నియుక్తులైన ఉపాధ్యాయుల విషయంలో సమగ్రంగా విచారణ జరిపించాలని, తిరిగి ఈ పేపర్లను అర్హత సర్టిఫికెట్లను లోపించే ఉపాధ్యాయులతోనే దిద్దించాలని, అప్పుడే విద్యార్థులకు న్యాయం చేకూరుతుందని ఒక ప్రధానోపాధ్యాయుడు అన్నారు. ఈ విషయంలో తాను తోళ్ళం కలిగజేసుకుంటే వేలెత్తి చూపుకు గురి కావలసి వస్తుందని ఆయన వివరించారు. (కం)

వీరేశలింగం స్మారక చిహ్నానికై అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 28:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావుకు రాజమండ్రి హితకారిణీ సమాజం నిర్వహిస్తున్న కందుకూరి వీరేశలింగం కళాశాల కమిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పర్వ చిత్రాన్ని యిటీవల బహూకరించింది. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ ఎం.ఎస్. రాజాజీ చిత్రించారు.

ఇదే సందర్భంగా కళాశాల కమిటీ అధ్యక్షులు డా॥ వాసిరెడ్డి ప్రభాకరరావు ఒక విజ్ఞప్తి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

రాజమండ్రిలో శ్రీ వీరేశలింగం జన్మించిన గృహాన్ని రాష్ట్ర పురావస్తు శాఖవారు స్వాధీనం చేసికొని దానిపరిశోధన కోసం భద్రపరచాలని, రవీంద్ర భారతిలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పి దానిని ప్రతిష్ఠించవ చేయాలని శ్రీ రావు ముఖ్యమంత్రిని కోరారు. 1919 లో శ్రీ వీరేశలింగం ఎన్నూరు రోడ్‌లో మరణించిన గృహాన్ని కూడా స్మారక చిహ్నంగా రూపొందించమని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖలో వికలాంగుల 'స్మరణిక'

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విశాఖపట్నం, మార్చి 28: "వికలాంగులు సంపంచేత తిరస్కృతులూ, బహిష్కృతులూ నిన్నటివరకూ - అయితే వికలాంగులు పతితులూ కారు, భ్రష్టులూ కారు, వారా సర్వదోషులు మాత్రమే అవుతారు ఇవుడు జగన్నాథ రథచక్రాలు కదిలాయి. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమంకోసం ఇతోధిక కృషి జరుపుతోంది అని విశాఖ కలెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్ అన్నారు. 26 వ ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వికలాంగుల అథ్లెటిక్ పోటీల సందర్భంగా సర్వాహకులు ప్రచురించిన "స్మరణిక" కి ముందు మాటగా ఆయన అన్నారు. "వికలాంగుల సంక్షేమ కార్యక్రమం బృహత్తరమైనది, విస్తృతమైనది. ప్రభుత్వమే అన్ని పనులూ చేయజాలదు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకివచ్చి చేయూత ఇచ్చినపుడే ఈ కార్యక్రమం దిగ్విజయం అవుతుంది" అని కలెక్టర్ శ్రీ ప్రసాద్ అన్నారు.

వికలాంగులకు సంబంధించిన అనేక వ్యాసాలు, సందేశాలు, చిత్రాలతో ఈ "స్మరణిక" సర్వాంగ సుందరంగావుంది. ఇక్కడి "వికలాంగుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రం" ప్రాజెక్టు అధికారి శ్రీ ఎమ్. వి. సుబ్బారావు "కల్పతరువు" శీర్షికను ప్రాసిన వ్యాసంలో వికలాంగుల ప్రగతికి తమసంస్థ చేస్తున్న విశిష్ట కార్యక్రమాన్ని వివరించారు." మనికి వికలాంగత్వం ఒక దురదృష్టకర విషయం, సుందర మయిన ఈప్రపంచాన్ని చూడలేని అంధత్వం, మధురమైన రావని వికలేని చెవిటితనం, భావప్రకటన చేయలేని మూగతనం వారికి ఒకశాపంగా వుంటుంది. తాము వికలాంగులుగా సమాజంలో ప్రగతి లేదనే భయం, నిరాశ, నిస్పృహ వారిని ఆవరిస్తుంది. వారిలోని ఈభయం, నిరాశ, నిస్పృహ తొలగింది. వారుకూడా సమాజానికి కావలసిన వారే అనేమనోస్థైర్యాన్ని వికలాంగులలో కలుగచేయడమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యం" అని శ్రీ మబ్బరాయ్ తెలియచేశారు.

విశాఖపట్నంలో వికలాంగులయిన పిల్లల పునరావాసానికి ఒక ఆదర్శవంతి వుంది. "రాణీ చంద్రమతీదేవి ఆదర్శవంతి" అని పిలువబడుతున్న ఈ కేంద్రం 1965లో స్థాపించబడి వికలాంగులయిన పిల్లల పునరావాసానికి అమూల్యమయిన సేవలు చేస్తోంది. ఈ ఆదర్శవంతి సూపరింటెండెంటు అయిన డా॥ జి. నరసింహారెడ్డి తమ సంస్థ కార్యకలాపాన్ని ఈ సందికలో వివరిస్తూ, 1984 నుంచి కృత్రిమ అవయవాల ఉత్పత్తి కేంద్రాన్ని తమ ఆదర్శవంతి ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. యీ రాష్ట్రంలో వికలాంగులయిన యువపిల్లలకే కాక పొరుగు రాష్ట్రాల పిల్లల పునరావాసానికి కూడా "రాణీ చంద్రమతీదేవి ఆదర్శవంతి" సేవలు అందిస్తున్నట్లు డా॥ నరసింహారెడ్డి తెలియచేశారు.

దిన్నతనం నుంచీ చెవిటి, మూగవస్తున్న వారికి ఇక ఏంచేసినా లాభంలేదు" అనే భావన చాలా మందికివుంది, కాని, ఇది సరికాదని "హక్కు, ప్రగతిగాత్రం" తెలియచేస్తున్నది." అని "బాల్యంలోనే గుర్తించండి" అనేవ్యాసంలో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకారసంస్థ కార్యక్రమ అధికారి శ్రీ ఎమ్. ఎ. శ్రీకాంత్ తెలియచేశారు "దిన్నతనంలోనే శిక్షణ యిస్తే నట్లయితే చెవిటివారు కూడా మామూలు వారితో సమానం కాగలరు" అని శ్రీకాంత్ తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకారసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఏ. రామచారావు ఒక వ్యాసంప్రాస్తూ అంగవైకల్యంవలన అన్ని పనులూచేయలేక, ఉద్యోగాలు దొరకక, జీవితాలలో పడుతున్న వికలాంగులకి చేయూత నీయడానికి తమ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాలు వివరించారు.

ప్రపంచ వికలాంగులకి అర్పితమయిన వ్యాసాన్ని ప్రసాదించిన ప్రపంచ బ్రెయిలర్ హెలెన్ కెల్లర్ జీవితంలోని కొన్ని అపూర్వ దాయకమయిన విషయాలని శ్రీ ఇప్పిలేరావు వివరించారు. సంకల్ప ఒక వికలాంగుడు శ్రీ డి. రాజశేఖర్ ప్రాసిన వ్యాసం. రాష్ట్రపతి, రాష్ట్రగవర్నర్, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి ప్రతిభా భారతి ఎంపిన సందేశాలుకూడా వున్నాయి.

కౌన్సిలర్లను దాచేశారు

పిర్మల్, మార్చి 28:

నిర్మల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ పూపరి జయదేవ్‌మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించగానే కౌన్సిలర్లలో చాలా మంది మాయమైపోయారు చైర్మన్ కాదలచుకున్న వారు, తమకు అనుకూలురైన కౌన్సిలర్లను ముందు జాగ్రత్త దృష్ట్యా రహస్య స్థావరాలకు తరలించి వారికి "మందు" విందులు చేస్తున్నట్టు స్థానికులు చెప్పుకుంటున్నారు. ఏదేమయినా అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చే 29వ తేదీ వరకు వారికి రాజభోగాలు తప్పవు.

తెలుగుదేశం వారు కౌన్సిలర్లను ఎత్తుకుపోయి దాచారని లింగారెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. దమ్ముంటే వారికి స్వేచ్ఛ కల్పించి తమ మేజారిటీ నిరూపించుకోవాలని కూడా వారు తెలుగుదేశం వారిని సవాల్ చేస్తున్నారు. గమనకు అనుకూలురైన కౌన్సిలర్లంతా స్వేచ్ఛగా తిరుగుతున్నారని దంకా బజాయించి చెప్పుకుంటున్నారు. అవిశ్వాస తీర్మానం నెగ్గినా, కొందరు కౌన్సిలర్లను దాచినా కాబోయే చైర్మన్ తమవారేనని వారు బల్లగుద్దుతున్నారు.

అయితే లింగారెడ్డి వర్గంలో చైర్మన్ పదవి ఆశిస్తున్న శ్రీ నరహరిని మెజారిటీ సభ్యులు అమోదించకపోవడం పరిశీలకులు భావిస్తున్నారు. తెలుగుదేశం అభ్యర్థులుగా శ్రీ దయాకర్‌రెడ్డి, శ్రీ జి. ఈశ్వర్ పోటీ పడుతున్నారు. ఇకపోతే శ్రీ పెద్ద నారాయణరెడ్డి చైర్మన్ పదవిమీద తన కున్న వ్యామోహంలేదని బయటికి చెప్పుకుంటున్నా కౌన్సిలర్లలో ఒకవర్గం ఆయనకే గట్టిగా బలపడుతోంది. ఒకవేళ శ్రీ పెద్ద నారాయణరెడ్డి పోటీలో లేకపోతే మాజీ చైర్మన్ శ్రీ అప్పాల నరసయ్యను తెలుగుదేశం వారు ఎంపిక చేసే అవకాశాలున్నాయి. (కం)

రైల్వే గేటుల్లో రహదారి బంద్

మిర్యాలగూడ, మార్చి 28

భారత ఆహార సంస్థవారు ఈ మధ్య చేపట్టిన ప్రహారీ గోడ, రైల్వే గేటు నిర్మాణంవల్ల పట్టణ వాసులుగాక పున్నవారికి ప్రధాన రహదారికి వెడుకునే సౌకర్యం లేకుండ పోతున్నది, భారత ఆహార సంస్థ గోదాములకు పై భాగంలో 200 మంది యిళ్ళ స్థలాలు కొనుక్కున్నారు. గిరిజన రైతుల పొలాలు కూడా వున్నాయి.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న రైల్వేగేటు వల్ల వీరందరికి సాగర్‌కు వెళ్ళే ప్రధాన రహదారికి సౌకర్యం వుండదు. అందువల్ల ఈ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిన నాటినుంచి ఆ ప్రాంతం ప్రజలు ఆందోళన చెందుతున్నారు, రహదారికోసం 50 అడుగుల స్థలం వదిలిపెట్టి రైల్వే గేటు నిర్మించాలని కోరడం వాడు ఆధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.

మంచినీరో తారకరామా!

జోగిపేట, మార్చి 28:

జోగిపేటలో జనం "మంచినీరో తారకరామా" అంటూ అగోరిస్తున్నారు.

జోగిపేట ప్రముఖ వ్యాపార కేంద్రం జనాభా 20 వేలు. ఇక్కడి బావులు నీరు ఉప్పగా వుంటుంది. సమీపంలోని మంజీరా నది నుంచి పదిహేనేళ్ళ క్రితం పట్టణానికి మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేశారు.

పట్టణ జనాభా పెరగడంతో 350 కుటాయిల సంఖ్యను 1200 కు పెంచారు. నీటి ట్యాంకు చిన్నది కావడంవల్ల జనాయిలలో సరిపోవు నీళ్ళు రావడం లేదు కుటాయిల వద్ద గుంపులు తప్పు తున్నా ఒక్కరిందే నిండుటమే గగనమవుతోంది.

బోరింగు బావులున్నా ఉప్పు నీరుగనుక తాగడానికి అని పనికిరావు. అన్నగారు ఎన్యాసాలలో కలవరించే అనావృష్టి నివారణకు కిలో మీటర్ల దూరంలోవున్న సింగూరు బావుల నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నారు.

పపంచ ఆరోగ్య దినోత్సవం క్రీడల పోటీలు

హైదరాబాదు, మార్చి 28:

ఆరోగ్యకరుడు బ్రహ్మచారి మహిళ ప్రపంచ ఆరోగ్య దినోత్సవంసందర్భంగా ఏప్రిల్ 11వ తేదీన ప్రపంచ యువజన ఆశా కిరణం అనే అంశం ఆధారంగా ఏప్రిల్ 2,3,4 తేదీల్లో ఇక్కడ వికలాంగుల గ్రౌండ్సులో క్రీడల పోటీలు జరుగుతాయి. 15 24 ఎళ్ల మధ్య వయస్సులోని యువతీ యువకులు పోటీలలో పాల్గొనవచ్చు. ఇహబహుమతులు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున ఇస్తారు.

వ్యవసాయ దార్లకు పింఛన్లు

కొత్తచెరువు, మార్చి 28:

శ్రీ సత్యసాయి కాలూకాలో 550 మంది రైతులకు పెనుకొండ సబ్‌కలెక్టరు వ్యవసాయదారులకు యిచ్చే పింఛన్లు పంపిణీ చేశారు. తహసీల్దారు శ్రీ ఎల్. పాపన్న ఈ విషయం చెబుతూ కొత్త చెరువు మండలానికి సంబంధించిన అనావృష్టి నష్టపరిహారం కింద పాతిక వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

చిత్రసమీక్ష

ధోంగ

కొంచెం ముంచే కోదండరామయ్యకు, రాజకీయ వ్యాపారం పేరుతో ఎవరు అర్థిస్తున్న ఆంజనేయులు తోడయ్యారు. నిన్న దొంగతనాలు చారి దోపిడీలు మొదలుకుని బ్యాంకులు లూటీ చేయించడం, అవసరమనుకున్నప్పుడల్లా తలలు తీయించడం కోదండరామయ్య వృత్తి.

చంద్రశేఖరరావు ఆ బ్యాంకు పేరుతో మోసగించి అతడి కోటు జేబులో కాజాలు కాజేసి, బ్యాంకు లూటీ చేస్తాడు కోదండరామయ్య. అతని మిత్రుడు ఆంజనేయులు.

ఈ వార్తవిని చంద్రశేఖరరావు గుండె పోటు వచ్చి మరణిస్తాడు అతని కుటుంబం బజారుపాలవుతుంది.

చంద్రశేఖరరావు కొడుకు విదేశాలకు తల్లికి చిన్నవాడే దూరమై దొంగగా మారతాడు. ఇతనికి పేరు పతి. కోదండరామయ్య కూతురు మంజులత. పతి ప్రేమించుకుంటాడు చంద్రశేఖరరావు భార్య కొడుకుతో చనిపోగా, కూతురు మాలతి అనాథాశ్రమంలో పెరుగుతుంది.

కోదండరామయ్య, ఆంజనేయులు కలసి పన్నే కుట్రలను, దోపిడీలను పరిశోధిస్తుంటాడు పతి. తనకు అప్పగావున్న పతిని హతమార్చాలనుకుంటాడు కోదండరామయ్య.

విశ్వనాథ్ అనే ఇన్‌కంటాక్సు అధికారి, చెల్లెలి పెళ్ళి కోసం తెస్తున్న డబ్బును కాజేసిన పతి. తన చెల్లెలు మాలతి కట్నానికి కట్నంగా ఇస్తాడు. విశ్వనాథ్ హత్య జరుగుతుంది. తన మామగా విశ్వనాథ్ అరెస్టుకుతని మరణించాడని పొరపాటు పడతాడు పతి విశ్వనాథ్ చెల్లెలి పెళ్ళి చేస్తానని పతి కపటం చేస్తాడు ఇక్కడ నుంచి కథ అనేక మలుపులు తిరిగి చివరకు శుభాంతమవుతుంది

కోదండరామయ్య, ఆంజనేయులు జైలుకి పంపబడతారు

పతిగా చిరంజీవి, లతగా రాధ, కోదండరామయ్యగా రావు గోపాలరావు, ఆంజనేయులుగా గొల్లపూడి మారుతీరావు, మాలతిగా రాజ్యలక్ష్మి, రామసుబ్బయ్యగా అల్లు రామలింగయ్య, విశ్వనాథ్‌గా శ్రీధర్, రంగన్నగా నూతనప్రసాద్ స్నేహ పూర్ణిమ, దూసి తమ పాత్రలను పక్కాగా పోషించారు.

చక్రవర్తి సంగీతదర్శకత్వం బాగున్నాయి. విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ బ్యానర్ క్రింద టి. త్రివిక్రమరావు నిర్మించిన ఈ చిత్రానికి ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించారు. ఆంధ్రకళా శ్రీలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదల.

—సి. ఎస్. బి.

యం.యస్ సుబ్బులక్ష్మి సంగీత ఉత్సవం రీగన్ విజయం

వాషింగ్టన్, మార్చి 28

మదో 21 యం.యస్ సుబ్బులక్ష్మి అమెరికా సమర్పణగా నేడు కావలసిన సిడులను అమెరికా ప్రజా ప్రతినిధులసభ పంపాలని చేసింది. సోవియట్ యూనియన్‌తో ఆయుధ పరిమితి చర్చలు జరిపే ఉపగ్రహ మందుగా మరిన్ని యం.యస్ సుబ్బులక్ష్మి పుండటం మేలని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ వాదిస్తున్నారు. ఇప్పుడు ఆయన కోరిక నెరవేరింది.

కేవలం 219-213 ఓట్ల లేతో ప్రజా ప్రతినిధులసభ తన అభిప్రాయం తెలిపింది. అయితే ఈ సభలో ప్రతిపక్షపార్టీ డెమాక్రటిక్‌లదే మెజారిటీ అయినందున శ్రీ రీగన్‌కు ఇది నిరాశం విజయమే.

రిపబ్లికన్ పార్టీ మెజారిటీలో వున్న సెనేట్ రెండువారాలక్రితమే తన అభిప్రాయం తెలిపింది.

ఈ 21 యం.యస్ అనే మిసైల్ ఉత్పత్తికి 150 కోట్ల డాలర్లు అవుతుంది యుద్ధ సంబంధాలు పంపబడు చేసింది.

ఎం.ఎస్. కచేరి

విశాలమైన అడుదయట ఆడిటోరియంలో కిటకిటలాడిన గానప్రియులు కిక్కిరిసిన గానకచేరికి రసానుభూతిని పొందిన ప్రేక్షకులను నేను ఇంతవరకు ఎక్కడ చూడలేదని శ్రీమతి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి అన్నారు. జంటనగరాల సంగీత రసజ్ఞులకు ఇది మంచి కిటికీ. అమె కచేరి రైల్వేమహిళా సంఘం సంస్థకు సుమారు రు. 9 లక్షల వర్తించి బహుమతించింది.

గంటపైన మాధుర్య రసంతో శ్రీమతి రాధా విశ్వనాథన్ సహకారంతో గాయని పదోపద్యమును అనుసరించి పయనిస్తూ శ్రీ కంటిదేవి అళగిరిస్వామి వయలిన్ శ్రీ నందనమోహన్ మృదంగం, శ్రీ వినాయకరామ్ ఘటం సహకరించగా, వివిధరకాల కీర్తనలను అమె వినిపించారు.

దక్షిణామూర్తి స్తోత్రంతో ప్రారంభించి, అంధ్రుల సుప్రసిద్ధ కవి త్యాగయ్య "సామజవరగమన" పాట వినిపించారు.

త్యాగయ్య సంగీతరాజకీయకృతి "దేవాదిదేవ" కీర్తనలో "మనిషి మేలు మరిచి" మరి పూర్వజన్మాణి రాగాలాపన" చెప్పి అనుపాను స్వరకల్పనతో రసికులను హృదయస్పందనం గావించారు. "త్రోచే వాడెవురో" (భైరవి) "కంచి మహదేవ" (రామచరిత) "రామా నీ సమాన మెవరు" (ఖరహరప్రియ) "సాధించెనే" (మోహనరాగం-మోహనాలాపన) పాడారు.

హరికథ గానం

చేబ్రోలు ప్రతిభాశాలి ఉద్యోగి శ్రీ [illegible] గారు. శ్రీ త్యాగరాయ గానసభలోప్రధానంగా ఇటీవల "శ్రీ హనుమదుపదేశం" హరికథ వినిపించారు. [illegible] మధురమైన సంగీతంతో [illegible] శ్రోతలకు [illegible] గానం అలరించినమెగాక, అమ్మవారుగా కొద్దిగా వాద్యం చేసి, ఉత్సాహం కల్పించారు. సహవాద్యులు శ్రీ వి. వి. శాస్త్రి [illegible] వినిపించారు. ప్రధాన హార్మోనిస్టు శ్రీ [illegible] ఎన్. పరబ్రహ్మమూర్తి ప్రవచించిందారు

"పేరిణి" నాగేంద్ర నృత్యప్రదర్శన

డా॥ నటరాజ రామకృష్ణ శిష్యుడు శ్రీ నాగేంద్ర, త్యాగరాయ గానసభ నవరాత్రి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యాన ఆంధ్ర నాట్యం పేరిణి శివతాండవం ప్రదర్శించారు.

"గంగాదరవర" "పుష్పగారేయోడ" "దశావతార నర్తనం" "నల్లనివాడు" "రావయ్య మా ఇంటికి" "నీలాంబేపశరీర" ప్రదర్శించారు. అనుపమ్మఉనీ నిజజీవితతాండవం అతి ఉత్సాహంతో నృత్యం చేశారు.

నృత్య పరికరాలు వాద్యగోష్ఠి సహకరించింది. శ్రీ కళాకృష్ణ పట్టువాంగం వహించారు. శ్రీపతి వాణి గాత్ర సహకారం ప్రదర్శనకు మేదుగులద్దింది.

వయలిను యుగళ కచేరి

ఒకప్పుడు దేశమంతటా ప్రసిద్ధ సంగీత వయలిను విద్వాంసుడుగా పేరు పొందిన శ్రీ. శే. ద్వారం వెంకటస్వామి నాయుడు వారి కుమార్తె ద్వారం మంగతాయారు, కుమారుడు ద్వారం సత్యనారాయణ నాగేంద్ర కల్చరల్ సెంటర్ ఆధ్వర్యాన వయోలిన్ కచేరీ చేశారు. త్యాగరాయ సదనంలో పండితులను పామరులను సంగీత ప్రియులను మంత్ర ముగ్ధులుగా చేశారన్నమాట ఒక నవ్యతాన్కు గంభీర ధ్వనులో, శుద్ధస్వరాలతో లయ ప్రాధాన్యతైన సంగీత కచేరి. త్యాగరాజ కృతులలో కళకళలాడింది.

శ్రీ పుట్టాటి శ్రీ రామమూర్తి మృదంగం వత్తి కర్షించింది.

తిరువారూర్ శంకరాభరణం, వాసీరాగాలను అద్భుతంగా ఆలాపించారు.

దేవి నీరజ రంగ ప్రవేశం

అభినయ భారతి, నాట్యమయూరి గురు సుమారి ఆనందశంకర్ డైరక్టరు శంకరానంద కళాక్షేత్ర విద్యార్థిని దేవి నీరజ భరత నాట్య రంగ ప్రవేశం రవీంద్రభారతిలో జరిగింది.

లక్షణమైన ముఖం విశాలనేత్రాలతో దేవి నర్తకి ఎంతో ముగ్ధుడుగా కనిపించింది. లయబద్ధంగా అభినయంతో నాట్యమాడి గురువుకు మంచి పేరును సమకూర్చింది,

"విన్నై నెర నమ్మినాను అనే అటతాళాన వర్ణంతో ప్రారంభించిన ప్రదర్శన, మంచి స్థాయిని అందుకున్నది పాదవిన్యాస లయ తప్పని నృత్యం అభినయం దాగుంది.

కల్యాణ జనిస్వరూప, కాంభోజి రాగ శబ్దసంచారాంగంలో పటనం ఆదినారదు ధ్యానశ్లోకం పరమారి ఆనందశంకర్ సహకారాంగం వహించి, శ్రీపతి వాణి గాత్ర సహకారం ప్రదర్శనకు మేదుగులద్దింది.

యుగళ వేణు గానకచేరి

నేటి వేణుగాన కళాకారులలో శ్రీ సంఖ్య చాలా తక్కువ. అందులో శిక్షణ స్కూల్ స్పర్స్ నీల, కుజ ఇ అద్వితీయ కళాత్మకం. మధుర్య సంగీత ఇంట.

దక్షిణ భారత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన ఇటీవల రవీంద్ర భారతిలో వీరి కచేరి జరిగింది.

ఒక్కొక్క రాగాన్ని అన్య తమ విస్తరించి, రాగభావాలను విశదీకరించి, ఒక్కొక్క కృతికి స్వరాలను పొపులో అలంకరించి, రసికుల మన్ననలను పొందినది. వయలిను పై అనంతకృష్ణన్ మృదంగంపై టి. రత్నవత్సలం గటంపై సుబ్రహ్మణ్యం సహకరించారు.

మోహన హిందోళరాగాలను ప్రత్యేకంగా నూతనపరిచినవి. త్యాగయ్య గాన [illegible] రాగంలోని కృతి "గానమూర్తి" [illegible] కేదారగౌళ రాగమాలిక కచేరి ప్రాధాన్యతను సమకూర్చాయి.

—వాసు

చిత్రసమీక్ష

ధోంగ

కొంచెం ముంచే కోదండరామయ్యకు, రాజకీయ వ్యాపారం పేరుతో ఎవరు అర్థిస్తున్న ఆంజనేయులు తోడయ్యారు. నిన్న దొంగతనాలు చారి దోపిడీలు మొదలుకుని బ్యాంకులు లూటీ చేయించడం, అవసరమనుకున్నప్పుడల్లా తలలు తీయించడం కోదండరామయ్య వృత్తి.

చంద్రశేఖరరావు ఆ బ్యాంకు పేరుతో మోసగించి అతడి కోటు జేబులో కాజాలు కాజేసి, బ్యాంకు లూటీ చేస్తాడు కోదండరామయ్య. అతని మిత్రుడు ఆంజనేయులు.

ఈ వార్తవిని చంద్రశేఖరరావు గుండెపోటు వచ్చి మరణిస్తాడు అతని కుటుంబం బజారుపాలవుతుంది.

చంద్రశేఖరరావు కొడుకు విదేశాలకు తల్లికి చిన్నవాడే దూరమై దొంగగా మారతాడు. ఇతనికి పేరు పతి. కోదండరామయ్య కూతురు మంజులత. పతి ప్రేమించుకుంటాడు చంద్రశేఖరరావు భార్య కొడుకుతో చనిపోగా, కూతురు మాలతి అనాథాశ్రమంలో పెరుగుతుంది.

కోదండరామయ్య, ఆంజనేయులు కలసి పన్నే కుట్రలను, దోపిడీలను పరిశోధిస్తుంటాడు పతి. తనకు అప్పగావున్న పతిని హతమార్చాలనుకుంటాడు కోదండరామయ్య.

విశ్వనాథ్ అనే ఇన్‌కంటాక్సు అధికారి, చెల్లెలి పెళ్ళి కోసం తెస్తున్న డబ్బును కాజేసిన పతి. తన చెల్లెలు మాలతి కట్నానికి కట్నంగా ఇస్తాడు. విశ్వనాథ్ హత్య జరుగుతుంది. తన మామగా విశ్వనాథ్ అరెస్టుకుతని మరణించాడని పొరపాటు పడతాడు పతి విశ్వనాథ్ చెల్లెలి పెళ్ళి చేస్తానని పతి కపటం చేస్తాడు ఇక్కడ నుంచి కథ అనేక మలుపులు తిరిగి చివరకు శుభాంతమవుతుంది

కోదండరామయ్య, ఆంజనేయులు జైలుకి పంపబడతారు

పతిగా చిరంజీవి, లతగా రాధ, కోదండరామయ్యగా రావు గోపాలరావు, ఆంజనేయులుగా గొల్లపూడి మారుతీరావు, మాలతిగా రాజ్యలక్ష్మి, రామసుబ్బయ్యగా అల్లు రామలింగయ్య, విశ్వనాథ్‌గా శ్రీధర్, రంగన్నగా నూతనప్రసాద్ స్నేహ పూర్ణిమ, దూసి తమ పాత్రలను పక్కాగా పోషించారు.

చక్రవర్తి సంగీతదర్శకత్వం బాగున్నాయి. విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ బ్యానర్ క్రింద టి. త్రివిక్రమరావు నిర్మించిన ఈ చిత్రానికి ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించారు. ఆంధ్రకళా శ్రీలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదల.

—సి. ఎస్. బి.

విజయవంతమైన 9 వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 2-30 6-00 9-00